RNI.No. APTEL/2014/57702

ESTD: 1999

www.voodayam.com

Postal Regd. No. GTR/117/2025-27

వుదయం

గుంటూరు | 22-04-2026 బుధవారం | సంపుటి : 13 | సంచిక : 51 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on

సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్

భూమి హక్కులకు శాశ్వత భరోసా
మంత్రి పొంగులేటి

కూసుమంచిలో రెవెన్యూ రివొల్యూషన్

సర్వే(ఎల్.పి.ఎం), భూధార్ నెంబర్ల కేటాయింపు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఏప్రిల్21 (వుదయం ప్రతినిధి) :

రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని ఆ భూమిపై హక్కు స్పష్టంగా ఉన్నప్పుడే అతని జీవితం భద్రంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ హక్కును సర్వే మ్యాప్‌తో, భూధార్ నెంబర్‌తో శాశ్వతంగా నిర్ధారించిన పుడే రైతుకు ధైర్యం, కుటుంబానికి భరోసా, భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను సమూలంగా బలోపేతం చేస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి రూపొందించినఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి నారాయణపేట జిల్లా కొస్గి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధనను భూభారతి చట్టంలో పొందుపరిచామని చెప్పారు. అదే విధంగా ఎవరైనా స్వచ్ఛందంగా వారి ఆస్తులకు సంబంధించిన సర్వే సర్టిఫికేట్ కు కూడా దరఖాస్తు చేసుకొని దృవీకరించుకోవచ్చున్నారు. ఇందులో భాగంగా భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కుసుమంచి మండలంలో

పల్లి మండలం ముత్తాపురం గ్రామానికి చెందిన చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయిస్తున్న సందర్భంగా తన భూమి హద్దులతో కూడిన మ్యాప్ ను జతచేసి కూసుమంచి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. దీనికి సంబంధించి (భూకమత పటము 1, భూధార్ నెంబర్ 795GCHDCUPJ7H0) ను తహశీల్దార్ కేటాయించారు.ఇదే విధానాన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు. ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నెంబర్ కేటాయించడం ద్వారా యాజమాన్యంపై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా చేస్తోందని భూభారతి పోర్టల్ ద్వారా ఈ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సర్వే విషయంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి అధునాతన రోవర్లను వినియోగిస్తూ కచ్చితత్వంతో సర్వే పూర్తిచేయిస్తున్నామని తెలిపారు.

డిఎంకె కూటమిదే విజయం

- ఆత్మగౌరవానికి తమిళ ప్రజల మద్దతు
- తెలంగాణలో హామీలన్నీ అమలు చేశాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తమిళనాడు :

తమిళనాడులో డిఎంకె – కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రావడం ఖాయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి పరిశీలకుడు, మాజీ ఎంపీ మధు యాష్కీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాణిపేట జిల్లా షోలింగర్ నియోజకవర్గంలోనీ కారిక్కల్, వీరనట్టూర్, అరియూర్, అయిపేడు ప్రాంతాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తమిళ ప్రజలు అభివృద్ధి, లోకికవాదానికే ప్రజల పట్టం కదతారని చెప్పారు. ఆత్మగౌరవానికి తమిళ ప్రజల మద్దతు చెబుతారని ఆకాంక్షించారు. ఎం.కె. స్టాలిన్ నాయకత్వంలోని ప్రభుత్వం భారీ మెజారిటీతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకోబోతోందని భట్టి విక్రమార్క చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. గృహ జ్యోతిలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోనీ

ప్రజా ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. అనుమానం ఉంటే ఎవరైనా వచ్చి పరిశీలించవచ్చని తెలిపారు.రైతు భరోసా కింద రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు వివరించారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు రాజకీయాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తాయని కొనియాడారు. తమిళనాడు అంటే కేవలం ఒక రాష్ట్రం కాదు, అదొక గొప్ప సిద్ధాంతం. పెరియార్, అన్నాదురై, కరుణానిధి వంటి మహనీయులు ఇక్కడ సామాజిక న్యాయానికి బలమైన పునాదులు వేశారని ఆయన పేర్కొన్నారు. లౌకికవాదాన్ని కాపాడటంలో తమిళ ప్రజలు ఎప్పుడూ ముందుంటారని ఆయన ప్రశంసించారు. ఢిల్లీ పీఠంపై ఉన్న పాలకులు తమిళ సంస్కృతిని, భాషను, హక్కులను అణచివేయాలని చూస్తున్నారని భట్టి విమర్శించారు.ఇలాంటి శక్తులను ఎదుర్కోవాలంటే సెక్యులర్ శక్తుల ఐక్యత అనివార్యమని, అందుకే స్టాలిన్ నాయకత్వాన్ని బలపర చాలని ఆయన పిలుపునిచ్చారు.

విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ఓటు

రాహుల్ గాంధీ అందిస్తున్న ప్రేమ సందేశం, స్టాలిన్ చేపట్టిన

మిగతా 2లో..

మోడీ ఉగ్రవాది అని నేను ఎప్పుడూ అనలేదు

ఆయన పార్టీలను ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాడన్నదే నా ఉద్దేశం

ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది. అన్నాడీఎంకేభాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఆయనకు, భాజపాకు సమానత్వంపై విశ్వాసం లేదన్నారు. కాంగ్రెస్‌డీఎంకే నేతృత్వంలోని కూటమిని మళ్లీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

ప్రభుత్వ బొగ్గు సంస్థలూ పోటీలో ఉండాలి

- సింగరేణి ఖర్చు తగ్గించుకొని నాణ్యత పెంచుకోవాలి
- బొగ్గుగనుల పనితీరు సమీక్ష్యలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

ఇంధన రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని సూచించారు. మంగళవారం న్యూ ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్చేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్న ఆయన తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి పైనా సమీక్షించారు.నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని సూచించారు. కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూమి అందుబాటులో లేనందున, సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లుఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి గారిని జూబ్లీ హిల్స్ నివాసం లో మర్యాదపూర్వకం గా కలిసిన తెలంగాణ&ఆంధ్రప్రదేశ్ ఇన్ కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్ బట్టిని,ఇతర ఉన్నతాధికారులు.

ఎవరేమిటో తేలిపోయింది

- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారం
- జగిత్యాలలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి మాట్లాడారు
- నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యం లేదు : మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణ కోసం తపించే కేసీఆర్, చిల్లర మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి గురించి రాష్ట్రంలో అందరికీ తెలిసిపోయింది మాజీ మంత్రి

మిగతా 2లో..

రాష్ట్ర ఏర్పాటుపై అనవసర ద్వేషాలు

- తెలుగువారి మధ్య స్పర్ధలు రగిలించనీయొద్దు
- ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం బహిరంగ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

రాష్ట్ర విభజనపై వివాదాస్పద, అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కూటమి నేతలను అడ్డుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కోరారు. తెలంగాణ ఏర్పాటుపై అనవసర ద్వేషాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదని ఇది మీకు తెలియంది కాదన్నారు. ఏపీలో మీ భాగస్వామ్య పక్షాలైన బీజేపీ నాయకులొకవైపు, జనసేన అధినేతతో పాటు మరోవైపు టీడీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సముచితంగా లేవన్నారు. రాష్ట్ర విభజన ఏదో అనుచితంగా జరిగినట్టు, అసమంజసంగా రుదినట్టు చేస్తున్న అసంబద్ధపు వ్యాఖ్యలు తెలుగువారి మధ్య అనవసరమైన స్పర్ధలు, వైషమ్యాలు, ద్వేషాలు రగిలించేవిగా ఉంటున్నాయన్నారు.

మిగతా 2లో..

పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అప్పులతో బంగారు తెలంగాణ సాధ్యమా?

- గత పాలనలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల అవినీతి జరిగింది : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

రాష్ట్రాన్ని ఒకేసారి బంగారు తెలంగాణ చేస్తామని కాంగ్రెస్ ఎప్పుడూ చెప్పలేదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. పదేళ్లలో అప్పులు చేసి వెళ్లి ఒకేసారి బంగారం చేయాలంటే సాధ్యమేనా అని ప్రశ్నించారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.గత ప్రభుత్వం హయాంలో పదేళ్లలో ఒక్క

వెయ్యేండ్లయినా బీఆర్ఎస్ మారదు

- జీవన్ రెడ్డి తెలంగాణకు పచ్చి వ్యతిరేకి
- కేంద్రాన్ని బీఆర్ఎస్ పల్లెత్తు మాట అనలే
- గుంటనక్కతో గుంపు మేస్త్రీ డీల్ మాట్లాడుతున్నడు : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

వెయ్యి ఏండ్లు అయినా బీఆర్ఎస్ పార్టీ మారదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్

శ్రీ సీతారామచంద్రస్వామి నిత్య కళ్యాణానికి భక్తుల భారీ రద్దీ

భద్రాచలం,ఏప్రిల్21 వుదయం ప్రతినిధి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో నిర్వహించే నిత్య కళ్యాణం కార్యక్రమానికి ఈరోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్కూల్స్, కాలేజీ లకు సెలవులు ఉండటంతో కుటుంబ సమేతంగా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారి దర్శనం పొందారు. నిత్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. స్వామివారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు ప్రత్యేక ఆసక్తి చూపుతుండగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి సదుపాయం, వైద్య శిబిరం, శానిటేషన్ వంటి ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. అదేవిధంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తూ, వచ్చిన ప్రతి ఒక్కరికీ ఉచిత భోజనాన్ని అందిస్తున్నారు. ఈ సేవలకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించడం, భద్రతా ఏర్పాట్లను

కట్టుదిట్టం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.మొత్తంగా స్వామి వారి నిత్య కళ్యాణం భక్తుల ఆనందభాష్పాలతో, భక్తి పరవశంతో విజయవంతంగా కొనసాగుతోంది.

తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ ఆలీ

నల్గొండ ఏప్రిల్21 వుదయం ప్రతినిధి): నల్గొండ పట్టణంలో ఎన్జీ కళాశాలలో తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ ఆలీ అన్నారు. సోమవారం ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమ్మర్ సెలవులో విద్యార్థులకు యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్గనైజర్ ఫిరోజ్, అనికిట్ గుప్తా రఫీ మాట్లాడుతూ,,,

విశాలమైన ప్రదేశంలో అందమైన బొమ్మలతో పాటు బ్రేక్ డ్యాన్స్, స్మార్పి యోస్, ఎయిర్ బౌన్సర్,

మహారాజా ట్రైన్, మేరీ కోలంబస్, తోపాటు ఫుడ్ కోర్ట్ షాపింగ్ లాంటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో నల్గొండ పట్టణ ప్రజలు చిన్నారులు, పెద్దలు, యువతి,యువకులు అందమైన ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆస్వదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు మామిడి క్రాంతి కుమార్, మమ్మద్ మహబూబ్ అలీ, కౌసర్, ఖయ్యూం బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బిల్లులు ఇవ్వాలి
23న ఎంపీడీవో కార్యాలయం ముందు భారీ ధర్నా

నల్లగొండ జిల్లా ఏప్రిల్ 21 వుదయం వార్త ప్రతినిధి): ఉపాధి హామీ పనుల్లో పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు.

మంగళవారం నల్గొండ మండలం దండెంపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆమె కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలతో పథకాన్ని బలహీనపరిచిందని, నిధుల వాటాలో మార్పులతో రాష్ట్రాలపై భారాన్ని మోపడం వల్ల పథకం అమలులో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి నుండి పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 23న గురువారం నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోలి నరసింహ,

చింత లింగయ్య, మేడ గోపాల్, మేక మల్లమ్మ, ఎల్లమ్మ, పిట్టల వెంకటమ్మ, పల్లెబోయిన జయమ్మ, మంగమ్మ, గండమల్ల రాములు, చింత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అక్రమ రవాణా నివారణకు అందరు కృషి చేయాలి
సీడీపీఓ మెహరున్నిసా

అవగాహనా కార్యక్రమాల ద్వారా సాధ్యం అవుతుంది ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్

ఖమ్మం ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): ప్రజ్వల స్వచ్చంద సంస్థ, మహిళా శిషు సంక్షేమ శాఖ సత్తుపల్లి , ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ కి మానవ అక్రమ రవాణా పై రెండు రోజుల శిక్షణ ను స్థానిక వేంసూరు మండలం, వేంసూరు రైతు వేదికలో నిర్వహించారు . శిక్షణ కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన చేసిన సిడిపిఓ మెహరున్నిసా బేగం మాట్లాడుతూ....మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే మూడవ అతి పెద్ద నేరంగా ఉందని , సమాజం లో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలను కలిగి ఉన్న అంగన్వాడీ టీచర్స్ అందరికి అవగాహనా కల్పించాలని ముఖ్యంగా యుక్త వయసు బాలికలు ప్రేమ పెళ్లి, ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని . జీవితం పై ఎలాంటి అవగాహనా లేక పారిపోవడం, చివరికి మోసపోయి వ్యభిచార గృహాలకు అమ్మబడుతున్నారని. అక్కడ ఎన్నో బాధలు అనుభవించి, వ్యాధులబారిన పడి చివరికి చనిపోతున్నారని . కాబట్టి వారికి ఈ సమస్యలపై అవగాహనా కల్పించాలన్నారు. ఏవైన ఆపద, సమస్యలు ఉన్నట్లు గ్రహిస్తే వెంటనే సంబంధిత అధికారులను గాని, టోల్ ఫ్రీ నంబర్స్ 100, 1098, 1930 లను సంప్రదించాలని సూచించారు. సురేష్ కుమార్ ప్రజ్వల కోఆర్డినేటర్ : ప్రజ్వల స్వచ్చంద సంస్థ. ఆడపిల్లల మహిళల రక్షణ కొరకు స్థాపించబడిందని . పద్మశ్రీ డాక్టర్. సునీత కృష్ణన్ ఆధ్వర్యం లో ఇప్పటి వరకు 32500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపడి పునరావాసం కల్పించడం జరిగిందని. ఇందులో పిల్లల మహిళల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద్వారా రిపోర్ట్ చేయడం, ఈ శిక్షణలో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, లైంగిక వ్యాపారంలో మోసపోతున్న అమ్మాయిల పరిస్థితులు ఎలా ఉన్నాయ్ అలాంటి వాటిని లఘు చిత్రల ద్వారా, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్, గ్రూప్ చర్చల ద్వారా నిర్వహించడం జరిగిందని అక్రమ రవాణాకు లేదా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అయినప్పుడు భయపడకుండా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లో గాని లేదా 100, 1930 టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు భవాని వసంత రాణి కమల మరియు ప్రజ్వల సిబ్బంది భూపాల్ మరియు వేంసూర్ మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

శాఖాహార ర్యాలీని విజయవంతం చేయండి

పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ

దమ్మపేట ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): మందలపల్లి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో మందలపల్లి లోగల శ్రీ బాలాజీ పిరమిడ్ ధ్యాన మందిరం నందు ఏప్రిల్ 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు 7 రోజుల జ్ఞాన సప్తాహం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, కోటి పూజలకు, కోటి స్తోత్రములకు, కోటి జపాలకు సమానమైనది ధ్యానం అన్నారు. సర్వరోగ నివారిణి, సత్యజ్ఞాన ప్రసాదిని, సకల భోగకారిణి అని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, నిత్య

జాగరూకత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, బుద్ధిసూక్ష్మత, అంతర్గత పరివర్తన ద్వారా సరైన ఆధ్యాత్మిక అవగాహన, ఆత్మజ్ఞానం లభిస్తాయి అని తెలియజేశారు. ఏప్రిల్ 22వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి దమ్మపేట శివాలయం వద్ద ప్రారంభం అయ్యే శాఖాహార ర్యాలీలో ప్రజలను పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని లు తెలియజేశారు. ర్యాలీ అనంతరం తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు భూపతిరాజు, ఉపాధ్యక్షులు హనుమంతరావు, జాతీయ శాకాహార మూవ్మెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్ లచే జ్ఞాన సందేశాలు ఇవ్వబడతాయి అని వారు తెలియజేశారు

అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి వెంకట్ రెడ్డికి సన్మానం

కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీ నాగరత్నం

నల్లగొండ జిల్లా ఏప్రిల్ 21 వుదయం వార్త ప్రతినిధి): నల్లగొండ పట్టణ కేంద్రంలో ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో జరిగిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో ప్రసంగించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...నల్లగొండ ఉమ్మడి జిల్లా నుండి సూర్యాపేట జిల్లా భోనగిరి జిల్లా నుండి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను సంబోధిస్తూ భవిష్యత్ కాలంలో ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని వారిని సన్మానించి వారిని ఉద్దేశిస్తూ మంత్రి మాట్లాడుతూ...కష్టానికి మారుపేరు వడ్డెరులు చిన్న చిన్న కాంట్రాక్టు పనులతో పాటు నిరంతరం కష్టపడుతూ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి రావలసిన పెండింగ్ బిల్లు అన్నింటిని విడుదల చేశాం వచ్చే నెలలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టులలో వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం వడ్డెరలకు సంబంధించి ఏ సమస్య ఉన్న వారిని సీఎం దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరిస్తానల్గొండ జిల్లా కేంద్రంలో వడ్డరుల సంక్షేమ సంఘం భవనాన్ని పూర్తి చేయిస్తా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీ నాగరత్నం ప్రతినిధులు కార్పొరేటర్లు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

పచ్చని భద్రాద్రి వైపు అడుగులు
రేలా మొక్కలతో ప్రకృతి సోయగం

భద్రాచలం,ఏప్రిల్21 వుదయం ప్రతినిధి): భద్రాచలం శ్రీరామాలయం పరిసర ప్రాంతాలలో "గ్రీన్ భద్రాద్రి" కార్యక్రమం కింద నాటిన రేలా మొక్కలను ప్రముఖ పర్యావరణ ప్రేమికులు డా. గోళ్ల భూపతి రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పెరిగిన మొక్కలు ఇప్పుడు వృక్షాలుగా మారి చూపరులను ఆకట్టుకోవడంతో పాటు, భక్తులకు చల్లని నీడను అందిస్తున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

ప్రత్యేకంగా ఈ చిత్రంలో కనిపిస్తున్న రేలా చెట్టు గిరిజనులు అత్యంత ప్రేమించే మొక్కగా ప్రసిద్ధి చెందింది. ఋతువుల మార్పును తెలియజేసే ఈ రేలా చెట్టు శుభ సూచకంగా భావించబడుతుండటం విశేషం. ప్రకృతి అందాలను మరింతగా పెంచే ఈ చెట్లు భద్రాచలం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా మారుతున్నాయి.

ఈ సందర్భంగా డా. గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ, 2012 సంవత్సరం నుంచి "గ్రీన్ భద్రాద్రి" సంస్థ నిరంతరంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తోందని తెలిపారు. పొగడ, రేలా, స్పతోడియా, బహునియా, మిల్లింగ్టోనియా, ట్రిపలరస్ వంటి వివిధ రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ భద్రాద్రిని పచ్చని ప్రదేశంగా తీర్చిదిద్దడంలో సభ్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.

అంతేకాకుండా, భవిష్యత్తులో మరింత విస్తృతంగా మొక్కలు నాటడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మొక్కలకు హాని కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ కృష్ణార్జున రావు, స్థానిక భక్తులు, పర్యావరణ మిత్రులు పాల్గొని మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రం పచ్చదనంతో మరింత అందంగా మారాలని అందరూ ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి.

బెస్ట్ అవైలబుల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు ప్రవేశాలు
అందుబాటులో 156 సీట్లు : ఐటిడీఏ పీడీ రాహుల్

భద్రాచలం, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): 202627 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకం ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో చదువుతున్న గిరిజన పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు కల్పించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ పథకంలో భాగంగా 3వ తరగతికి 78 సీట్లు, 5వ తరగతికి 39 సీట్లు, 8వ తరగతికి 39 సీట్లు కేటాయించబడగా, మొత్తం 156 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారములు సహాయ గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయాలు అయిన దమ్మపేట, భద్రాచలం, ఇల్లందు ప్రాంతాలలో అందుబాటులో ఉంటాయని, అలాగే డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్), ఐటిడీఏ, భద్రాచలం కార్యాలయంలో కూడా పొందవచ్చని తెలిపారు.

దరఖాస్తు సమర్పణలో భాగంగా విద్యార్థి కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా పొందినది) తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు వార్షిక ఆదాయం రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000 లోపు ఉన్నవారు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు.పూర్తి చేసిన దరఖాస్తులను 07 మే 2026 లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడీఏ, భద్రాచలం కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. నిర్ణీత గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని హెచ్చరించారు.ప్రవేశాల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా లాటరీ విధానంలో నిర్వహించబడుతుందని, మే 14, 2026న ఐటిడీఏ కార్యాలయం, భద్రాచలంలో ఈ ఎంపిక ప్రక్రియ జరగనుందని తెలిపారు. ఇంకా బోల్డ్ హెడ్‌లైన్‌లు లేదా చిన్న సబ్ హెడ్‌లైన్‌లతో మరింత స్ట్రాంగ్‌గా కూడా మార్చి ఇస్తాను

నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

సామాజిక కార్యకర్త కర్నాటి శ్రీహరి డిమాండ్

నాంపల్లి, ఏప్రిల్ 21 (వుదయం): మండల కేంద్రమైన నాంపల్లిలో తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కర్నాటి శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. హామీలకే పరిమితం.. ఆచరణలో శూన్యం!నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై పాలకపక్ష నేతలు ఇస్తున్న హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని ఆయన విమర్శించారు. 202526 విద్యా సంవత్సరం ముగిసి, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నా కళాశాల ఏర్పాటుపై స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హామీలు ఇచ్చే నాయకులు, గెలిచిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విద్యకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల

, ప్రస్తుత జూనియర్ కళాశాల భవనంలోనే తరగతులు నిర్వహించుకునే వెసులుబాటు ఉందని ఆయన సూచించారు.మూడు మండలాలకు ప్రయోజనంనాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే కేవలం స్థానికులకే కాకుండా, పొరుగున ఉన్న మర్రిగూడ, గుర్రంపోడ్ మండలాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. గతేడాది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదని, ఈ ఏడైనా ప్రభుత్వం స్పందించి డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఉన్నత చదువుల కోసం ఎదురుచూస్తున్నాను.

చెత్త డంప్ యార్డ్ నుంచి గ్రీన్ జోన్‌గా గోదావరి తీర ప్రాంతం

భద్రాచలం అభివృద్ధికి మైలురాయి – సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ

భద్రాచలం, 21 ఏప్రిల్ 2026, వుదయం ప్రతినిధి): భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున దశాబ్దాలుగా చెత్త డంపింగ్ యార్డ్‌గా ఉన్న ప్రదేశం ఇప్పుడు గ్రీన్ జోన్‌గా మారుతూ అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తెలిపారు. ఐటీడీఏ పీవో బి. రాహుల్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మద్దతుతో సబ్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ చేపట్టిన సమగ్ర "గ్రీన్ అండ్ క్లీన్" కార్యక్రమం వల్ల ఈ మార్పు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గత ఏడాది నుంచి చేపట్టిన పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ 2025 అక్టోబర్, 2026 ఫిబ్రవరి నెలల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి దాదాపు 100 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. అదే సమయంలో అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో 10,000 యూకలిప్టస్ మొక్కలను గ్రామపంచాయతీ సహకారంతో నాటించడం జరిగిందని తెలిపారు.

దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించేందుకు నవంబర్, డిసెంబర్ 2025 నెలల్లో భారీ యంత్రాలను వినియోగించి క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు.మొత్తం మీద, ఒకప్పుడు చెత్త డంపింగ్ యార్డ్‌గా ఉన్న ప్రదేశం ఇప్పుడు ప్రకృతి వనంగా మారుతున్న ఈ మార్పు అభివృద్ధి చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలవనుందని అభిప్రాయపడుతున్నారు.

కామ్రేడ్ లెనిన్ 156 వ జయంతి.
సిపిఐ ఎంఎల్ ఆవిబ్రవ దినోత్సవం జయప్రదం చేయండి

గంగారం ఏప్రిల్ 22(వుదయం): మహా ఉపాధ్యాయుడు. కామ్రేడ్ లెనిన్ 150వ జయంతి.సిపిఐ ఎంఎల్

ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగారం మండల కేంద్రంలో మంగళవారం నాడు జెండా ఆవిష్కరణ సదస్సును. జయప్రదం చేయాలని. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న పిలుపునిచ్చారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో పుల్లన్న మాట్లాడుతూ. భారత దేశ విముక్తి ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాల కై వర్గరాయత సమాజ నిర్మాణమే లక్ష్యంగా 1969 లో సిపిఐ ఎంఎల్ పుట్టకొచ్చిందని.

దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భూమి భుక్తి విముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవమే లక్ష్యంగా పోరాడి అనేకమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిందన్నారు. ఏప్రిల్.22 నా సాయంత్రం గంగారం మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ సదస్సును ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని. పుల్లన్న కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటన్న. ఈసం సారయ్య. జగ్గారావు. సువర్ణపాక పుల్లక్క. బాబి. సోమన్న బుచ్చి రాములు. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యోగ వర్గం సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్

దమ్మపేట ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో కార్మిక ఉద్యోగ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మండల కేంద్రమైన దమ్మపేటలో మంగళవారం సిఐటియు మండల కమిటీ సమావేశం సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని నిన్న విద్యుత్ కార్మికులు సమ్మె నిర్వహిస్తే రేపు ఆర్టీసీ కార్మికుల కూడా సమ్మెబాట పట్టుకున్నారని అన్నారు. ఇప్పటికే నెల నెల వేతనాలు అంద లేదని స్కీం వర్కర్లు మున్సిపల్ కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే శరణమని ఒక్కొక్క రంగం సమ్మె బాట పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం లాగానే ఉద్యోగ కార్మికులు సమస్యల పట్ల పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తే

కార్మిక ఉద్యోగ వర్గాలు తగిన సమయం లో రేవంత్ సర్కారు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, కవులూరి రామకృష్ణ,ఈశ్వరమ్మ, రాములమ్మ,విజయలక్ష్మి,యశోద, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

చండూరు, ఏప్రిల్ 21 (వుదయం): మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో గుండ్రపల్లి గ్రామ సీనియర్ నాయకుడు కాసాల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తిరుమణి జంగయ్య, ముక్కముల జైకిషన్, భూషిపాక పెద్ద అంజయ్య, భూతరాజు సీతారాములు, దామెర రవి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

కార్యక్రమంలో భూతరాజు అంజనేయులు, కాసాత్రి పాండురంగారెడ్డి, నరేందర్, నరేష్, శివ, యనయ్య, అంజి, శేఖర్, భిక్షమయ్య,

శ్రీను, మయ్య, వెంకన్న, నాను రంగారెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగీరథ జయంతి ఏర్పాట్లు ప్రారంభం

చండూరు , ఏప్రిల్ 21 (వుదయం): రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ జయంతి ఏర్పాట్లు చండూరులో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించి, భగీరథ చిత్రపటాలు, కండువాలను మండలంలోని పలు గ్రామాల ప్రతినిధులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా

జిల్లా కార్యవర్గాన్ని విస్తరించి ఉపాధ్యక్షులుగా నేర్లకంటి సుధాకర్ సగర, పెండెం వెంకటేష్ సగర, కొలుగూరి రామకృష్ణ సగర, ఆలేటి జగన్ సగర, చింతల నిరంజన్ సగర, గంట శ్రీను సగరలను, కార్యదర్శులుగా ఉంగరాల సైదులు సగర, గంట వెంకన్న సగర, నేర్లకంటి శంకరయ్య సగర, బలుగురి లక్ష్మయ్య సగర, కల్లెట్ల రాజు సగర, రాసాల వెంకన్న సగర, పెండ్యాల నాగరాజు సగరలను ఏకగ్రీవంగా నియమించారు. కొత్తగా నియమితులైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈనెల 23న జరగనున్న భగీరథ జయంతిని జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని రవికుమార్ పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు, ర్యాలీలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్, కల్లెట్ల మారయ్య, చంద్రకళ, జోగుడెం సర్పంచ్ ఆలేటి యాదయ్య, కొట్టాల సర్పంచ్ లింగయ్య, తదితరులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన యాసంగి వరిధాన్య సేకరణ

నల్లగొండ, ఏప్రిల్21 (వుదయం ప్రతినిధి) :

నల్లగొండ జిల్లాలో యాసంగి వరి ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి పౌరసరఫరాలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కోఆపరేటివ్ తదితర శాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో యాసంగి ధాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో లారీలను పంపించి రాత్రి ,పగలు ధాన్యం కొనుగోలు చేసి అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరణ సేకరించాలన్నారు. రానున్న వారం ,పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. నల్గొండ నియోజకవర్గంలోనే 2.49లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు 10వేల మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు. ఇంకా 10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని, రోడ్లపై ఎవరు ధాన్యం పోయరాదని, అవసరం అయితే పాఠశాల భవనాలు, ఫంక్షన్ హాల్ లాంటి చోట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు., ప్రతి కేంద్రంలో ఒక కాంటాను అదనంగా ఉంచాలని, ఎక్కువగా ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు. మంగళవారం నుండే యుద్ధ ప్రాతిపదికన రాత్రి ,పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలన్న మంత్రి.. మిల్లర్లు కూడా జాప్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు. కనగల్, ధర్వేశిపురం తదితరచోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదాములలో ధాన్యం ఉంచేందుకు చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రానున్న వారం, పది రోజుల్లో యాసంగి ధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఆరు మిల్లులు సీజ్ చేయడంతో వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి లైనింగ్ పూర్తి కావడంతో నీటి సౌకర్యం పెరిగిందనీ దీంతో రైతులందరూ బత్తాయి నిమ్మ తోటలను తీసేసి ధాన్యాన్ని పండిస్తున్నారని మంత్రి తెలిపారు. రానున్న వారం,10 రోజుల్లో 90శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ఔటర్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రత్యేకించి పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామన్న కోమటిరెడ్డి.., ఎస్డిఎఫ్ నిధులతో పాటు, సిసి రోడ్లు, ఇతర పనులు నడుస్తున్నాయని తెలిపారు. అలాగే అన్ని పార్కుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణ నీటిని అందజేస్తామని, అందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రి వెంట నల్గొండ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్డీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉన్నారు.

రాష్ట్రఏర్పాటుపై అనవసర ద్వేషాలు

మొదటి పేజీ తరువాయి..

ఇది ఎవరికీ మంచిది కాదన్న పొన్నం.. ఏపీలో సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్న కూటమి పెద్దగా మీరు చొరవ తీసుకొని మీ భాగస్వామ్య పక్షాలైన పార్టీ నేతల వ్యాఖ్యల విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. అందులో కీలక అంశాలు ప్రస్తావించారు. ఉమ్మడి ఏపీ సీఎంగా మీరు సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని పాలించారని తెలంగాణ ప్రజల ఆర్తి, ఆకాంక్ష మీకు తెలియంది కాదన్నారు. 2000 తొలి దశకమంతా జరిగిన పోరాటాలకు ఉద్యమాలకు మీరు ప్రత్యక్ష సాక్షి అన్నారు. రాష్ట్ర విభజనలో ప్రతి చర్య చట్టబద్ధం, రాజ్యాంగబద్ధం అని లోకసభ, రాజ్యసభ బిల్లు ఆమోదం పొంది రాష్ట్రపతి ఆమోదంతో గెజిట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఇలా అన్ని పక్షాల ఆమోదంతో జరిగిన రాష్ట్ర విభజన అనంతరం ఎవరి పంథాలో వారు అభివృద్ధి మార్గంలో సాగుతున్నాయి. ఇటువంటి సయమలో రాష్ట్ర విభజనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజనను బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ ప్రత్యేక భేటీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై విషం చిమ్మే విధంగా ఉన్నాయని, ఆంధ్ర ప్రగతికి తెలంగాణ దిష్టి తగిలిందంటూ మీ మరో భాగస్వామి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ మనోభావాల్ని కలతకు గురిచేశాయన్నారు. ఇవి తెలుగు వారి మధ్య వైషమ్యాలు పుట్టించేవే! అలా మాట్లాడటం తప్పని మీ మంత్రివర్గ సహచరునికి చెప్పాలన్నారు. వీటన్నింటికి మూలం ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అనుచిత వ్యాఖ్యలే కారణం అనుకుంటున్నానని పొన్నం వ్యాఖ్యానించారు. 'రాష్ట్ర విభజన ద్వారా తల్లిబిడ్డను విడగొట్టార'ని ఒకమారు, 'బిడ్డను సంరక్షించడానికి తల్లిని చంపార'ని మరొక సందర్భంలో ఆయన అనుచితంగా మాట్లాడారన్నారు. 'ఒక ఓటు రెండు రాష్ట్రాల'ని 1997లోనే తీర్మానం చేసిన పార్టీ బీజేపీ అని బహుశా ప్రధాని మోడీకి తెలియదేమో! మీరు రాజకీయాల్లో ఆయనకన్న సీనియర్ కనుక కూటమి భాగస్వామిగా ప్రధాని నరేంద్ర మోడీకి ఈ విషయం చెప్పాలన్నారు. మరే పార్లమెంటు సభ్యుడూ రాష్ట్ర విభజనపై అనుచిత, అసందర్భ, అన్యాయపు మాటలు మాట్లాడకుండా కట్టడి చేయడంతో పాటు తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై మాట్లాడిన మాటలు లోక్ సభ రికార్డులనుండి తొలగించేలా లోక్‌సభ స్పీకర్‌కు మీరు లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు. రెండు రాష్ట్రాలుగా ఉన్నా తెలుగువారందరం ఐక్యంగా, సామరస్యంతో, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగటం నేటి తక్షణ అవసరం అని ఇందుకు మీ సంపూర్ణ సహకారం కావాలన్నారు.

ఎవరేమిటో తేలిపోయింది

మొదటి పేజీ తరువాయి..

హరీశ్ రావు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగిత్యాల సభలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి అత్యంత హుందాగా మాట్లాడారని పేర్కొన్నారు. తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో ఇచ్చిన లీకులను హరీష్ రావు కొట్టిపారేశారు. తన ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యం లేదు. ఫిరాయింపుల కేసుపై న్యాయ నిపుణులతో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చినట్లు స్పష్టం చేశారు. అందరి కళ్లముందే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎక్కాను తప్ప దొంగ చాటుగా వెళ్లలేదు అని స్పష్టం చేశారు. నేడు సుప్రీంకోర్టులో 'ఓటుకు నోటు' కేసు విచారణ ఉందని, అందులో బీఆర్ఎస్ ఇంప్లీడ్ అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రహస్య భేటీలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాత్రి రాహుల్ గాంధీని కలిసి, ఉదయం కేంద్ర మంత్రులను, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలను కలవడం రేవంత్ రెడ్డికే వెన్నతో పెట్టిన విద్య అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. పనిలేని వారే తన పర్యటనలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అప్పలతో బంగారు తెలంగాణ సాధ్యమా?

మొదటి పేజీ తరువాయి..

రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. తమ పాలనలో కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చి 3.78 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి తినే బియ్యమే పేదలకు పంపిణీ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 10,160 కోట్లు, సన్నబియ్యం పథకానికి రూ. 5 వేల కోట్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు రూ.6 వేల కోట్లకు పైగా చెల్లించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల అవినీతి జరిగిందని కోమటిరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక కొంత మేర ధాన్యం రికవరీ చేయించామన్నారు. ఈ అంశంలో నల్గొండ జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయన్న మంత్రి.. డైరెక్టర్లు, ఎండీని అరెస్టు చేస్తే ఇటీవలే బెయిల్ వచ్చిందన్నారు. నల్గొండ జిల్లాలోనే రూ. 4 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. బకాయిలు చెల్లించి రెగ్యులర్ గా నడుపుకోవాలని చెప్పామన్నారు. చర్చల తర్వాత బకాయిలు చెల్లించే విధంగా ఒప్పుకున్నారని చెప్పారు. జిల్లాలో పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు రచించామని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్ల ద్వారా కృష్ణాజలాలు తెప్పిస్తామన్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని అన్ని కేంద్రాలకు అవసరమైన లారీలు పెంచాలని అధికారులను ఆదేశించారు. రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపడంతో పాటు ధాన్యం ఎక్కువ వచ్చే గ్రామాలకు ఎక్కువ లారీలు పంపాలన్నారు. రోడ్లపై ధాన్యం పోయకుండా స్కూళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రం పెట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండ జిల్లా పరిధిలో 2.30 లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు.

డిఎంకె కూటమిదే విజయం

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి నినాదం ఒక్కటయ్యాయని భట్టి పేర్కొన్నారు. తమిళ ప్రజలు వేసే ఓటు కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదని, అది విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా వినిపించే ప్రజాస్వామ్య గొంతుక అని వ్యాఖ్యానించారు. నియంతృత్వాన్ని ఓడించి, విద్వేషం లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, ఇక్కడ కేవలం ప్రేమకు, సమధర్మానికి మాత్రమే చోటు ఉందని నిరూపించాలని ఆయన కోరారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు తాము సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. అదే స్ఫూర్తితో తమిళనాడులో కూడా అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే డీఎంకేకాంగ్రెస్ కూటమిని గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

వెయ్యేండ్లయినా బీఆర్ఎస్ మారదు

మొదటి పేజీ తరువాయి..

తొవ్వలోనే కాంగ్రెస్ పార్టీ వెళ్తోందన్నారు. మంగళవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓటమిపై బీఆర్ఎస్ ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని.. ప్రజలే తప్పు చేశారని ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75ఏండ్ల కురువృద్ధుడిని చేర్చుకుని ఆయనకే 25 ఏండ్లు తగ్గిపోయినయి నవ యువకుడు అంటే తెలంగాణలో ఉన్న యువత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాము ఏర్పాటు చేసే పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. యువత పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. జగిత్యాల సభలో 75 ఏళ్ల కురువృద్ధుడిని చేర్చుకొని రాజకీయ పునరేకీకరణ అంటున్నారని.. రాజకీయ పునరేకీకరణ పేరుతో తెలంగాణ వ్యతిరేక శక్తులను తీసుకువచ్చి తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం చేస్తామని చెప్తున్నారంటే వెయ్యేండ్లు అయినా బీఆర్ఎస్ పార్టీ మారదని తేల్చిచెప్పారు. మేధావులు, విద్యావేత్తలు బీఆర్ఎస్ ఆలోచన విధానం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. జీవన్ రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఉద్యమ నాయకత్వం రెండు సార్లు పదవులకు రాజీనామా చేసినప్పుడు తనకు వైఎస్ నాయకత్వం ఉంటే చాలు తెలంగాణ ఎందుకంటూ ప్రశ్నించిన వ్యక్తి.. ఉద్యమ నాయకత్వంపై రెండు సార్లు ఉప ఎన్నికల్లో పోటీ చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. జగిత్యాల సభలో తెలంగాణ కోసం ఉరిమే ఉత్సాహంతో పోరాడిన ఉద్యమకారుల గురించి ఒక్క మాట మాట్లాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు భిక్షాటన చేసే దుస్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.

జగిత్యాల బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకత్వం పల్లెత్తు మాట కూడా అనకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జాతీయ పార్టీగా చెప్పుకుంటూ లోక్ సభలో మహిళా బిల్లు వీగిపోవడం, డీలిమిటేషన్ బిల్లు, జనగణనపై ఒక్కమాట మాట్లాడలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆడబిడ్డలకు ఎప్పుడూ గౌరవం ఉండదని, అందుకే మహిళా కోటా బిల్లు వీగిపోయినా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తమ ఓటమికి ప్రజలే కారణమని ఇప్పటికీ బ్లేమ్ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఒకే రోజు భారీ బహిరంగ సభలు పెట్టి తూ కిత్నా అంటే.. అంటే మై కిత్నా అంటూ బలప్రదర్శనకు దిగుతున్నాయి తప్పితే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ఉత్తి కథలు చెప్తే.. కాంగ్రెస్ పార్టీ పిట్టకథలు చెప్పిందన్నారు. పార్టీల సెంట్రిక్ గా కాకుండా ప్రజల సెంట్రిక్ గా రాజకీయ నాయకత్వం ఉండాలని, అందుకే తాము కొత్త రాజకీయ శక్తిగా ఈనెల 25న వస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు ఒక ఆడబిడ్డగా తాను ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ప్రజలంతా తరలివచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య ఉంటే దానిని పరిష్కరించే వరకు పోరాడేందుకు తాము రాజకీయాల్లోకి వస్తున్నామని తెలిపారు.

మహిళా శక్తి పెట్రోల్ బంక్ పరిశీలన

సంగారెడ్డి, ఏప్రిల్ 21:వుదయం.

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డీఓ) ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి మంగళవారం స్థానిక మహిళా శక్తి పెట్రోల్ బంక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా బంక్‌లో అందిస్తున్న సేవలు, నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించిన ఆమె, టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

అదేవిధంగా రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల వివరాలను పరిశీలించి, అన్ని లావాదేవీలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. పూర్తి స్థాయి రీకన్సిలియేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పరిశుభ్రత, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ కీలకమని జ్యోతి పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి సంస్థపై ఉందని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, బంక్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ తిన్న రూ. లక్ష కోట్లు ఎప్పుడు కక్కిస్తారు?

హైదరాబాద్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) :

ఈ నెల 29న జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడు మాటలే మాట్లాడారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణి లాంటిదన్నారు. పైకి వేర్వేరుగా కనిపిస్తున్నా ఈ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రధాని మోదీ తెలంగాణ వస్తే బీఆర్ఎస్ ఫుల్ పేజీ యాడ్స్ ఇచ్చి బీజేపీ వార్తలు రాకుండా చేసిందన్నారు. ఇప్పుడు అదే విద్యను రేవంత్ రెడ్డి ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ ఒకేరోజు సభలు పెట్టి చెరో సగం పేజీ వార్తలు వచ్చేలాగా డ్రామాలు చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సర్కారు చేసిన రూ. లక్ష కోట్ల అవినీతి ని కక్కిస్తాం అని రేవంత్ రెడ్డి రాహుల్ చేత చెప్పిచ్చారని ఇప్పుడు ఎక్కడికిపోయారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక నివేదిక మీద కాకుండా కాళేశ్వరం అనుమతుల నుంచి ఇప్పటి వరకు అన్నింటిపై సీబీఐకి అప్పగించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన కంపెనీ మేనేజ్ చేస్తోందన్నారు, ఈ కంపెనీకే మూసీ పనులు కూడా అప్పగిస్తున్నారని ఆరోపించారు. జగిత్యాల నుంచే తమ జైత్రయాత్ర ప్రారంభం కాబోతోందన్న బీఆర్ఎస్ వ్యాఖ్యలకు రఘునందన్ కౌంటర్ ఇచ్చారు. గతంలో జగిత్యాల జైత్రయాత్ర చేసిన నక్సలైట్లు ఆపై మావోయిస్టులుగా మారి ఇప్పుడు కనుమరుగైపోయారని చెప్పారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిందని జలదృశ్యం నుంచి ఆ పార్టీ అదృశ్యం అవుతున్నదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని కేసీఆర్ బిడ్డ స్వయంగా చెప్పిందని కవితని అప్రూవర్ గా మార్చి వాళ్ళను అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. బూతులు బంజేసి... ప్రజల కోసం పని చేయ్యండని పిలుపునిచ్చారు.

అకాల వర్షా లతో రైతులు ఇబ్బందులు:

కేసీఆర్, రేవంత్ పాలన పుణ్యమా అని తెలంగాణలో ఫసల్ బీమా రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంట్‌లో మూడు మండలాల్లో అకాల వర్షాలకు ఒక్క వడ్ల గింజ మిగల లేదన్నారు. చేగుంట, నార్సింగి, మాసాయిపేట మూడు మండలాలలో ఏడు గ్రామాల రైతులు ఏడుస్తున్నారన్నారు. ఆరు వేల ఎకరాలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ..రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదు అంటారు. అటు కేసీఆర్ సర్కారు..ఇటు రేవంత్ సర్కారుతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని చెప్పారు.

చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ

సంగారెడ్డి, ఏప్రిల్ 21 వుదయం:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న భరోసా పథకంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో చేనేత కార్మికులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ పాండు గారి చేతుల మీదుగా జిల్లాలోని 31 మంది చేనేత కార్మికులకు తొలి త్రైమాసికానికి సంబంధించిన రూ.97,500 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు హబీబ్ వెంకట రావు, అభివృద్ధి అధికారి లలిత, సహాయ అభివృద్ధి అధికారి ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే జోగిపేట హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వర్కల అశోక్, కార్యాలయ సిబ్బంది షరీఫ్ తో పాటు జోగిపేట, నారాయణఖేడ్ ప్రాంతాలకు చెందిన చేనేత మరియు అనుబంధ కార్మికులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వర్కల అశోక్ మాట్లాడుతూ, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా గౌరవ మంత్రి దామోదర్ రాజనరసింహ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

సంగారెడ్డి, ఏప్రిల్ 21 వుదయం :

సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు, భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

పాక్సో చట్టం ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు.

సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.

గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు.

ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు మరకత శివాలయ అభివృద్ధికే

ధర్మకర్త వెంకటేశ్వరరావు వీడియో రావు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 21 (వుదయం):

దాతలు, భక్తులు అందించే విరాళాలు పూర్తిగా శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ అభివృద్ధి కోసమే వినియోగిస్తున్నామని ఆలయ ధర్మకర్త వెంకటేశ్వరరావు వీడియో రావు స్పష్టం చేశారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో ఉన్న 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఆలయ నిర్వహణ పారదర్శకంగా సాగుతుందని, భక్తుల నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 రోజుల క్రితం దేవాదాయ శాఖ అధికారులు ఆలయానికి వచ్చి గత ఐదు సంవత్సరాల లెక్కలు చూపాలని నోటీసులు ఇచ్చి వెళ్లారని తెలిపారు. తాము ఆ లెక్కలు సమీకరించేందుకు మూడు నెలల గడువు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఆలయంలో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని, ప్రతి రూపాయికి సంబంధించిన వివరాలు రికార్డుల్లో ఉన్నాయని స్పష్టం చేశారు. 1983లో తాను శంకర్‌పల్లికి వచ్చానని, మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పురాతన ఆలయాన్ని గుర్తించి గ్రామస్తులతో కలిసి 2012లో పునర్నిర్మాణం చేపట్టామని వివరించారు. ఆలయం ప్రాచీన వారసత్వంగా నిలవాలంటే అందరి సహకారం అవసరమని అన్నారు.

2018 నుంచి 2023 వరకు చైర్మన్‌గా సదానందం గౌడ్ ఉన్న సమయంలో ఆలయ ఆదాయం తక్కువగా ఉండటంతో అర్చకులకు, ఆలయంలో పనిచేసే వారికి జీతాలు ఇవ్వడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని ధర్మకర్త వాపోయారు. ముఖ్యంగా 2019లో కోవిడ్ సమయంలో భక్తుల రాక లేకపోవడంతో ఆలయ నిర్వహణ మరింత కష్టమైందని తెలిపారు. అయినప్పటికీ గ్రామస్తులు, కమిటీ సభ్యులు కలిసికట్టుగా చందాలు వేసుకొని ప్రతి పౌర్ణమికి అన్నదానం కొనసాగించామని చెప్పారు. 2024 నుంచి భక్తుల సంఖ్య పెరగడంతో దాతలు ఇచ్చే విరాళాల సహకారంతో ప్రతి ఆదివారం, సోమవారం, పౌర్ణమి రోజున అన్నదానం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. శివరాత్రి, కార్తీక మాసం వంటి ప్రత్యేక సందర్భాల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ సహకారంతో ఎనిమిది వందల గజాల స్థలం తీసుకొని అన్నదాన సత్రం, వసతి గదులను నిర్మించామని తెలిపారు. గదుల ద్వారా వచ్చే రుసుమును కూడా ఆలయ అభివృద్ధికే వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. స్వామివారి అభిషేకానికి టికెట్లు, అన్నదానానికి రసీదులు భక్తులకు అందిస్తున్నామని తెలిపారు. భక్తుల కోరిక మేరకు లడ్డు, పులిహోర కూడా అందిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, కోశాధికారి జనార్దన్, మాజీ చైర్మన్ సదానందం గౌడ్, మాజీ వైస్ చైర్మన్ హన్మంతు, కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, సాగర్, సుధీర్ గౌడ్, లీలావతి, విట్టలయ్య, అనంతయ్య, వెంకటస్వామి, నవీన్, అర్చకులు సాయి శివ ప్రసాద్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్షేమ వారోత్సవాలు

వికారాబాద్ ఏప్రిల్ 21 (వుదయం జిల్లా ప్రతినిధి):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల లో భాగంగా మంగళవారం జిల్లాలోని 83 ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ హాస్టళ్లల్లో సంభందిత అధికారులు ఘనంగా వివిధ సాంస్కృతిక మరియు క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. కాగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంక్షేమ వారోత్సవాలలో భాగంగా జిల్లా పరిధిలోని బంట్వారం మండల పరిధిలోని కే జి బి వి బాలికల వసతి గృహాన్ని సందర్శించి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, నాటికలు, కవితా పఠనం, డ్రాయింగ్ & పెయింటింగ్, వక్తృత్వ పోటీలు, క్విజ్ తదితర పోటీలు నిర్వహించగ అందరు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు అధికారులు బహుమతులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర గౌరవ అతిథులు పాల్గొని విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్య

దౌల్తాబాద్, ఏప్రిల్ 21 (వుదయం):

రైతులు పండించిన వడ్లను సమయానికి కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలంటే వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు చెందిన ఐకేపీ ఏపీఎంలు, సీసీలు, సీఏలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు తడవకుండా కవర్లు, తూకం యంత్రాలు, తాగునీటి సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సుగ్రీవ్, ఏపీఎంలు మహిపాల్, యాదగిరి, వ్యవసాయాధికారులు సాయి కిరణ్, నరేష్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్య ధోరణి ఆందోళనకరం

సమావేశం జరుగుతున్న సమయంలో కొంత మంది అధికారులు సెల్‌ఫోన్లలో నిమగ్నమవడం, మరికొంత మంది నిద్రలోకి జారుకోవడం గమనార్హం. రైతుల సమస్యలపై చర్చించే కీలక సమావేశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తోంది.

ఈసరికి ఇరాన్ ప్రతినిధి వర్గం చర్చలకోసం ఇస్లామాబాద్ లో ఉండాల్సింది. వారు వస్తారోలేదో చూస్తాం రాకపోయినా పర్వాలేదు. చర్చలు విఫలం అయితే వెంటనే సైనిక చర్య ప్రారంభమవుతుంది. లెక్కలేనన్ని బాంబులు పేలుతాయి. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండకూడదని వాషింగ్టన్ డిమాండ్ చేస్తున్నది. ఒప్పందం కుదిరితే అయిల్ ధరలు తగ్గుతాయి. సంభాషణలు ఫలించకపోతే యుద్ధం పెద్దది కావడం ఖాయం. (రెండవ విడత చర్చల కోసం అమెరికా ప్రతినిధులు పాకిస్థాన్ కి వెళ్లినప్పటికీ ఒత్తిళ్ల మధ్య చర్చల్లో పాల్లోలేము అని ప్రకటించి ఇరాన్ ఆగిపోయింది.) ఒప్పందం కుదరకపోతే ఇరాన్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసి తీరుతాం.

- డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

వే'మన' పద్యం

పరగ రాతిగుండు పగులగొట్టను వచ్చు
కొండలన్ని పిండి గొట్టవచ్చు
కఠినచిత్తు మనసు కరిగింపగారాదు
విశ్వదాభిరామ వినురవేమ.



సంపాద కీయం

పశ్చిమాసియాలో ఇంకా అయోమయమే!

అమెరికా ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం బుధవారం తో ముగిసిపోనున్నది.ఇస్లామాబాద్ లో ప్రారంభమవుతాయనుకున్న రెండో విడత చర్చలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఇరాన్ ప్రజల మద్దతుతో టెహ్రాన్ లో ప్రభుత్వాన్ని మార్పించాలనుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పన్నుగడ ఫలించలేదు. అమెరికా, ఇజ్రాయెల్ లు కలిసి నలభై రోజులపాటు ఇరాన్ పై సైనికంగా విరుచుకుపడ్డాయి. అత్యాధునిక ఆయుధాలు ప్రయోగించాయి.ఇరాన్ ఇంధన, సైనిక, అణు మౌలిక సదుపాయాల కేంద్రాలపై ఇష్టం వచ్చినట్టు దాడులు చేశాయి. వీసమెత్తు కవ్వింపు లేకుండా విరుచుకుపడిన ఈ రెండు దేశాలు యుద్ధ రంగంలోనే ఇరాన్ తోకముడిచి తమకు లొంగి పోతుందని, పశ్చిమాసియాలో తమకు ఎదురంటూ ఉండరని అనుకున్నాయి. ఇరాన్ ఆయిల్ నిల్వలన్నీ తన సొంతం అవుతాయని ట్రంప్ ఆశించాడు.అమెరికా ఇజ్రాయెల్ అంచనాలన్నీ తప్పాయి.యుద్ధం వల్ల కలుగుతున్న నష్టకష్టాలను తట్టుకుంటూనే శత్రుదేశాలకు గట్టి సవాలు విసరగలిగింది.

చవగ్గా తయారు చేసిన డ్రోన్లతో ఖరీదయిన అమెరికా ఆయుధ నిల్వలను కొంత మేరకు ఖాళీ చేయించగలిగింది. ఈ నేపథ్యంలో విరామం కోసం కాల్పుల విరమణను ప్రకటించి చర్చల నాటకానికి ట్రంప్ తెర లేపాడు. అణ్వస్త్ర తయారీ కార్యక్రమాన్ని ఇరాన్ తనకు తాను వదులుకునేలా చేయడం లక్ష్యంగా చర్చలు నడిపించడం అందుకు అది ససేమిరా నిరాకరిస్తే భూగోళం మీద లేకుండా దానిని తుడిచిపెడతామని బెదిరించడం, దాని రేవులను దిగ్బంధించి నౌకలను నష్టపరచడం వంటి చర్యలకు అమెరికా పాల్పడుతున్నది. ఇస్లామాబాద్ కు దూతలను పంపిస్తూ యుద్ధం కొద్ది క్షణాల్లో ముగిసిపోనున్నదని ట్రంప్ ప్రకటించాడు. బెదిరింపుల నేపథ్యంలో చర్చలు నిష్ఫలమని బలవంతంగా ఒప్పందం పై సంతకం చేయబోమని ఇరాన్ చెప్పేసింది.నీకే కాదు నాకూ భద్రత అవసరమే, అందులో నేనెందుకు రాజీ పడాలి? అని ఎదురు ప్రశ్నిస్తున్నది. ఇప్పుడు ఏమి జరగనున్నది?మళ్ళీ యుద్ధం, మరింత విధ్వంసం, ఆర్థిక సంక్షోభమేనా?

రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

మహిళలకు దొంగనక్క క్షమాపణలు!!

దేశంలో సరికొత్త నాటక రాజకీయాలు అదీ మరోసారి మహిళల పేరుతో మొదలయ్యాయి.ప్రతిపక్షాల మద్దతు లేకుండా వీగిపోతుందని తెలుసు. వేదగణితం ప్రకారం కూడా మూడింట రెండువంతుల మెజారిటీ పాలక కూటమికి లేదు. అయినా కనీసం మాటమాత్రంగా సంప్రదింపులు జరపని అపర ప్రజాస్వామిక వాదులతో కూడిన ఎన్డిఏ పక్షాల కారణంగా నారీశక్తి ముసుగులో ప్రవేశపెట్టిన రాజ్యాంగసవరణ బిల్లు వీగిపోయింది.నారీ బిల్లు వీగిపోయిందని కొన్ని మీడియా సంస్థలు శీర్షికలు పెట్టాయి. మహిళల రిజర్వేషన్ బిల్లు చట్టమై గజెట్ నోటిఫికేషన్ కూడా విడుదల అయింది. ఓడిపోయింది మోడీ మరియు మద్దతు ఇచ్చిన ఆత్మాహుతి దళానికి చెందిన చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్మోహనరెడ్డి బిల్లు మాత్రమే. కిందపడ్డా నాదే పైచేయి అన్నట్లు జగన్మోహనరెడ్డి మాట్లాడుతున్నారు.బిల్లును ఓడించిన పార్టీలు తాము ఏమి సాధించామో ఆత్మవిమర్శ చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు. మోడీకి మద్దతు ఇచ్చి ప్రతం చెడినా ఫలం దగ్గని ఆ పెద్దమనిషి తానేమి సాధించారో చెప్పాలి. పచ్చి అబద్దాలతో ప్రకటన చేశారు.కేంద్రం ప్రతిపాదించిన 50శాతం పెంపుదలను ఆమోదించి ఉంటే అన్నారు. బిల్లులో అలాంటి పదజాలం ఉందో లేదో కూడా సరిచూసుకోకుండా జనాన్ని, తన గణాలను తప్పుదారి పట్టించారు. బిల్లును ఓడించారంటూ బుడిబుడి రాగాలు తీస్తున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలతో కలసి వైసిపి నాయకులు కూడా సామూహిక రోదన కార్యక్రమాల్లో పాల్గొని ఉంటే జగన్ ప్రతం సంపూర్ణం అయి ఉండేది.దీన్లో కూడా ఎటూ కాకుండా పోయారు.నిడదవోలులో మూడు పార్టీల కూటమి దుకాణం పెడితే దానికి దగ్గరలో అయినా మోడీ ఓదార్పు యాత్రను జగన్ చేపట్టి ఉంటే సార్థకనామధేయుడై ఉండేవారు. దక్షిణాది, కుటుంబనియంత్రణ పాటించిన ఇతర రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అడ్డుకోవటమే ప్రతి పక్షాలు సాధించిన అంశం. ఇది కూడా అర్థంగాక పోతే ఎక్కడైనా చికిత్సకు చేర్చటం మంచిది.

ఎప్పటికెయ్యది అప్పటికా మాటలాడి తప్పించుకోవటం, మెప్పు పొందటంలో దేశంలో చంద్రబాబు నాయుడిని మించిన వారు లేరని చెప్పవచ్చు. ఎదుటివారికి కన్ను కొడుతూ వేరే వారితో సంబంధాలు నెరపటంలో దిట్ట. నిడదవోలు ప్రసంగంలో యుపిఏ పాలనలో మహిళా రిజర్వేషన్ గురించి పట్టించుకోలేదని చెప్పారు, సరే, 2014 నుంచి 2023వరకు తొమ్మిదేండ్లు నరేంద్రమోడీ ఏం చేశారన్న ఒక్క ముక్క నోటి నుంచి రాలేదు.రిజర్వేషన్ల బిల్లు చట్టంగా మారిన తరువాత కూడా గురువారం రాత్రి వరకు నోటిఫికేషన్ జారీ చేయని నిర్వాకం గురించి ప్రశ్నించలేదు. ''నోటిఫికేషన్'' ప్రాధాన్యత ఏమిటో అమరావతి గురించి చూసిన తరువాత చంద్రబాబుకు చెప్పాల్సిన పనిలేదు.తెలుగుదేశం ఉప్పు తిని విశ్వాసంగా ఉన్నవారు అనేక మంది ఉన్నారు. వారిలో జర్నలిస్టు ఆర్కె జగమెరిగిన బ్రాహ్మణుడు. ఏం చేద్దాం బ్రదర్ అని చంద్రబాబు అడిగి ఉంటే ఏ సలహా చెప్పేవారో ఆదివారం నాటి కొత్త పలుకు చూసిన తరువాత అర్థం అవుతుంది.'' కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని స్థితి '' అని రాశారు. చంద్రబాబు నాయుడిని చూసి జగన్మోహనరెడ్డి సానుభూతి చూపాల్సిన దుస్థితి. అవున్లే బాబుకే తెలియకపోతే దేనికైనా మద్దతు అని ప్రకటించిన వైసిపి నేతలను కనీసం ఈ విషయంలో అయినా తండ్రీ కొడుకులు ఓదార్చి ఉండాల్సింది. తనతో సంప్రదించకుండా మోడీ ఏపనీ చేయరనే ధీమాతో ఉన్న చంద్రబాబు ''కేంద్రమంత్రులకు ఫోన్లు చేసి అన్ని రాష్ట్రాలలో 50శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు '' అని ఆర్కె ముక్తాయించారు. ఆ ముక్క అసలు బిల్లులో పెట్టలేదని తన పత్రికలోనే రాసిన విషయం తెలియదని అనుకోవాలా ? చంద్రబాబుకు సైతం తెలియదని రాయటం వెనుక ఉన్న అంతరంగం ఏమిటి ? తెలిసి ఉంటే బాబుగారు జాగ్రత్తపడి ఉండేవారు అని భజన చేయటం కావచ్చు.లేకపోతే మీ మద్దతు తీసుకోవటం తప్ప మీరంటే మోడీకి లెక్కలేదు అని ఇరుకునపెట్టటానికి రాసి ఉండవచ్చు. తెనాలి రామకృష్ణ సినిమాలో తాను నియోగినని ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోవచ్చన్న సంభాషణను గుర్తుకు తెచ్చుకోవాలి. కలానికి, కత్తికి రెండు రకాల పదను, ప్రయోజనం దాగి ఉంటుంది.ఆర్కె ఏ లక్ష్యంతో రాసినప్పటికీ అది ప్రచురితంగాక ముందు మోడీని బలపరిచిన తెలుగుదేశం, జనసేన వీరాభిమానులందరూ చదివిన తరువాత తమ నేత పలుకుబడిని చూసి నీరులేని బావులను చూసుకొని ఉండి ఉండాలి. ఆత్మగౌరవం, అన్న ఎన్టిఆర్ అని జపం చేసే వారందరూ ఆర్కె వ్యాఖ్యానం చదివిన తరువాత కూడా మామూలుగానే భజన కొనసాగిస్తుంటే చంద్రబాబు నాయుడి మాదిరి '' స్థితప్రజ్ఞత '' సంతరించుకొని ఉండాలి.చంద్రబాబు నాయుడు కూడా బ్యూరోక్రాట్ మాదిరి వ్యవహరించారని ప్రవచించిన ఆర్కెకు అంతకు మించిన పెద్ద బ్యూరోక్రాట్ మోడీ గురించి తెలియదనుకోవాలా ? తమను బలపరచటం తప్ప బాబుకు మరోదారి లేదన్నదే మోడీ ధీమా ! గతంలో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ పక్షం మొత్తాన్ని మింగివేసిన మోడీకి ఇప్పుడు తెలుగుదేశం పార్లమెంటరీ పక్షాన్ని స్వాహా చేయటం చిటికెలో పని. చంద్రబాబు అండ్‌కోకు మోడీ ఏం చేసినా బలపరచటం తప్ప మరో మార్గం లేదు. అందుకే అన్నీ తెలిసి రాజ్యాంగసవరణ బిల్లును బలపరచి తన కాళ్లను తానే నరుక్కొనేందుకు కూడా

సిద్ధపడక తప్పలేదు.

భవిష్యత్‌లో కూడా జనాభా ప్రాతిపదికన అది 2011 అయినా 2027 లెక్కల ప్రకారమైనా లోక్‌సభ సీట్లను కేటాయించాలని చూస్తే మరోసారి ఇదే సమస్య పునరావృతం అవుతుంది.కుటుంబనియంత్రణ పథకాన్ని అమలు చేసిన తరువాత 1961 71 జనాభాలెక్కల్లో వెల్లడైన వ్యత్యాసాన్ని గమనించి ఇందిరాగాంధీ ముందు చూపుతో రాజ్యాంగ సవరణద్వారా 25 సంవత్సరాల పాటు లోక్‌సభ సీట్ల పెంపుదలను స్థంభింప చేశారు. ఎందుకంటే హిందీని బలవంతంగా రుద్దేందుకు చేసి మూర్ఖపు చర్యతో అంతకు ముందు తమిళనాట తలెత్తిన నిరసన ఏమిటో ఆమెకు అవగతం అయింది.తరువాత వాజ్‌పాయి కూడా ఇతర పార్టీల మద్దతు మీద ఆధారపడిన కారణంగా ఆ కందిరీగల తుట్టెను కదిపేందుకు సాహసించలేదు. మరోసారి పాతిక సంవత్సరాల స్థంభన విధించారు.తన రూటే సపరేటు (ఇతరుల మార్గంలో నడవను) అన్నట్లుగా మోడీ వ్యవహరించారు.ఇరాన్‌తో వ్యవహారంలో జిగినీ దోస్తు డోనాల్డ్ ట్రంప్ అతితెలివి తీరును చూస్తున్నాం.బిజెపి నేతలు కూడా అదే చేశారు. మహిళల రిజర్వేషన్ బిల్లు చట్టరూపం దాల్చింది.దాన్ని ఎవరూ మార్చలేరు. అయినా సవరణ బిల్లు పేరుతో కొన్ని రాష్ట్రాలకు అన్యాయం, కొన్నింటికి విపరీత లబ్ధికలిగే పద్ధతిలో సంఖ్య పెంచి జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లంకెపెట్టటమే అసలు వివాదానికి కారణమైంది. మహిళల పేరు

చెప్పి భావోద్వేగపూరిత బెదిరింపులకు(ఎమోషనల్ బ్లాక్‌మెయిల్)పూనుకున్నారు. మీరు గనుక మేం చెప్పినట్లు ఆమోదించకపోతే మాకే లాభం అన్నా రంటే• అర్థం ఏమిటి ? మీ గురించి వ్యతిరేకతను రెచ్చగొడతాం అని చెప్పటమే.చిత్తశుద్ధి ఉన్నవారెవరైనా అలాంటి పరిస్థితే వస్తుందనుకుంటే వేరే పదజాలాన్ని ఉపయోగిస్తారు. పెంచిన 50శాతం సీట్లను రాష్ట్రాలకు ఇప్పుడున్న సీట్ల దామాషా ప్రకారం కేటాయిస్తామంటే గుడ్డిలో మెల్లమాదిరి అన్ని పార్టీలూ అంగీకరించి ఉండేవి.

అసలు రాజ్యాంగ సవరణ ప్రతిపాదన లేక ముందు అమిత్‌షా మొదలు బిజెపి గల్లీ లీడరు వరకు అన్ని రాష్ట్రాలకు అలాగే పంచుతామని చెప్పారు. తీరా బిల్లులో ఆ ప్రస్తావనే లేదు.రెండు రోజులు పాటు పార్లమెంటులోపలా వెలుపలా ప్రభుత్వ ప్రతిపాదనతో కొన్ని రాష్ట్రాలకు గలిగే నష్టం, లబ్ధి గురించి వివరంగా చర్చ జరిగింది. అయినప్పటికీ ఎలాంటి మార్పులు, చేర్పులు చేయకుండా సరిగ్గా ఓటింగ్‌కు వెళ్లే ముందు(తొలుత సాయంత్రం నాలుగు అన్నారు, తరువాత ఆరు, మరోసారి ఏడు అన్నారు) అమిత్‌షా ప్రతిపక్షాలను తీవ్రంగా దుయ్యబట్టి మీరు గనుక మా షరతుకు అంగీకరిస్తే 50శాతం చేరుస్తామని అన్నారు. అంతకు ముందు బిజెపి నేతలు ఇరవై నాలుగు గంటలపాటు అలాంటి లీకులు ఇచ్చారు, చివరికి తమ ప్రభుత్వానికి ఆక్సిజన్ అందిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎంపీలకు అదే చెప్పారు.అయినా బిల్లులో ఎలాంటి మార్పులు చేయకుండా నాటకమాడారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు 2023 నుంచి గజెట్ నోటిఫికేషన్ జారీ చేయకుండా గురువారం రాత్రి ప్రకటించారు. స్వంత మిత్రులనే తప్పుదారి పట్టించి మోసం చేసిన బిజెపి మంత్రుల మాటలను ఎవరు నమ్ముతారు.చివరికి అదే జరిగింది.బిల్లు ఓడిపోయింది. అలాంటి పరిణామం జరుగుతుందని ముందే తెలుసుగనుకనే వారు ప్రతిపక్షాల మీద దుమ్మెత్తి పోసే నినాదాలతో కూడిన ప్లకార్డులను సిద్ధం చేసుకొని పార్లమెంటు ప్రాంగణంలో దాచబట్టే వెంటనే నిరసనపేరుతో వీధుల్లో ఊరేగారు. ఇప్పటికైనా నియోజకవర్గాల పునర్విభజన రాష్ట్రాలకు వదలివేసి 543 స్థానాల్లో 33శాతం రిజర్వేషన్ అమలుకు పూనుకోవాలి.2023 చట్టంలో తదుపరి జనాభా లెక్కల తరువాత అమలు అని లంకె పెట్టినందున దాన్ని సవరించేందుకు ఇప్పుడు జరుగుతున్న జనాభాలెక్కల ప్రాతిపదికన పార్లమెంటు సీట్ల సంఖ్యను మార్చకుండా పునర్విభజన చేసేందుకు చట్టసవరణ చేయాలి.అప్పుడు ఎవరికీ ఇబ్బంది ఉండదు. మహిళలూ క్షమించండి అంటూ ప్రకటించిన మోడీ చిత్తశుద్ధికి ఇప్పుడు పరీక్ష ఎదురుకానుంది, వచ్చే పార్లమెంటు ఎన్నికలకు చాలా ముందుగానే జన సంఖ్య ఎక్కడ ఎంత అనేది స్పష్టం అవుతుంది గనుక దానికి అనుగుణంగా లోక్‌సభ, రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు ఎలాంటి ఆటంకం ఉండదు.

ఇక నరేంద్రమోడీ క్షమాపణల చిత్తశుద్ధి బండారం గురించి చెప్పుకోకపోతే సంపూర్ణం కాదు. ఏడాది పాటు ఢిల్లీ శివార్లలో సాగిన రైతాంగ పోరాటానికి తలొగ్గిన నరేంద్రమోడీ మూడు సాగు చట్టాలను వెనక్కు తీసుకొని క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.ఆ ఉద్యమం ముందుకు తెచ్చిన అంశాలలో ఒకటి కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు ఆ డిమాండ్‌ను ముందుకు తెచ్చినప్పటికీ తాను ప్రధాని పదవి స్వీకరించిన తరువాత మిగతా వాగ్దానాల మాదిరే దాన్ని కూడా విస్మరించారు.అయితే రైతుల ఆందోళనను చల్లార్చేందుకు మద్దతుధరల చట్టబద్ధత పరిశీలన పేరుతో 2021నవంబరు 19న ఒక కమిటీని ప్రకటించారు.దానికి 2022 జూలై 22న సభ్యులను ఎంపిక చేశారు.త్వరలో నాలుగో వార్షికోత్సవం జరుపుకోనుంది.అసలా కమిటీ ఏమి చేస్తున్నదో, సమావేశాల పేరుతో కాలక్షేపం, టివి, డిపేలు తీసుకుంటున్నది తప్ప చేసిందేమీ లేదు. జరిగిన ప్రతి సమావేశమూ అసంపూర్ణమే, 35 ఉపసంఘాల సమావేశాలు జరిగాయి.చివరి సమావేశం చాలా కాలం తరువాత ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగింది. కమిటీలో ఉన్న అధికారగణ సభ్యులు మార్కెట్ కమిటీల వెలుపల జరిగే లావాదేవీలలో కనీస మద్దతు ధరలను అమలు జరపటానికి విముఖత చూపటంతో ఇతర కమిటీ సభ్యులు తీవ్రంగా విభేధించినట్లు నిర్ధారణగాని వార్తలు. కనీస మద్దతు ధర ఎక్కడైనా రైతులకు దక్కాల్సిందేనని ఐదుగురు సభ్యులు కమిటీ చైర్మన్ మీద వత్తిడి తెచ్చినప్పటికీ ఎలాంటి నిర్ణయమూ జరగలేదు. నివేదిక ఇవ్వాలని మోడీ సర్కార్ అడగలేదు, అసలా కమిటీకి ఒక నిర్దిష్ట గడువును కూడా నిర్ణయించలేదు.రైతుల్లో మహిళలు కూడా ఉన్న సంగతి తెలిసిందే.రిజర్వేషన్లు, కనీస మద్దతు ధరలకు పోటీ పెట్టాల్సిన అవసరం లేదు. చట్టసభల్లో రిజర్వేషన్లతో వారి ప్రాతినిధ్యం పెరుగుతుంది తప్ప ఆర్థికంగా ఒరిగేదేమీ లేదు. అదే పంటల కనీస మద్దతు ధరలకు హామీ ఇస్తే కోట్లాది మంది మహిళా రైతుల జీవితాలు కాస్త మెరుగుపడతాయి.ఈ విషయంలో చిత్తశుద్ధిలేని మోడీ సర్కార్ ఇప్పుడు చట్టసభల రిజర్వేషన్లను ఎలా అమలు జరుపుతుందో చూడాల్సి ఉంది.

ఎం. కోటేశ్వరరావు
8331013288

గ్రామాల్లో శివాజీ విగ్రహాలు

తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన శివాజీ మహారాజు విగ్రహాలు ఇటీవల అత్యధిక సంఖ్యలో వెలుస్తున్న దృశ్యం కేవలం ఒక సాంస్కృతిక ఉద్యమం కాదు. అది ఒక లోతైన రాజకీయసామాజిక మార్పిడి - హిందూ ధర్మ సమాజ రక్షణ అనే నేపథ్యంలో దేశభక్తిని తన లక్ష్యంగా చూపించి, వాస్తవంలో హిందూ కాషాయీకరణను గ్రామ స్థాయిలో నాటుతున్న వ్యూహాత్మక ప్రయత్నం. గతంలో స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల విగ్రహాలు ఏకైక గ్రామీణ చిహ్నాలుగా ఉండేవి. ఇప్పుడు ఆ స్థానాన్ని శివాజీ ఆక్రమిస్తున్నారు. ఈ మార్పు లోతును అర్థం చేసుకోవాలంటే, దాని వెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు, బీజేపీ రాజకీయ లాభాలు, సినిమా సాధనం వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించాలి.

గత కాలంలో గ్రామాల్లో భగత్ సింగ్, జవహర్‌లాల్ నెహ్రూ, డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరా గాంధీ, స్వామి వివేకానందల విగ్రహాలు మాత్రమే ప్రతిష్ఠితమవుతుండేవి. ఇవి భారత స్వాతంత్ర్య పోరాటం, సమాజ సంస్కరణ, లౌకికత్వం, ఐక్యత వంటి విలువలను ప్రతిబింబించేవి. ఈ విగ్రహాలు ఏ ఒక్క మతం లేదా సంప్రదాయానికి పరిమితం కాకుండా, మొత్తం జాతిని ఒక్కటి చేసే చిహ్నాలుగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని శివాజీ విగ్రహాలు ఆక్రమించడం యాదృచ్ఛికం కాదు. ఇది ఆర్ఎస్ఎస్ సంస్థలు గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న చురుకైన కార్యక్రమాలు, హిందూ ధార్మిక మహాసభలతో ముడిపడి ఉంది. ప్రతి గ్రామంలో అట్టహాసంగా వేడుకలు, ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ఈ విగ్రహాలను కేవలం చారిత్రక వ్యక్తి కాకుండా, "హిందూ సమాజ రక్షకుడు"గా స్థాపించడం జరుగుతోంది.

ఈ ప్రక్రియకు ఇటీవలి కాలంలో ఒక బలమైన సాంస్కృతిక ఆయుధం లభించింది - 'చావా' చిత్రం. గత ఏడాది విడుదలైన ఈ సినిమా శివాజీ తనయుడు శంభాజీ మహారాజు వీరత్వం, ధైర్యం, హిందూ సమాజ రక్షణను కేంద్రంగా చిత్రీకరించి భారతీయ ప్రజల మనసుల్లో గాఢంగా నాటుకుపోయింది. కానీ ఇది ఒక్కటే కాదు. 'కాశ్మీర్ ఫైల్స్' (2022), 'ది కేరళ స్టోరీ' (2023) వంటి చిత్రాలు కూడా ఇదే వ్యూహంలో భాగమయ్యాయి. కాశ్మీర్ ఫైల్స్ కాశ్మీరీ పండిట్ల బాధలను గ్రాఫిక్‌గా చూపి ముస్లింలను సాధారణీకరించి హింసాత్మకులు, ద్రోహులుగా చిత్రీకరించింది. కేరళ స్టోరీ 'లవ్ జిహాద్' అనే వివాదాస్పద థీరీని ఆధారం చేసుకొని ముస్లిం యువకులను హిందూక్రిస్టియన్ అమ్మాయిలను ఆకర్షించి ఉగ్రవాదంలోకి నెట్టేవారిగా చూపి సామాజిక ధ్రువీకరణను రెచ్చగొట్టింది. ఈ చిత్రాలన్నింటినీ భారతీయ జనతా పార్టీ సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. సినిమా ద్వారా సృష్టించిన భావోద్వేగాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం బీజేపీ వ్యూహంలో కొత్త కాదు. కానీ ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఈ చిత్రాలు దేశభక్తిని కాకుండా, హిందూ ధర్మ రక్షణను ప్రధాన థీమ్‌గా ఎత్తి చూపి బీజేపీఆర్ఎస్ఎస్ కలయిక ద్వారా జరుగుతున్న "కాషాయీకరణ" ప్రక్రియకు బలం చేకూరుస్తున్నాయి.

ఈ వ్యూహం లోతైన అర్థం ఏమిటి? ఇది రాజకీయ లబ్ధి కోసం చేసే లెక్కలు. గ్రామ స్థాయిలో హిందూ ఐక్యతను సృష్టించడం ద్వారా బీజేపీ తన ఓటు బ్యాంకును విస్తరించుకోవాలని చూస్తోంది. దేశభక్తి అనే ఉదాత్తమైన భావనను హిందూ ధర్మ సంరక్షణతో ముడిపెట్టడం ద్వారా, మతపరమైన ధ్రువీకరణను ప్రోత్సహిస్తుంది. ఇది భారతదేశం యొక్క లౌకిక స్వభావాన్ని, సమగ్ర జాతీయతను క్రమంగా కుంచించుతుంది. గతంలో జాతీయ నాయకుల విగ్రహాలు స్వాతంత్ర్య సమరం, సామాజిక న్యాయం, మతనిరపేక్షత వంటి విలువలను ప్రతిబింబించాయి. వాటిని భర్తీ చేస్తున్న శివాజీ విగ్రహాలు మాత్రం ఒక నిర్దిష్ట చారిత్రక సందర్భంలోని మరాఠా యోధుడిని, మొఘల్ సామ్రాజ్యంతో (అంటే ముస్లిం పాలనతో) జరిగిన సంఘర్షణను హిందూముస్లిం ధృష్టికోణంలో చూపించడం ద్వారా సమాజంలో ఇప్పటికే ఉన్న విభేదాలను మరింత లోతుగా చేస్తాయి.

ఆర్ఎస్ఎస్ దీర్ఘకాలిక సాంస్కృతిక ప్రాజెక్ట్ ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామాల్లో ధార్మిక మహాసభలు, కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా హిందూ సమాజాన్ని ఒక రాజకీయ బ్లాక్‌గా మార్చడం జరుగుతోంది. బీజేపీ దీన్ని ఎన్నికల లాభంగా మార్చుకోవడం సహజం. కానీ ఈ ప్రక్రియ దేశం మొత్తం సామాజిక సామరస్యానికి, లౌకిక రాజ్యాంగ విలువలకు ఎంత పెద్ద సవాలుగా మారుతుందో గుర్తించాలి. జాతీయ నాయకుల విగ్రహాలు ఏకత్వాన్ని నిర్మించాయి. శివాజీ విగ్రహాలు మాత్రం ఒక నిర్దిష్ట ధార్మిక గుర్తింపును బలపరుస్తాయి. ఇది భారతదేశం యొక్క వైవిధ్యభరితమైన సమాజాన్ని ఒక ఏకపక్ష హిందూ దృక్పథంతో చూడడానికి దారి తీస్తుంది.

ఈ నేపథ్యంలో ఒక విషయం స్పష్టం - దేశభక్తి నిజమైనది కావాలంటే అది అన్ని వర్గాలను, అన్ని మతాలను కలుపుకొని ఉండాలి. హిందూ కాషాయీకరణ ద్వారా రాజకీయ లాభాలు పొందడం స్వల్పకాలిక విజయం కావచ్చు, కానీ దీర్ఘకాలికంగా దేశ ఐక్యత, సామాజిక స్థిరత్వానికి హాని చేస్తుంది. గ్రామాల్లో శివాజీ విగ్రహాలు ఎంత భారీగా వెలుస్తున్నాయో, అంతగా మనం ఆలోచించాలి - ఇది నిజంగా దేశాన్ని బలపరుస్తుందా, లేక ఒక నిర్దిష్ట రాజకీయ ఎజెండాను గ్రామ స్థాయి నుంచి బలపరుస్తుందా? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడం భారతీయ ప్రజాస్వామ్యం యొక్క భవిష్యత్తుకు కీలకం.

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్)

జాతీయం-అంతర్జాతీయం

ప్రధాని మోడీపై ఈసీకి 700 మంది కంప్లయింట్..!

హైదరాబాద్ వుదయం డెస్క్

పార్లమెంట్ లో మహిళా కోటా బిల్లు వీగిపోయిన తర్వాత ప్రధాని మోడీ జాతి నుద్దేశించిన చేసిన ప్రసంగం వివాదాస్పదంగా మారింది. ప్రధాని ప్రసంగం ఎన్నికల నియమావళిని ఉల్లఘించడమే అని 700 మంది కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లో ఉండగా..

అధికారిక మీడియాలో ప్రధాని మోడీ ప్రసంగించడం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుంది.. చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిందని ఆరోపిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ 700 మందికి పైగా పౌరులు ఈసీకి లెటర్ రాశారు. ఏప్రిల్ 23న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లలో ఎన్నికలు జరగనున్నాయి.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు అమలులో ఉండగా దూరదర్శన్, సంసద్ టీవీ, ఆల్ ఇండియా రేడియో వంటి అధికారిక మీడియాలో మోడీ ప్రసంగం చేయడం ఎనికల ప్రచారం కిందకే వస్తుందని తమ ఫిర్యాదులో ఈసీకి తెలిపారు.

తమ దౌత్య ప్రతినిధి బృందం పాక్‌కు వెళ్లలేదు: ఇరాన్

హైదరాబాద్: వుదయం డెస్క్

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే మొదటి దఫా చర్చల్లో భాగంగా యూఎస్ ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ బృందం, ఇరాన్ ప్రతినిధుల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. గంటలకు పైగా సాగిన చర్చల్లో అంతిమ ఫలితం తెలలేదు.

ఇరువురి డిమాండ్లలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శాంతి చర్చలు విఫలమైయ్యాయి. చర్చల విఫలానికి కారణం మిరంటే మీరు అని రెండు దేశాలు దుమ్మెత్తి పొసుకున్నాయి. తాజాగా ఇరాన్‌యూఎస్‌ల మధ్య రెండు విడత చర్చలపై సందిగ్ధత నెలకొంది. చర్చల కోసం తమ ప్రతినిధులెవ్వరు ఇస్లామాబాద్‌కు వెళ్లలేదని ఇరాన్ పేర్కొంది. ఈ అంశంపై ఎలాంటి వార్తలు వచ్చినా అవి అవాస్తమని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. ''ఇప్పటివరకు ఏ ఇరాన్ దౌత్య ప్రతినిధి బృందంఅది ప్రాథమిక బృందమైనా, ద్వితీయ బృందమైనా, లేదా తొలి మిషన్ అయినా, తదుపరి మిషన్ అయినాపాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్లలేదు. ఎక్స్ వేదికగా పేర్కొందిగత వారం పాక్ వేదికగా జరిగిన మొదటి విడత శాంతి చర్చలు విఫలమైయ్యాయి. యుద్ధ నష్టానికి పరిహారంగా హర్మూజ్ గుండా నౌకల రాకపోకలపై టోల్ ఫీజు వసూలు చేస్తామని.

ఇరాన్ పట్టుబట్టింది. ఆ డబ్బుతో ఇరాన్ పునర్ నిర్మాణానికి వినియోగిస్తామని ఇరాన్ పేర్కొంది. అంతేకాకుండా లెబనాన్ కూడా కాల్పుల విరమణ ఒప్పందంలోకి వస్తోందని, భవిష్యత్‌లో ఇజ్రాయిల్అమెరికా పశ్చిమాసియాపై దండెత్తకుండా తగిన హామీ ఇవ్వాలని పేర్కొంది. కానీ అందుకు ట్రంప్ ససేమీరా అంటూ.. ఇరాన్ సహజ వనరులపై కన్నెశాడు.

ఆ దేశంలో నిల్వ ఉన్నా యురేనియం సంపదను అమెరికా స్వాధీనం చేసుకుంటుందని మొండిపట్టారు.

ఓవైపు చర్చలంటూనే ఇరాన్ ఓడరేవులపై దాడులకు తెగబడింది అమెరికా. యూఎస్‌ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలను ఖండిస్తూ ఇరాన్ చర్చలకు దూరంగా ఉంటుంది.

దళితులకు 15 రోజుల్లో అధికారిక క్షమాపణలు

ఖాట్మండు వుదయం డెస్క్

: నేపాల్ కొత్త ప్రభుత్వం, ప్రధానమంత్రి బాలేంద్ర షా 100పాయింట్ల సంస్కరణల ఎజెండాలో భాగంగా, దళితులకు చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలకు 15 రోజులలోపు ''అధికారిక ప్రభుత్వ క్షమాపణ'' జారీ చేస్తుందని ప్రకటించింది. తరతరాలుగా కొనసాగుతున్న కుల ఆధారిత వివక్ష, బహిష్కరణ, అవకాశాల నిరాకరణకు ఇది ఒక చారిత్రాత్మక అంగీకారమని పలువురు అభివర్ణించారు. అయితే ఈ క్షమాపణతో పాటు సామాజిక న్యాయం, సమ్మిళిత పునరుద్ధరణ, చారిత్రక సయోధ్యకు సంబంధించిన చర్యలు కూడా చేపట్టాలని పలువురు కోరుతున్నారు. నేపాల్ ప్రభుత్వం విడుదల చేసిన సంస్కరణల నివేదికలో ''ప్రభుత్వ, సమాజం , విధాన నిర్మాణాల ద్వారా దళితులు, చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలపై జరిగిన అన్యాయం, వివక్ష, అవకాశాల నిరాకరణను మేము అధికారికంగా అంగీకరిస్తాము, సామాజిక న్యాయం, సమ్మిళిత పునరుద్ధరణ, చారిత్రక సయోధ్యకు పునాదిని సిద్ధం చేస్తాము.'' అని పేర్కొంది. నేపాల్ జనాభాలో దళితులు సుమారు 1314 శాతం ఉన్నారు, అయితే రాజ్యాంగ హక్కులు ,కుల వివక్షత , అంటరానితనానికి వ్యతిరేకంగా చట్టాలు ఉన్నప్పటికీ, వారు అనేక అవమానాలను, బహిష్కరణలను ఎదుర్కొంటున్నారు. దాదాపు 42 శాతం దళితులు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని, అక్షరాస్యత జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, కీలక సంస్థలలో ప్రాతినిధ్యం అసమానంగా తక్కువగా ఉందని ప్రభుత్వం తెలిపింది.

బైతాడిలోని దళిత సొసైటీ డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు సరస్వతి నేపాలీ, తాను చిన్నతనంలో దళిత్ కావడంతో తన సహవిద్యార్థులతో ఒకే కుండ నుండి నీరు తాగడానికి అనుమతించలేదని, నీటి కోసం ఇంటికి నడవాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు.

చర్చలపై అనిశ్చితి నో అన్న ఇరాన్

అమెరికా వుదయం డెస్క్:

ఆధీనంలో ఇరాన్ కార్గో నౌక మండిపడ్డ టెహ్రాన్ ప్రతీకార దాడులు తప్పవని హెచ్చరిక ఇరాన్‌లో ఇప్పటివరకు 3375 మంది మృతిఇస్లామాబాద్‌కు అమెరికా ప్రతినిధి బృందొం భగ్గుమన్న చమురు ధరలు

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించిన అమెరికా నౌకాదళం తమ దేశానికి చెందిన ఓ కార్గో నౌకపై కాల్పులు జరిపి దానిని స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ మండిపడింది. ప్రతీకార దాడులు చేస్తామని హెచ్చరించింది. నౌకలోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉన్నారని రూఢ చేసుకున్న తర్వాత దాడులకు దిగుతామని తెలిపింది. ఇరాన్ నౌకను అమెరికా స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో పాకిస్తాన్‌లో ఆ రెండు దేశాల మధ్య జరగాల్సిన రెండో విడత చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సీనియర్ అధికారులతో కూడిన బృందం చర్చల నిమిత్తం ఇస్లామాబాద్ చేరుకుంది. అయితే చర్చలకు హాజరయ్యే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం రేపటితో ముగుస్తున్న తరుణంలో చోటుచేసుకున్న తాజా పరిణామాలు పశ్చిమాసియాలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అమెరికా దురాక్రమణపై స్పందిస్తాం : ఐఆర్‌జీసీగల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో తన నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ భగ్గుమంది. అమెరికా దళాలపై 'అవసరమైన చర్యలు' తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా దళాల దురాక్రమణపై నిర్ణయాత్మ కంగా స్పందించేం దుకు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సిద్ధంగా ఉన్నదని తస్నీమ్ వార్తా సంస్థ తెలియజేసింది. నౌకలో సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఉండడంతో ఇరాన్ ఆచితూచి అడుగులు వేస్తోంది. వారు సురక్షితంగా ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత ఉగ్రవాద అమెరికా సైన్యంపై ఐఆర్‌జీసీ అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆ వార్తా సంస్థ తెలిపింది. ఇలాంటి పరిస్థితులలో రెండో విడత చర్చలకు అవకాశమే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. ఇరాన్ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో గడువులు, అల్టిమేటంలు విధించడంపై తమకు నమ్మకం లేదని ఆయన చెప్పారు. మరోవైపు...చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్నప్పటికీ పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నీవే...కాదు నీవేకాల్పుల విరమణ ఒప్పందం గడువు రేపటితో ముగుస్తున్న నేపథ్యంలో దాని ఉల్లంఘనలపై ఇరాన్, అమెరికా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. 'హోర్ముజ్‌పై బుల్లెట్ దాడి చేయాలని ఇరాన్ నిర్ణయించుకుంది. ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తోంది. మేము న్యాయబద్ధమైన, సహేతుకమైన ఒప్పందాన్ని ప్రతిపాదించాం. వారు దానిని అంగీకరిస్తారనే నమ్మకం ఉంది. అలా జరగని పక్షంలో ఇరాన్‌లో ప్రతి విద్యుత్ ప్లాంటును, ప్రతి బ్రిడ్జిని పేల్చివేస్తాం' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆరోపణలు చేశారు. ట్రంప్ ప్రకటనలో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి... కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించింది. రెండోది...పెద్ద ఎత్తున సైనిక చర్యకు అమెరికా సిద్ధంగా ఉంది. కాగా ట్రంప్ ప్రకటనపై ఇరాన్ దీటుగా స్పందించింది. ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై ఓ ప్రకటన చేస్తూ ఇరాన్ ఓడరేవుల దిగ్బంధమే కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు ఉదాహరణ అని తెలిపారు. అమెరికా చర్య చట్టవిరుద్ధమని, అది ఐరాస ఛార్టర్‌కు వ్యతిరేకంగా ఉన్నదని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితి చేయి దాటిపోతున్న తరుణంలో ఈ సందేశాలు వెలువడ్డాయి. హోర్ముజ్‌లో నౌకలను అమెరికా దిగ్బంధించినందునే జలసంధిని మూసేశామని ఇరాన్ తెలిపింది. అమెరికా, ఇరాన్ మధ్య ఇస్లామాబాద్‌లో 21 గంటల పాటు జరిగిన సుదీర్ఘ సంప్రదింపులలో కేవలం పరిమిత అవగాహన మాత్రమే సాధ్యపడింది. ఇరాన్ అనేక రాయితీలు కోరడం, అమెరికా పలు డిమాండ్లను ముందుకు తేవడంతో చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఇరాన్‌పై మరింత ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా హోర్ముజ్ దిగ్బంధనం ఎత్తుగడ పన్నింది. అయితే అది ఫలించకపోగా ప్రతికూల పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓడరేవుల దిగ్బంధం కొనసాగినంత కాలం పాకిస్తాన్‌కు ప్రతినిధి బృందాన్ని పంపేదే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. 'హోర్ముజ్‌ను తెరిస్తే..ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం కొనసాగితే మేము తప్ప అన్ని దేశాలు వ్యాపారం చేసుకుంటాయి'.

అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనపై మండిపడిన ఇరాన్ చర్చల బృందం సభ్యుడు, రాజకీయ విశ్లేషకుడు మహమ్మద్ మరాండీ ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు. 'ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. యూఏఈ, రైన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్‌లను వెంటనే విడిచిపొండి. ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగి అన్నింటినీ ధ్వంసం చేస్తుంది' అని తెలిపారు.ఇరాన్ నౌకపై అనేక రౌండ్ల కాల్పులు... స్వాధీనంగల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం ఆదేశాలను ఇరాన్ నౌక ఉల్లంఘించిందని, అందుకే తమ దళాలు దానిపై కాల్పులు జరిపి ఇంజిన్ గదికి నష్టం కలిగించాయని, ఆ తర్వాత మెరైన్లు నౌకను స్వాధీనం చేసుకున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. హోర్ముజ్ జలసంధి సమీపంలో ఈ ఘటన జరిగింది.

కాగా ఇరాన్ పతాకంతో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను దాటేందుకు ప్రయత్నించిన నౌకకు చెందిన ఇంజిన్ గదిపై అనేక రౌండ్లు కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది.భగ్గుమంటున్న చమురు ధరలుహోర్ముజ్ జలసంధిని ఇరాన్ తిరిగి మూసివేయడంతో అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ఏడు శాతం పెరిగి 96.88 డాలర్లకు చేరింది. ఇరాన్ కార్గో నౌకను అమెరికా స్వాధీనం చేసుకున్న తర్వాత శాంతి ఒప్పందానికి తలుపులు దాదాపుగా మూసుకుపోయిన నేపథ్యంలో సోమవారం చమురు ధరలు మరింతగా పెరిగాయి..

శుక్రవారం నుంచి చమురు ధరలు పెరుగుతూనే ఉండడం గమనార్హం. హోర్ముజ్‌ను తెరుస్తున్నామంటూ ఇరాన్ చేసిన ప్రకటనతో దిగివచ్చిన చమురు ధరలు ఇప్పుడు మళ్లీ పెరుగుతున్నాయి. హోర్ముజ్‌పై నియంత్రణను వదులుకోం :ఇరాన్‌హోర్ముజ్ జలసంధిపై నియంత్రణను వదులుకునే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అది తమ నుంచి విడదీయరాని హక్కు అని ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ ఇబ్రహీం అజిజి చెప్పారు. హోర్ముజ్‌లో నౌకల ప్రయాణంపై ఇరాన్ నిర్ణయం తీసుకుంటుం దని, వాటి రవాణాకు అనుమతులు కూడా ఇస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని చట్టంలో పొందుపరుస్తామని పార్లమెంట్ సభ్యుడు కూడా అయిన అజిజి అన్నారు. జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీకి కూడా ఆయన నేతృత్వం వహిస్తున్నారు. అమెరికాతో జరుగుతున్న యుద్ధం ఇరాన్‌కు అత్యంత వ్యూహాత్మక జలసంధిని ఓ కొత్త ఆయుధంగా అందించిందని ఆయన చెప్పారు. శత్రువును ఎదుర్కోవడానికి అది ఓ ఆస్తిగా మారిందని తెలిపారు.అమెరికా యుద్ధ నౌకల్లో సైనికుల ఆకలి కేకలుప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యంగా చెప్పుకునే అమెరికా.. ప్రస్తుతం తన సైనికులకు కడుపునిండా తిండి పెట్టలేని పరిస్థితుల్లో చిక్కుకుందని వార్తలు వెలువడుతున్నాయి. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్, హిందూ మహాసముద్రంలో మోహరించిన యూఎస్ఎస్ అబ్రహం లింకన్, యూఎస్ఎస్ ట్రిపోలీ వంటి భారీ యుద్ధనౌకల్లో ఆహార సంక్షోభం తలెత్తిందని,

సరిపడా ఆహారం అందక వేలాది మంది సైనికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. ఈ నౌకల్లోని సైనికులకు అరకొరగా భోజనం అందుతోందని, ట్రేలు దాదాపు ఖాళీగా ఉంటున్నాయని నివేదికలు వస్తున్నాయి. తాజా పండ్లు, కూరగాయల సరఫరా నిలిచిపోవడంతో, కేవలం ఉడికించిన క్యారెట్లు, ప్రాసెస్ చేసిన మాంసంతోనే వారు సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

ఈ దుస్థితికి సంబంధించిన ఫోటోలు బయటకు రావడంతో సైనికుల వ్యక్తం చేస్తున్నారు. సోషల్ డియా వేదికగా తమ ఆవేదనను వెళ్లగక్కుతూ ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

డిలిమిటేషన్‌పై బీజేపీ కుట్రలు అడ్డుకున్నాం: మల్లిఖార్జున ఖర్గే

హైదరాబాద్: వుదయం డెస్క్

డిలిమిటేషన్ తో కలిపి మహిళ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో బీజేపీ ప్రవేశ పెట్టిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నేటి ముగియనుంది. ఈక్రమంలో పార్టీ తరుపున వెలిచారి నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఖర్గే మాట్లాడుతూ.. సదురు బిల్లుపై చర్చించడానికి ఆల్ పార్టీ మీటింగ్‌ను కూడా బీజేపీ తిరస్కరించిందని ఆయన విమర్శించారు. డిలిమిటేషన్ తో పాటు చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును పెట్టి రాజ్యాంగానికి చేటు చేయాలని ప్రమాదకర ఆటలు ఆడుతుందని ఆయన మండిపడ్డారు. జనాభాను విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించడమే దీని అర్థం. ప్రతిపక్షం ఐక్యంగా నిలవగా, ఢిల్లీలోని కాంగ్రెస్ ముందుండి నడిపించిందన్నారు. అలాగే, ఈ బిల్లును ఓడించడానికి డీఎంకే, టీఎంసీ, ఎస్పీ అన్నీ భుజం భుజం కలిపి నిలబడ్డాయని తెలియజేశారు. ఇది ప్రజా వ్యతిరేకమని, దక్షిణాది వ్యతిరేకమని ఆయన అన్నారు.

ఉచితాలపై పిల్‌పై స్పందించిన సుప్రీం

హైదరాబాద్: వుదయం డెస్క్

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రకటించే ఉచిత హామీలపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) పై సుప్రీంకోర్టు స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ), కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో దీనిని జత చేస్తున్నట్లు కోర్టు పేర్కొంది.ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతుందని, ఇది రాష్ట్రాల అప్పులను పెంచి భవిష్యత్తు తరాలపై పెను భారం వేస్తుందని పిటిషనర్ వాదించారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఇచ్చే హామీల వల్ల ప్రభుత్వానికి ఎంత ఖర్చవుతుంది? ఆ నిధులను ఎక్కడి నుంచి సేకరిస్తారు? అనే విషయాలను స్పష్టం చేస్తూ 'ఆర్థిక ప్రభావ ప్రకటన') సమర్పించాలని కోరారునిబంధనలు ఉల్లంఘించే లేదా ఆర్థికంగా సాధ్యం కాని హామీలు ఇచ్చే పార్టీలపై గుర్తింపు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఎన్నికల ప్రజాస్వామ్యంలో సంక్షేమ పథకాలకు, అనవసరమైన ఉచితాలకు మధ్య ఉన్న సన్నని గీతను ఈ విచారణ తేల్చనుంది. ప్రభుత్వాల ఆర్థిక క్రమశిక్షణను కాపాడటమే లక్ష్యంగా ఈ పిటిషన్ దాఖలైంది. కోర్టు విచారణ అనంతరం కేంద్రం , ఎన్నికల సంఘం ఇచ్చే వివరణలు భారత ఎన్నికల వ్యవస్థలో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉంది.

ఒక యుద్ధం.. ముప్పేట భారం!

ఇరాన్ యుద్ధం.. వుదయం డెస్క్

అమెరికాపై ముప్పేట భారం మోపేలా కనిపిస్తోంది. ఈ యుద్ధం కారణంగా జరిగిన నష్టాన్ని భరించాలని ఆ దేశంపై ఒత్తిడి వస్తోంది. ఇప్పటికే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) బెయిలవుట్ ప్యాకేజీ డిమాండు చేయగా గల్ఫ్ దేశాలు ఆ బాటలోనే పయనించేందుకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు తమ దేశంలో జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండు చేస్తోంది. ఇక యుద్ధం నుంచి నిష్క్రమణ మార్గం మరింత వ్యయంతో కూడుకున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే యుద్ధం కోసం భారీగా ఖర్చు పెట్టిన అమెరికా.. ఈ డిమాండ్లతో ఇబ్బంది పడాల్సి వస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. యుద్ధానికి సాయం చేయాల్సిందిగా గల్ఫ్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో అవే తిరిగి సాయం కోరడం సంచలన విషయమే. సాయం కోరిన యూఏఈ ఈ యుద్ధంవల్ల గల్ఫ్ దేశాల్లో ఒకటైన యూఏఈ తీవ్రంగా నష్టపోయింది. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణుల వల్ల దుబాయ్‌లోని ప్రఖ్యాత కట్టడాలతో పాటు, కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రోజూ మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసే 'ఫజైరా ఆయిల్ టెర్మినల్' ధ్వంసమైంది. అంతేకాకుండా అమెజాన్ డేటా సెంటర్లపై దాడులు జరగడంతో బ్యాంకింగ్ సేవలు, క్లౌడ్ కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. ఈ నష్టాలతోపాటు యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో అనిశ్చితి నెలకొనడంతో పునర్నిర్మాణానికి సాయం చేయాల్సిందిగా అమెరికాతో యూఏఈ చర్చలు ప్రారంభించింది.

యూఏఈ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఖలీద్ మహమ్మద్ బలామా.. అమెరికా ఫెడరల్ రిజర్వుతో 'కరెన్సీ స్వాప్' ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నారు. అంటే అమెరికా.. డాలర్లలో రుణం ఇస్తే యూఏఈ తన సొంత కరెన్సీ దిర్హమ్‌లలో తిరిగి చెల్లిస్తుంది. ఇదే సమయంలో, చమురు లావాదేవీల కోసం డాలర్లకు బదులుగా చైనా కరెన్సీ 'యువాన్'వైపు మళ్లుతామని యూఏఈ సంకేతాలిచ్చింది. ఇది అమెరికాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇదే జరిగితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ తన ప్రాముఖ్యతను కోల్పోయే ప్రమాదం ఉంది. భారీగా అవసరంయుద్ధం ముగిశాక పౌర

భవనాలను, ఇంధన వసతులను పునర్నిర్మించాలంటే భారీగా వ్యయం చేయాల్సి ఉంటుంది.సౌదీ అరేబియా 60 బిలియన్ డాలర్లను ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందులో చమురు మౌలిక వసతులను పునరుద్ధరించడానికే 50 బిలియన్ డాలర్లను వ్యయం చేయాలి. ఇరాన్ డిమాండ్అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి గల్ఫ్ దేశాలైన యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఖతార్, జోర్డాన్ యుద్ధంలో పాల్గొన్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. దీనికి పరిహారంగా 270 బిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండు చేస్తోంది. ఇది హర్మూజ్‌లో వసూలు చేసే టోల్‌కు అదనం.

చర్చలకు 'యురేనియం' అడ్డంకి

ఇరాన్ వుదయం డెస్క్

అమెరికా మధ్య మరో దఫా చర్చలు ఇప్పటిలో కాకపోవచ్చు. చర్చల్లో అమెరికా, ఇరాన్ మధ్య పురోగతి లభిస్తేనే కానీ ప్రస్తుత ప్రపంచ సంక్షోభం సమసిపోదు. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతుండడంతో రెండో దఫా చర్చలపై ఇప్పటివరకు తామెలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘేయి సోమవారం స్పష్టం చేయడం ఈ సందర్భంగా ప్రస్తావించడం ముఖ్య అవసరం. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ఇజ్రాయెల్ అమెరికా కూటమి యుద్ధం ప్రారంభించడం వల్ల ఎలాంటి విపత్కర పరిణామాలు ఎదురవుతున్నాయో అమెరికా, ఇజ్రాయెల్‌తోపాటు ప్రపంచ దేశాలన్నీ అనుభవిస్తున్నాయి. హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో అంతర్జాతీయ చమురు రవాణా స్తంభించింది. గ్రీక్, లైబీరియాకు చెందిన చమురు ట్యాంకర్లు వెనక్కు మరలాల్సి వచ్చింది.

CHANGE OF NAME

I, **Bollam Mallaiah** , Son of Veeraiah Bollam residing at H.no.8-2-674/2/B/4/25- A, Road no.13, Banjara hills , Hyderabad , Telangana do hereby declare that I have changed my name from Bollam Mallaiah to **Bollam Mallaiah Yadav** for all future purposes. Henceforth, I shall be known as Bollam Mallaiah Yadav in all records, documents, and dealings.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు
జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ప్రజావాణి కార్యక్రమానికి 129 అర్జీలు
హనుమకొండ, ఏప్రిల్ 20
(వుదయం ప్రతినిధి) :
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు జిల్లా కలెక్టర్ ఎన్. రవి వినతులను స్వీకరించారు. ప్రజలు వినతులను అందిస్తూ సమస్య గురించి కలెక్టర్, అదనపు కలెక్టర్లకు తెలియజేయగా వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహనిర్మాణ,మున్సిపల్, శాఖలకు సంబంధించి 129 అర్జీలు కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా వడగాలుల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పక్షులు పశుసంపదకు కూడా నీటి వనరులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.
ఈ సందర్భంగా హనుమకొండ పరకాల ఆర్డిఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
ఖమ్మంజిల్లా ప్రతినిధి,
ఏప్రిల్20(వుదయం):
ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల
ఖమ్మం, వుదయం బ్యూరో ఏప్రిల్ 20: నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ

డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,
ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన ఆలయ ధర్మకర్తలు

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 20
(వుదయం జిల్లా ప్రతినిధి):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో సోమవారం కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం 198 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి నిర్మాణ పనులకు , 3.70 కోట్లతో నిర్మించనున్న కాళేశ్వర బస్ స్టేషన్ శంకుస్థాపన పనుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,ను శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తలు ఘనంగా సన్మానించారు.
కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మంచినీళ్ల దుర్గయ్య,దొడ్ల అశోక్, గంధసిరి సత్యనారాయణ,తో పాటు అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ నూతన శాఖ ప్రారంభం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎంపీ కడియం కావ్య

హనుమకొండ, ఏప్రిల్ 20
(వుదయం ప్రతినిధి) :
రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ దిశగా వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో డీసీసీబీ నూతన శాఖను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ ... వ్యవసాయ రుణాలు, జిల్లాలో ఇప్పటివరకు రూ.727 కోట్ల వ్యవసాయ రుణాలు, రూ.2.8 కోట్ల పంట రుణాలు అందించడం జరిగింది.బంగారు రుణాలు, బ్యాంక్‌పై ఉన్న నమ్మకంతో ప్రజలు రూ.541 కోట్ల వరకు బంగారు రుణాలను పొందారు.విద్యా రుణాలు, వ్యవసాయ భూముల తనఖాపై విద్యార్థులకు రూ.50 లక్షల వరకు విద్యా రుణాలు అందించడం శుభపరిణామం. రైతులు కేవలం పంటలకే కాకుండా, వ్యవసాయ పరికరాల కొనుగోలుకు కూడా రుణాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. హసన్‌పర్తి శాఖలో త్వరలోనే మల్టీ సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రైతులకు మరిన్ని సేవలు అందించాలని అధికారులను కోరారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారతకు బ్యాంక్ తోడ్పడుతోందని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ డీడీఎం చైతన్య రవి, జగన్ మోహన్ రావు, వెంకటరామిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌కు అపార స్పందన
ప్రతి అర్జీకి సమగ్ర పరిష్కారం దిశగా చర్యలు
ఐటిడిఏ పీవో బి. రాహుల్

భద్రాచలం 20 ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి):
భద్రాచలం ఐటిడీలో నిర్వహించిన గిరిజన దర్బార్‌కు ఊహించని స్థాయిలో స్పందన లభించింది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా దూర ప్రాంతాల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ స్పష్టం చేశారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన ఈ గిరిజన దర్బార్ కార్యక్రమంలో యూనిట్ అధికారుల సమక్షంలో గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించబడగా, వాటిని సంబంధిత శాఖలకు తక్షణమే పంపిస్తూ వేగవంతమైన పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అర్జీలు పరిష్కారంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను పర్యవేక్షిస్తామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు తప్పనిసరిగా చేరేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ దర్బార్‌లో వచ్చిన అర్జీలలో ప్రధానంగా పోడు భూముల సమస్యలు, భూ హక్కుల వివాదాలు, వ్యక్తిగత , కుటుంబ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, రైతుబంధు ,.గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కొరతను నివారించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.
గిరిజన దర్బార్‌లో అందిన ప్రతి అర్జీని ఆన్లైన్ ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్యల స్వభావాన్ని బట్టి విభాగాల వారీగా పంపిణీ చేసి, వాటి పరిష్కారంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని ఐటిడిఏ పీవో తెలిపారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, ఎల్‌టీఆర్ డిటి నాగేశ్వర రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్, మేనేజర్ ఆది నారాయణ, ఏపీఓ పవర్ ఏఈ హరిత, లింగా నాయక్ తో పాటు వివిధ శాఖల సిబ్బంది నరేందర్, జోగారావు, మోహన్, విజయ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన వసతులు కల్పించాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
నల్లబెల్లి/వరంగల్, ఏప్రిల్ 20
(వుదయం ప్రతినిధి) :
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న 'సంక్షేమ వారం' మొదటి రోజున జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నల్లబెల్లి మండలం, మూడు చెక్కలపల్లిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.
ఈ పర్యటనలో కలెక్టర్ గారు విద్యార్థులతో ముచ్చటించి, పాఠశాలలోని వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
పరిశుభ్రతకు ప్రాధాన్యం, విద్యార్థినుల డార్మెంటరీ, మరుగుదొడ్లు, స్నానపు గదులను నిత్యం శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత, కిచెన్, డైనింగ్ హాల్‌ను తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, కూరగాయలు మరియు వంట దినుసుల విషయంలో రాజీ పడకూడదని వార్డెన్‌ను హెచ్చరించారు.

విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించాలని హెడ్మాస్టర్‌కు సూచించారు.విద్యార్థులకు జిల్లా కలెక్టర్ 8, 9 తరగతుల విద్యార్థినులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అరైవ్ అలైవ్ "రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. సురక్షిత ప్రయాణంపై మీ తల్లిదండ్రులకు ఉత్తరాలు రాసి అవగాహన కల్పించండి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సంక్షేమ శాఖ అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ అధికారి పుష్పలత, తహసీల్దార్ కృష్ణ, ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్, వార్డెన్ స్వరూప, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగం పుంజుకున్నాయి
మిల్లుల వద్ద నిల్వలు లేకుండా ప్రత్యేక చర్యలు

నల్గొండ,ఏప్రిల్20 (వుదయం) :
రబీ ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో మరింత వేగవంతమవుతున్నాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వేగం పెంచడంతోపాటు, రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను కూడా వేగంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కలెక్టర్ స్వయంగా అదనపు కలెక్టర్లు, తహసీల్దార్లు మరియు ఇతర అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను నిరంతరం సందర్శిస్తూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించడం, అక్కడికి చేరిన వెంటనే అన్లోడింగ్ పూర్తిచేయడం కోసం కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.మిల్లుల వద్ద లారీల రాకపోకలు, అన్లోడింగ్ పరిస్థితులు, నిల్వలు వంటి వివరాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించి నమోదు చేస్తున్నారని చెప్పారుహమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ, వారితో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎండల తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద పనిచేసే కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ప్రతి రోజు మిల్లుల వద్ద లారీల స్థితి, అన్లోడింగ్ వివరాలు తనకు నివేదికల రూపంలో అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు ప్రక్రియ ఎక్కడా నిలిచిపోకుండా, లోడింగ్-అన్లోడింగ్ లో జాప్యం లేకుండా చర్యలు కొనసాగించాలని మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లకు స్పష్టం చేశారు.

విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
గిరివాణి, ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్
ఏటూరునాగారం, ఏప్రిల్ 20
(వుదయం ప్రతినిధి) :
విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గిరివాణి, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు.. గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96, ప్రజావాణి కార్యక్రమానికి 26, మొత్తం 122 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాల, స్టోర్ రూమ్, క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఏపీవో వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, డీడీ జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఐటీడీఏ ఏఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమానత్వానికి బసవేశ్వరుడి బోధనలు మార్గదర్శకం
జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):
ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం శ్రీ బసవేశ్వరుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బసవేశ్వరుడు జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని అన్నారు . సమాజంలో

వర్ణ వివక్ష నిర్మూలనకు, దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి విశిష్టమని తెలిపారు.
సమానత్వం, న్యాయం, శ్రమకు గౌరవం వంటి విలువలను బసవేశ్వరులు బోధించినట్లు చెప్పారు.బసవేశ్వరుడు చిన్న వయస్సులోనే శైవ సాంప్రదాయాలపై అవగాహన సాధించి కర్మకాండాలపై అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఉపనయనం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయాన్ని వ్యతిరేకించి కూడల సంగమానికి చేరి సంగమేశ్వరుని భక్తితో ఆరాధించినట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారివిజయలక్ష్మీ, ఎ.డి. మైన్స్ జి. దినేష్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. ఉపేందర్, యువజన శాఖ పరందామ రెడ్డి, గుమలాపురం సత్యనారాయణ, ముదురుకోళ్ళ కిషోర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సాంకేతికతతో ఊపిరితిత్తుల వ్యాధులకు చెక్

– ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున మాటూరు
పెరుగుతున్న ఊపిరితిత్తుల సమస్యలు
– అధునాతన చికిత్సలే పరిష్కారం.
నగరంలో వాయు కాలుష్యంపై యుద్ధం.. ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన.
హనుమకొండ, ఏప్రిల్ 20
(వుదయం ప్రతినిధి) :

ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ వైద్య నిపుణులు పేర్కొన్నారు.
నగరంలోని కోడెం కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హైటెక్ సిటీ ఆసుపత్రి ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జున మాటూరు ఈ మేరకు వివరాలను వెల్లడించారు. అధునాతన చికిత్స గతంలో ఊపిరితిత్తుల సమస్యలకు కేవలం మెట్రో నగరాల్లోనే అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవలు, సాంకేతికత వినియోగంతో ఎండో బ్రోన్కియల్ అల్ట్రాసౌండ్ ఇతర నూతన డయాగ్నోస్టిక్ పరికరాల ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్, ఇతర జబ్బులను తొలి దశలోనే గుర్తించే అవకాశం కలిగింది. కోవిడ్ తర్వాత చాలా మందిలో ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గిందని, దీర్ఘకాలిక దగ్గు లేదా ఆయాసం ఉన్నవారు వెంటనే నిపుణులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. ధూమపానానికి దూరంగా ఉండటం, కాలుష్య నివారణ చర్యలు చేపట్టడం ద్వారా ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వారు వివరించారు.
ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ పల్మనాలజిస్టులు, వైద్య బృందంతో పాటు హాస్పిటల్స్ సిబ్బంది నరేష్, సాయి వెంకట్, విజయ్, అనుదీప్ ప్రతినిధులు పాల్గొన్నారు. అత్యుత్తమ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే తమ లక్ష్యమని డాక్టర్ నాగార్జున మాటూరి స్పష్టం చేశారు.

ఘనంగా ప్రారంభమైన సంక్షేమ సంక్షేమ వారోత్సవాలు

పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.
మహబూబాబాద్ జిల్లా
ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి):

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాలు సంక్షేమ విద్యా సంస్థలలో సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి,ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మరిమిట్టా మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహం* (బాలికలు) లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలించారు,ఈ వారం రోజులలో ప్రతిరోజు ఒక థీమ్ ద్వారా వసతి గృహాలలో సానిటేషన్, మైనర్ రిపేర్, హెల్త్, స్టోర్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,వసతి గృహంలోని స్టోర్ గది, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత వసతి గృహాల సిబ్బంది ఆదేశించారు,, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా అత్యాధునిక వినూత్న రీతిలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు సూచించారు,అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, ఈ వారం రోజులు అన్ని విద్యాసంస్థలలో రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు,ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి ఏప్రిల్ 26 వరకు వారం రోజులు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను నిర్వహించడం కోసం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరికి వసతి గృహాలు హాస్టల్స్, విద్యాసంస్థలను కేటాయించడం జరిగిందని తెలిపారు,కలెక్టర్ వెంట గూడూరు తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

బసవేశ్వర ఆలోచనలు సమాజానికి మార్గదర్శకం: అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 20(వుదయం):
అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడని, ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వెంకారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధ్యక్షులు, కార్యదర్శులు కూడా బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాహితీ, గౌడ కమ్యూనిటీ సభ్యులు, ఇతర కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలి
జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,ఏప్రిల్ 20(వుదయం):
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు కూడ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు.

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 31 దరఖాస్తులు,డిఆర్డిఏ 4, మున్సిపాలిటీ 3,
డిపిఓ 3, డిఎం అండ్ హెచ్ ఓ 3 మిగిలిన 17 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 61 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.
ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జడ్పీ శిరీష, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్వో పి వెంకటరమణ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సిపిఓ కిషన్, డీఎస్ఓ, డిటిడిఓ శంకర్, ఎస్సీ కార్పొరేషన్ డెవలప్మెంట్ అధికారి దయానందరాణి, డి ఐ ఈ ఓ బి సులోచన రాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిండెంట్లు శ్రీలత, సాయి, ఇతర జిల్లా అధికారులు, హాజరైనారు.

పాఠశాలలో పారిశుద్ధ్యం, భోజనంపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
జనగామ, ఏప్రిల్ 20
(వుదయం ప్రతినిధి) :
పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, సోమవారం జిల్లా కేంద్రంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు .ఈ తనిఖీలో డీసీఓ/ప్రిన్సిపల్ శ్రీనివాస్, సహాయ వార్డెన్ సైదయ్య, హెడ్ సూపర్వైజర్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాలో ఆలస్యం ఉండదు

ఆర్ఎఫ్సీఎల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి ప్రభుత్వం సహకారం
రామగుండంలో యూరియా ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష – ఫీల్డ్ స్థాయిలో పరిశీలన

పెద్దపల్లి రామగుండం, (వుదయం ప్రతినిధి)

రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ సూచించారు.సోమవారం రామగుండంలోని ఆర్ఎఫ్సీఎల్ (RFCL) ప్లాంట్‌లో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి యూరియా ఉత్పత్తి, సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, తెలంగాణకు యూరియా ప్రధాన సరఫరాదారుగా ఉన్న ఆర్ఎఫ్సీఎల్ ప్లాంట్ నుండి ఖరీఫ్ సీజన్‌లో ఎలాంటి ఆలస్యం లేకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రైతులకు సమయానికి ఎరువులు అందడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఆర్ఎఫ్సీఎల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, నిల్వలు, సరఫరాలో సమన్వయం పాటించాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎరువుల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి ప్లాంట్‌ను సందర్శించి, యూరియా ఉత్పత్తి ప్రక్రియను ఫీల్డ్ స్థాయిలో పరిశీలించారు. ఉత్పత్తి సామర్థ్యం, యంత్రాల పనితీరు, నిల్వలు వంటి అంశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో ప్లాంట్ యూనిట్ హెడ్ జిందాల్, ప్రొడక్షన్ హెడ్ సహా, టెక్నికల్ సర్వీసెస్ హెడ్ డి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన..
భోజనం అందించాలి

జగిత్యాల (వుదయం ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం వెల్ఫేర్ వీక్ మొదటి రోజులో భాగంగా గొల్లపల్లి మండలంలోని మహాత్మ జ్యోతి పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యత పరిశుభ్రత వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు భోజనం సక్రమంగా సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు డైట్ మెను వంటగది పరిశుభ్రత నీటి వినియోగం నిల్వ కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే భోజనం నాణ్యంగా పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు విద్యార్థులకు సురక్షితమైన శుభ్రమైన

వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు సంక్షేమ అధికారి కె రాజ్ కుమార్ జిల్లా విద్యాధికారి కె రాము బిసి సంక్షేమాధికారి సునీత తహసీల్దార్ ఎంపిడివో మండల విద్యాధికారి పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

జనగణన ప్రక్రియ శిక్షణ తరగతులు ప్రారంభం

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

జనగణన ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఓ ప్రైవేటు కళాశాలలో జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణ తరగతులు 30 వ తేదీ వరకు మాస్టర్స్ ట్రైనర్లతో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు బ్యాచ్ ల వారిగా చేపట్టబోయే జనగణన పై శిక్షణ తరగతులు జరగనున్నాయి. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించి మొదటి రోజు శిక్షణ తరగతులను తనిఖీ చేసి పరిశీలించారు. జనగణన ప్రక్రియ ఫీల్డ్ లెవల్ విధుల నిర్వహణ, నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై శిక్షణ తరగతుల్లో దిశానిర్దేశం చేయాలని ట్రైనర్లను ఆదేశించారు. అనంతరం ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిదిలో త్వరలో చేపట్ట బోయే జన గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. హౌస్ లిస్టు బ్లాక్ ల ప్రకారం ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి డాటా సేకరించాలన్నారు. ఎక్కడా

జాప్యం జరగకుండా చూడాలని ఖచ్చితమైన సమాచారం సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి వారు స్వచ్ఛందంగా సమాచారం తెలిపేలా ప్రోత్సహించాలని సూచించారు.సూపర్ వైజర్లు జనగణన చేపట్టాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు వేణు, శ్రీధర్, జనగణన ట్రైనర్లు పాల్గొన్నారు.

భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

ఆసిఫాబాద్, వుదయం ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెం పొం దిం చేం దు కు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మదర్ ఎర్త్ ఫోర్ట్‌నైట్ పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ కె. హరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ముఖ్యంగా నేల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి చర్యలు పర్యావరణానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.పోస్టర్‌లో నేల పరిరక్షణకు సంబంధించిన ముఖ్య సందేశాలు, పంట కవర్లు పెంచడం, సేంద్రియ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలను ప్రతిబింబించారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో పర్యావరణంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు. జాతీయ హరిత దళం రీజనల్

ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర, మధూకర్ తదితరులు జిల్లా కోఆర్డినేటర్ కటకం పాల్గొన్నారు.

ప్రజావాణిలో బాధితుడు కలెక్టర్ కు ఫిర్యాదు

కోరుట్ల (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొరుట్ల పట్టణానికి చెందిన సయ్యద్ ఇల్హాజ్ ఉద్దీన్ అనే బాధితుడు బి శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసినట్లు సయ్యద్ ఇల్హాజ్ ఉద్దీన్ తెలిపారు బి శ్రీనివాస్ అనే బంగారు ఆభరణాల వ్యాపారి వద్దీకి డబ్బులు ఇచ్చే వ్యక్తి ఆర్థిక మోసం చేసి తన బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వకుండా నిరాకరిస్తున్నారని తెలిపారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా 65 గ్రాముల బంగారు ఆభరణాలను పూచీకత్తుగా ఇచ్చి డబ్బు తీసుకున్నానని అయితే తరువాత దుకాణదారు ఒప్పందానికి విరుద్ధంగా అదనపు డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా ఆభరణాలను అమ్మేశానని చెపుతున్నాడని సయ్యద్ ఇల్హాజ్ ఉద్దీన్ తెలిపారు ఈ విషయంపై తాను కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని దీంతో ప్రజావాణిలో ఉన్నతాధికారులను ఆశ్రయించానని తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ఫిర్యాదును స్వీకరించి ఈ విషయంపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు తాను ఈ ఆభరణాలను తన కుమార్తె వివాహం కోసం ఎన్నో ఏళ్లుగా కష్టంపడి సేకరించానని ప్రస్తుతం తీవ్ర మానసిక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు తనకు న్యాయం చేసి తన ఆభరణాలను తిరిగి పొందేలా సహాయం చేయాలని అధికారులను కోరారు

నృసింహ నవరాత్రోత్సవాలు

ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ ఈఓ సంకటాల.శ్రీనివాస్

ధర్మపురి, (వుదయం ప్రతినిధి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి నవరా త్రోత్సవాలకు రంగం సిద్ధమైంది.ఈ నెల 22వ తేదీ బుధవారం నుంచి 30వ తేదీ గురువారం వరకు నవరాత్రో త్సవాల ను అత్యంత వైభవంగా నిర్వహించను న్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటా ల.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపా రు.తొమ్మిది రోజుల పాటు క్షేత్రం లో ఆధ్యాత్మిక శోభ సంతరించు కోనుం ది.ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 25 శనివారం అన్నకూ టోత్సవం, ఏప్రిల్ 26 ఆదివారం సహస్ర కలశాభిషేకం, ఏప్రిల్ 27 సోమవారం చందనోత్సవం, ఏప్రిల్ 28 మంగళవారం పల్లకో త్సవం,వసంతోత్సవం, ఏప్రిల్ 29 బుధవారం లక్ష తులసి అర్చన, ఏప్రిల్ 30 గురువారం నృసింహ జయంతి నిర్వహించబడును. ఉత్సవాలకు నేరుగా హాజరు కాలేని భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యం కల్పించారు.భక్తులు తమ గోత్రనామాలతో ఆన్‌లైన్ ద్వారా పూజలు జరిపించుకోవ చ్చు.దీనికోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెం: 135410011000001, IFSC: UBIN0813541కు నిర్ణీత రుసుము చెల్లించి, వివరాలను 08724273227 లేదా 08724 357333 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు. నవరాత్రుల్లో విశేష పూజలు,అభిషే కం,కళ్యాణం ₹2,516/ నవరాత్రుల్లో విశేష పూజలు, అభిషేకం ₹1,516/, నవరాత్రుల్లో విశేష పూజలు ₹1,116/నృసింహ జయంతి రోజున అభిషేకం, స్తంభోద్భవ పూజ ₹516/ స్వామివారి కృపకు పాత్రులు కావాలని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈఓ విజ్ఞప్తి చేశారు.

గిరిజన ఆశ్రమ వర్కర్లకు..
పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి కీ గిరిజన హాస్టల్స్ వర్కర్ల. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ డైలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ల కు గత 8 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వేసవి సెలవులు దగ్గర కావస్తున్నప్పటికీ ఇంతవరకు గత ఏడాది సమ్మర్ క్యాంపు వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు గత చేసిన సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమ్మె సందర్భంగా గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చేలాచూడాలనీ లేని పక్షంలో యూనియన్ గా చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హాస్టల్స్ డైలీవేజీ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్, జిల్లా కార్యదర్శి అడ శ్యామ్ రావు ,జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య ,జిల్లా నాయకులు కుమ్రం సత్యవతి, కోవ సురేందర్, నైతం మధుకర్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు

కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్,మధుమోహన్ మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134-1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి, లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత, మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం, శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు. కష్టపడి పని చేయడమే కైలాసం అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత

ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే బహుజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ , బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, బి.సి. నాయకులు నీల నాగరాజు, లింగాయత్ సమాజ ప్రతినిధులు కపిల, ప్రభాకర్, అశ్వక్, నరేష్, శాంతయ్య, స్వప్న, పవన్, జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

సైడ్ డ్రైన్ పనులు పూర్తి చేయిస్తాం

-మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి



మంచిర్యాల/రామకృష్ణాపూర్ ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి)

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల 17 వ వార్డ్ విద్యానగర్ ప్రాంతంలో గల పట్టణంలోని మెయిన్ స్ట్రీమ్ డ్రైన్ ను మునిసిపాలిటీ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి రాజా రమేష్ పరిశీలించారు.ఈసందర్భంగాచైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ.. గత వర్షాకాలంలో ఈ ఏరియాలో సైడ్ డ్రెయిన్ ఉండడంతో ఇండ్లలోకి మురుగునీరు చేరి ఇబ్బందులకు గురైందని ప్రాంత ప్రజలు తెలపడంతో మునిసిపాలిటీ ఆశ్రిత్ తో కలిసి డ్రైన్ పరిశీలించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం రాకముందే డ్రైన్ పనులను త్వరితగతిన చేయించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. మునిసిపాలిటీలోని ప్రతి ఏరియాలో గల సైడ్ డ్రైన్ లను పరిశీలిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రామిడీ ఉమాదేవి కుమార్, మొగిలి లక్ష్మీ సునీత, యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, మనీ పాల్గొన్నారు

ఇంద్రవెల్లి అమరులకు నివాళి

– ఆదివాసీల భావోద్వేగ స్మరణ

అదిలాబాద్, వుదయం ప్రతినిధి:

ఇంద్రవెల్లి అమరవీరుల స్మృతివనంలో 45 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా నిర్వహించిన స్మారక కార్యక్రమం ఆదివాసీలలో భావోద్వేగాలను రేకెత్తించింది. పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరై అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీ సాయం బాపూరావ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆత్రం సుగుణతో కలిసి అమరవీరుల స్తూపానికి పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం స్తూపానికి పూలమాలలు వేసి అమరులకు ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని తెలిపారు. గిరిజనులకు భూహక్కులు ఆర్వోఎఫ్ఆర్ ద్వారా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, స్మృతి వన అభివృద్ధి కోసం కాంపౌండ్ వాల్, సోలార్ కరెంట్, బోర్‌వెల్ వంటి సదుపాయాలు

కల్పించామని చెప్పారు. స్మృతి వనాన్ని రూ.15 లక్షలతో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ఇళ్ల సమస్య, త్రీఫేజ్ విద్యుత్, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ పీవో, అటవీ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్రం భుజేంద్రరావు రచించిన "ఆ గాయానికి 44 ఏళ్లు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గిరిజనులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ మహాసభల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, స్మృతివన అభివృద్ధి పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్‌వెల్‌లు లేదా బావులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులు చదువు మానేయకుండా తల్లిదండ్రులు చైతన్యం కలిగి ఉండాలని, గ్రామ పటేళ్లు, సార్మేడి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు, సార్మేడీలు, పటేళ్లు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

నిజామాబాద్, వుదయం ప్రతినిధి :

పట్టణ ప్రాంతాలలో ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సోమవారం హైదరాబాదు నుంచి ముఖ్య ఎన్నికల అధికారి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా జరిగిందని, తెలంగాణలోనూ వేగవంతం చేయాల్సి ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు మ్యాపింగ్ ప్రక్రియ విషయంలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేస్తూ ఉండాలన్నారు. బూత్ స్థాయిలో ఆయా రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకానికి సంబంధించి ఇప్పటికే పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున వారి సహకారం తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓ లతో స్వయంగా మ్యాపింగ్ చేయించుకునేందుకు ఆసక్తి చూపితే మిగిలిన వారి మ్యాపింగ్ చేసేందుకు సులభతరమవుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిలో ఉందని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ కారణాల వల్ల కొంత వెనుకబడి ఉందన్నారు. అర్బన్ లో 44.78 శాతం మ్యాపింగ్ జరిగిందని, ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వారం పది రోజుల వ్యవధిలో 70 శాతం వరకు మ్యాపింగ్ పూర్తి చేయిస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో రాజేంద్ర కుమార్, విజయేందర్ పాల్గొన్నారు.

అనాథలైన చిన్నారులకు అభయహస్తం

- మానవత్వాన్ని చాటుకున్న యువనేత చిలుకూరి మహేందర్ రెడ్డి

సిద్ధిపేట/జగదేవపూర్, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి)

"మానవ సేవయే మాధవ సేవ" అనే నినాదాన్ని నిజం చేస్తూ, కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు సిద్ధిపేట జిల్లా యువ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి. ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా నిలుస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే..సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన కొండాపూర్ ఉమారాణి గత వారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణంతో ముగ్గురు చిన్నారులు తల్లిని కోల్పోయి అనాథలయ్యారు. తండ్రి ఉన్నప్పటికీ, ఆయనకు చెవులు వినిపించని (బధిరత్వం) పరిస్థితి ఉండటంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.

తక్షణ స్పందన - ఆర్థిక సాయం:

ఈ విషాద వార్త తెలుసుకున్న మహేందర్ రెడ్డి వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వారి దైన్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. మనోధైర్యాన్ని కల్పించారు. పేద కుటుంబాలకు కొండంత భరోసాను అందించడమే మన అందరి ప్రాథమిక బాధ్యత. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే అసలైన తృప్తి ఉంది అని పిలుపునిచ్చారు.

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు

గ్రీవెన్స్‌డే నిర్వహణ

- బాధితుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

బాధితుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు.

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీకి, జిల్లా నలుమూలల నుండి సుదూర ప్రాంతాల వారు నేరుగా ఫిర్యాదులను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను తెలియజేసిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి ఫిర్యాదుల పట్ల వారి సమస్యల పట్ల వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన పిర్యాదులలో పొలానికి సంబంధించి 7, గొడవలకు సంబంధించి 1, ప్లాట్ ఇష్యూస్ సంబంధించి 3, ఇతర విషయాలకు సంబంధించి 3, మొత్తం 14 ఫిర్యాదులు అందాయి అని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు

స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల్, శాంతినగర్, అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, శంకర్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు

వనపర్తి, ఏప్రిల్ 20 ఉదయం ప్రతినిధి):

సమాజంలో మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడిన మహనీయుడు మహాత్మా బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. సోమవారం మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి మహాత్మా బసవేశ్వర కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. లింగవివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. లింగాయత ధర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాధలను అవగతం చేసుకున్న మహనీయుడని కొనియాడారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలోజడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, డివైస్వో సుధీర్ రెడ్డి, లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మెడ్వాన్ సంస్థ సహకారం

సంగారెడ్డి, వుదయం :

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తెల్ల రాళ్ల తండా ప్రాథమిక పాఠశాలలో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులకు విద్యా సామగ్రి, క్రీడా సామగ్రి అందజేయడం విశేషం.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రెస్సులు, బ్యాగులు, షూస్, నోట్‌బుక్స్, టైలు, బెల్టులు, పెన్నులు, పెన్సిల్స్, స్లేట్స్ వంటి ఎడ్యుకేషన్ కిట్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా క్యారం బోర్డు, చెస్, షటిల్ బ్యాట్స్, క్రికెట్ బ్యాట్స్, రింగ్ బాల్ వంటి క్రీడా సామగ్రిని కూడా అందించారు. విద్యార్థుల చదువుకు తోడ్పడేలా లైబ్రరీ పుస్తకాలను కూడా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని తమ సంకల్పమని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో సేవలు అందిస్తూ వచ్చినందున, పాఠశాలలో గణనీయమైన మార్పు కనిపిస్తున్నదని ఆయన అన్నారు. ఈ మార్పుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారం కీలకమని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీబాయి మాట్లాడుతూ మెడ్వాన్ సంస్థ అందిస్తున్న సేవలు పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. సంస్థ సహకారంతో పాఠశాలపై తల్లిదండ్రుల నమ్మకం పెరిగిందని, ప్రభుత్వ పాఠశాల కూడా ప్రైవేట్ పాఠశాలలతో సమానంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. విద్యార్థుల తరపున, తల్లిదండ్రుల తరపున సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున కూడా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను గుర్తించి వాటిని బలోపేతం చేయడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్. మధుసూదన్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ మచ్చ నరేందర్, సర్పంచ్ సుశీల మల్లేష్, ఉపసర్పంచ్ ఎం. నాము, ఎక్స్ ఉపసర్పంచ్ ఆర్. రాములు, అంగన్వాడి టీచర్ అంకుబాయ్, పంచాయతీ సెక్రటరీ నీరజ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం వంటి లక్ష్యాలకు మెడ్వాన్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

మహాత్మా బసవేశ్వర 893 జయంతి వేడుకలు

వికారాబాద్,(వుదయం బొంరాస్ పేట్ ప్రతినిధి):

కుల వ్యవస్థ అంటరానితనం అనే అంధకారాన్ని రూపు మాపడానికి ధైర్యంగా పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మా బసవేశ్వరని వక్తలు కొనియాడారు.వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండల కేంద్రంలో మండల లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో ఏ మహాత్మా బసవేశ్వర 893 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకలకు జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ శేరి రాజేష్ రెడ్డి, రాష్ట్ర MGNREGS కౌన్సిల్ సభ్యుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 వ శతాబ్దం లోనే "కాయేకల్ప" అంటూ శ్రమకు గౌరవ మిచ్చి కులవ్యవస్థను రూపుమాపి సమాజం లో సమానత్వం, కై పోరాడినగొప్ప సామాజిక సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్య అతిథితులతో పాటు వక్తలు పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి మల్లికార్జున్, మెట్ల కుంట pacas చైర్మన్ జయ కృష్ణ, AMC సభ్యులు మల్లేష్, సర్పంచ్ లు వీరేశ లింగం, వెంకటయ్య, నరసింహ నాయుడు, అంజిల్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ నాయకుడు సంతోష్ నాయక్, మండల లింగాయత్ కమిటీ సభ్యులు ఉప్పు జగదీష్, రుమాండ్ల శశి శేఖర్, ఉమాపతి విజయ్, శంకర్ తదితరులున్నారు.

బానుడి భగభగల్లో పోలీసులకు చల్లని ఊరట

- మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన బండి శివరాం రెడ్డి

నారాయణపేట, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

భానుడి భగభగలకు జిల్లా కేంద్రం విలవిలలాడుతున్న వేళ, నిప్పులు చెరిగే ఎండను సైతం లెక్కచేయకుండా రహదారులపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల దాహార్తిని తీర్చేందుకు మానవత్వం స్పందించింది. సోమవారం వీర సావర్కర్ చౌరస్తా వద్ద 15వ వార్డు కౌన్సిలర్ బండి రాజేశ్వరి శివరాం రెడ్డి తన మిత్ర బృందంతో కలిసి పోలీసులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు.ప్రజా రక్షణ కోసం ఎండలో శ్రమిస్తున్న పోలీసుల కష్టాన్ని గుర్తించి, వారికి సంఘీభావంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతల కోసం నిరంతరం పరితపించే పోలీసులకు ప్రజల నుంచి లభించే ఇలాంటి ఆత్మీయ పలకరింపులు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలుపోలీసుల మధ్య ఈ తరహా సమన్వయం సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, తీవ్రమైన ఉక్కపోతతో సతమతమవుతున్న సిబ్బందికి ఈ మజ్జిగ పంపిణీ గొప్ప ఊరటనిచ్చిందని, తమ సేవలను గుర్తించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ మాజీ చైర్మన్ జయప్రకాష్ రెడ్డి, జయ ప్రకాశ్, మంద్రే రవి మరియు పోలీసు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సమానత్వాన్ని చాటిన మహాత్మా బసవేశ్వరుడు

- బసవేశ్వరుని ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
- ఎమ్మెల్యే కుచ్చకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ,ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

వందల సంవత్సరాల క్రితమే కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి సర్వ మానవ సమానత్వాన్ని చాటిచెప్పిన మహాత్ముడు బసవేశ్వరుడని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాడు

మహాత్మ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని తెలిపారు.

బసవేశ్వరుడి మార్గంలో ప్రతీఒక్కరు నడవాలని, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని, ఆయన బోధించిన అభ్యుదయవాద సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ శతాబ్దంలోనే మహిళలకు సముచిన స్థానం కల్పించారని, బసవేశ్వరుడు చెప్పిన సిద్ధాంతాలను కేవలం మాటల్లో కాదు, మన జీవితాల్లో ఆచరణలో పెట్టి ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే ఆయనకు మనం నిజమైన గౌరవం తెలిపినట్లవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....., మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. ప్రప్రథమ సంఘసంస్కర్త సమతవాది అని ఎమ్మెల్యే ప్రశంసించారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఆయన తెలిపారు. ఆ రోజుల్లోనే స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించారని ఎమ్మెల్యే అన్నారు. లింగాయత్ కుల సంఘ నాయకులు నాగర్ కర్నూల్ పట్టణంలో బసవేశ్వరుని విగ్రహం బసవేశ్వర భవన ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెమిని సురేష్, జిల్లా ప్రెసిడెంట్ గిరిజ శంకర్, సెక్రెటరీ రాజేష్, మమ్మాయిపల్లి రాజు, మహదేవన్పేట రవిశంకర్, రాజేష్ వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

సంక్షేమ వసతి గృహాలను సంబంధిత సిబ్బంది శుభ్రంగా ఉంచుకుంటేనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటారని అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ సోమవారం గద్వాలలోని బీసీ బాలికల సంక్షేమ వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహం లోని వంటశాలను, స్నానపు గదులు, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు రుచికరమైన వంటలను వండించి పెట్టాలన్నారు. వసతి గృహ వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ వారికి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రస్తుతం అక్కడ కల్పించిన సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు. వసతిగృహ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఇలాగే ఎల్లప్పుడూ సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు వార్డెన్ కు, అక్కడి సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, వసతి గృహ వార్డెన్ ప్రమీల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బసవన్న గారి సందేశం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం

- మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, ఏప్రిల్ 20(వుదయం):

వృత్తిని దైవకార్యంగా భావించి కష్టపడి పనిచేయటమే నిజమైన దేశభక్తి అని బసవన్న గారి సందేశం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర 893వ జయంతోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బసవన్న సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది అని పేర్కొన్నారు. మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి అనే బసవన్న గారి సందేశం నేటికీ కాలానుగుణ ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మెదక్ జిల్లా అధ్యక్షుడు లింగన్న గారి మల్లప్ప, గౌరవ అధ్యక్షుడు పి.డి ఆనందం, జిల్లా జనరల్ సెక్రటరీ వీరేశం, కోశాధికారి ప్రభు కుమార్ శెట్టి, శ్రీకాంత్, నత్తటి సందీప్ కుమార్ తదితరులు, వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

బసవేశ్వరుని ఆశయాలు అందరికీ ఆదర్శం

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

సమాజంలో సమానత్వం కోసం, సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడు అని, ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు. సోమవారం శ్రీ బసవేశ్వర జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.సిద్ధిపేట అర్బన్ మండలం పొన్నాల బైపాస్ చౌరస్తా వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహానికి కలెక్టర్ కె. హైమావతి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడు సమాజానికి అందించిన సందేశాన్ని స్మరించుకున్నారు. కులమతాలకు అతీతంగా 'కాయకమే కైలాసం' అని చాటిచెప్పిన బసవేశ్వరుని అడుగుజాడల్లో నడవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, లింగ వివక్ష లేని సమాజ స్థాపనకు బసవేశ్వరుడు చేసిన పోరాటం మరువలేనిది కలెక్టర్ కొనియాడారు. పొన్నాల బైపాస్ చౌరస్తా వద్ద జరిగిన ఈ జయంతి వేడుకలతో సిద్ధిపేటలో ఆధ్యాత్మిక మరియు సామాజిక చైతన్యం వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సయ్యద్ రఫీ, వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రిడేషన్లలో జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- టి యు డబ్ల్యూ జే (హెచ్ 143) ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ అక్రిడేషన్ కమిటీ చైర్మన్ బాధావత్ సంతోష్ కు వినతి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

జిల్లా లోని జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సోమవారం జిల్లా జర్నలిస్ట్ అక్రిడేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ బాధావత్ సంతోష్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (H143) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం అనంతరం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (H143) జిల్లా అధ్యక్షుడు అక్రిడేషన్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఖానాపురం ప్రదీప్, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ) జిల్లా బాధ్యులు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ దస్తగీర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ప్రధానంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అమరాబాద్ టైగర్ రిజర్వ్ (నల్లమల) లోని మన్ననూర్, దోమలపెంట (బ్రహ్మగిరి) జర్నలిస్టులకు అక్రిడేషన్లను మొదటి లిస్టులోనే అందించే విధంగా చర్యలు తీసుకోగలరనీ కోరారు.ప్రధానంగా సమాచార పౌర సంబంధాల శాఖ సైట్ లో ఈ రెండు సెంటర్లకు సంబంధించిన వివరాలు లేకపోవడంతో ప్రతి అక్రిడేషన్ జారీ చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయనీ పేర్కొన్నారు. శాశ్వతంగా ఈ రెండు సెంటర్లకు గుర్తింపు కల్పిస్తూ శాశ్వత పరిష్కారం చూప గలరని కోరారు. అటవీ ప్రాంతంలో శ్రీశైలం ప్రాజెక్టు, లెఫ్ట్ బ్యాంక్ పవర్ ప్లాంట్, వరకు మన్ననూర్ & దోమల పెంట (బ్రహ్మగిరి) కేంద్రాలకు చెందిన రిపోర్టర్ల పాత్ర కీలకమైనదనీ పేర్కొన్నారు. వారి ప్రాధాన్యతను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపగలరని కోరారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తో పాటు రంగారెడ్డి జిల్లాలో కూడా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే విధంగా వెసులుబాటును కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (H143) నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ద్వారా కోరుతున్నాము. కడ్తాల్ వరకు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పరిధి ఉంటుంది కాబట్టి ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించారని కోరగా ఈనెల 25వ తేదీన జరిగే అక్రిడేషన్ కమిటీ సమావేశంలో అందరూ సభ్యుల సమక్షంలో తీర్మానం చేసి సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కు నివేదిస్తామని కలెక్టర్ బాధావత్ సంతోష్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కలెక్టర్ అంశాల గురించి సానుకూలంగా స్పందించారని వారు వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకే జిల్లా యంత్రాంగం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. సోమవారం సిద్ధిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (కలెక్టరేట్) లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు.

అధికారులకు కఠిన ఆదేశాలు:

దరఖాస్తుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన అదనపు కలెక్టర్, వారి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ప్రజావాణికి వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకూడదు. బాధితులు మళ్లీ మళ్లీ కలెక్టరేట్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నిబంధనల ప్రకారం సత్వరమే న్యాయం చేయాలి" అని ఆదేశించారు.బాధితులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఓ) నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

దేవాలయ నిర్మాణానికి 51 వేల విరాళం అందజేత

- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ, ఏప్రిల్ 20 (వు దయం) :

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెనకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు, సందర్భంగా స్పందించిన ఆయన కమిటీ సభ్యుల సూచన మేరకు ఆలయ నిర్మాణం కోసం 51000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కున పాండు వార్డ్ మెంబర్ శేఖర్,ఆనంద్, నీరాజన్ బలరాం ,జగిలి ఆనంద్ ,గోరటి భరత్ ,డేవిడ్,రాజు,చందరమౌళి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,సంజీవ,చిన్న,సుధాకర్ ,కిరణ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

నేటి వికారాబాద్ నాటి గంగవరం

- తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరి హిల్స్
- ఔషధ మొక్కలతో నిండుకున్న అనంతగిరి కొండలు
- వేసవిలో ట్రిప్ ప్లాన్ అనంతగిరి బెస్ట్

వికారాబాద్ ,21(వుదయం బ్యూరో):

గతంలో గంగవరం అని పిలువ బడే వికారాబాద్, భారతదేశం లోని తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలోని ఒక పట్టణం మరియు మండలం . ఇది వికారాబాద రెవెన్యూ డివిజన్‌లోని వికారాబాద్ మండలంలో ఉంది. వికారాబాద్ పురాతన పేరు గంగవరం 1893 మరియు 1901 మధ్య హైదరాబాద్ రాష్ట్రం మరియు బేరార్ ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా పనిచేసిన ఐదవ పైగా అమీర్(ప్రీమియర్ నోబెల్) HE నవాబ్ సర్ వికార్-ఉల్-ఉమ్రా బహదూర్, సికందర్ జంగ్, ఇక్బాల్ ఉద్ దౌలా మరియు ఇక్తదార్ ఉల్ ముల్క్, నవాబ్ ముహమ్మద్ ఫజలుద్దీన్ ఖాన KCIE పేరు మీదుగా వికారాబాద పేరు పెట్టారు.

జనాభా

2011 భారత జనాభా లెక్కల ప్రకారం , వికారాబాద్ జనాభా 82,349. నమోదిత ఓటర్లు 52,785 కాగా ఇందులో 25,506 పురుషులు , మహిళలు 26,763. వికారాబాద్ సగటు అక్షరాస్యత రేటు 64%, ఇది జాతీయ సగటు 59.5% కంటే ఎక్కువ: పురుషుల అక్షరాస్యత 72%, మరియు స్త్రీ అక్షరాస్యత 57%. వికారాబాద్‌లో, జనాభాలో 13% మంది 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు.

ప్రభుత్వం ,రాజకీయాలు

వికారాబాద్ మునిసిపాలిటీ అనేది పట్టణం యొక్క పౌర అవసరాలను పర్యవేక్షించే పట్టణ స్థానిక సంస్థ.

రాజకీయాలు

వికారాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ నియోజకవర్గం. పట్టణానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు:

2023. గడ్డం ప్రసాద్ కుమార్ (భారత జాతీయ కాంగ్రెస్)
2019. మెతుకు ఆనంద్ (తెలంగాణ రాష్ట్ర సమితి)
2014 బి. సంజీవ రావు (తెలంగాణ రాష్ట్ర సమితి)
2009 జి. ప్రసాద్ కుమార్ (భారత జాతీయ కాంగ్రెస్)
2008 (ఉప ఎన్నికల ద్వారా) జి. ప్రసాద్ కుమార్ (భారత జాతీయ కాంగ్రెస్)
2004 ఎ.చంద్ర శేఖర్ (తెలంగాణ రాష్ట్ర సమితి)
1999 ఎ. చంద్రశేఖర్ (తెలుగు దేశం పార్టీ)
1994 ఎ. చంద్రశేఖర్ (తెలుగు దేశం పార్టీ)
1989 ఎ. చంద్రశేఖర్ (తెలుగు దేశం పార్టీ)
1985 ఎ. చంద్రశేఖర్ (తెలుగు దేశం పార్టీ)

1983 కె.ఆర్.కె. స్వామి (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్)
1978 వి.బి. తిరుమలయ్య (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్)
1972 వి.బి. తిరుమలయ్య (స్వతంత్ర)
1967 ఎ. రామస్వామి (భారత జాతీయ కాంగ్రెస్)
1962 ఎ. రామస్వామి (భారత జాతీయ కాంగ్రెస్)
1957 మర్రి చెన్నారెడ్డి (భారత జాతీయ కాంగ్రెస్)
1957 ఎ. రామస్వామి (భారత జాతీయ కాంగ్రెస్)
1952 మర్రి చెన్నారెడ్డి (భారత జాతీయ కాంగ్రెస్)
1952 ఎ. రామస్వామి (భారత జాతీయ కాంగ్రెస్)

పర్యాటక రంగం

భారతదేశంలోని తెలంగాణలోని వికారాబాద జిల్లాలోని అనంతగిరి అడవి దృశ్యం .

వికారాబాద్ మండలానికి 6 కి.మీ దూరంలో అనంతగిరి గ్రామంలో అనంతగిరి

దేవాలయం .

అనంతగిరి కొండలు , అనంత పద్మనాభ స్వామి ఆలయానికి నిలయం మరియు మూసీ నదికి మూలం అయిన అటవీ ప్రాంతం . తెలంగాణలో రెండవ అతిపెద్ద క్షయవ్యాధి ఆసుపత్రి అనంతగిరి కొండలలో ఉంది.

అనంతగిరి కొండల నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటేపల్లి ఆనకట్ట వారాంతాల్లో 10000 మందికి పైగా పర్యాటకులను ఆకర్షిస్తుంది మరియు కోటేపల్లి ఆనకట్ట వద్ద కయాకింగ్ అనేది ఒక జల క్రీడల కార్యకలాపం, దీని కోసం పర్యాటకులు కొన్నిసార్లు అధిక సంఖ్యలో పర్యాటకుల రాక కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది.

రవాణా

వికారాబాద్ జంక్షన్ రైల్వే స్టేషన దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని సికింద్రాబాద రైల్వే

డివిజన్‌లోని వికారాబాద పర్లి సెక్షన్‌లో ఉంది .

విద్య

2023 లో పట్టణంలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించబడింది. [

సమ్మర్ స్పెషల్.. హైదరాబాద్ దగ్గర్లో టూర్ వెళ్లాలంటే ఈ ప్లేస్ బెస్ట్

వేసవిలో ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా? అయితే, లాంగ్ ట్రిప్ వెళ్లలేని వాళ్లు హైదరాబాద్ దగ్గర్లో ఈ టూరిస్ట్ ప్రదేశానికి వెళ్లవచ్చు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ హ్యాపీగా ఎంజాయ్ చేయవచ్చు సవిలో ఎండ తీవ్రంగా ఉండటంతో చాలా మంది చల్లని ప్రదేశాలకు వెళ్లాలని అనుకుంటారు. కానీ దూరంగా వెళ్లే అవకాశం లేకపోతే హైదరాబాద్ దగ్గర్లోనే కొన్ని మంచి టూరిస్ట్ ప్రదేశాలు ఉన్నాయి. వీకెండ్‌లో లేదా ఒకరోజు ట్రిప్‌గా వెళ్లి ప్రకృతిని ఆస్వాదించవచ్చు. హైదరాబాద్‌లో వేసవిలో చూడదగ్గ బెస్ట్ డెస్టినేషన్ ఏదో ఇప్పుడు తెలుసుకుందాం..

అనంతగిరి హిల్స్

తెలంగాణలో వేసవిలో వెళ్లడానికి గుర్తుకు వచ్చే ప్రముఖ ప్రదేశాల్లో అనంతగిరి హిల్స్ ఒకటి. ఇది హైదరాబాద్ నుంచి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ప్రకృతి అందాలు ఇష్టపడేవారికి ఈ ప్రదేశం చాలా నచ్చుతుంది. వీకెండ్ వస్తే చాలామంది ట్రావెలర్స్ ఇక్కడికి వస్తుంటారు. ప్రకృతిలో ట్రెక్కింగ్ చేయడానికి ఇది మంచి ప్రదేశం. కొండలు, పచ్చని అడవులు ఈ ప్రాంతాన్ని మరింత అందంగా మారుస్తాయి. ఇక్కడి ప్రశాంత వాతావరణం నగర జీవన ఒత్తిడిని కొంతవరకు తగ్గిస్తుంది. అనంతగిరి ప్రాంతంలో ప్రకృతి అందాలతో పాటు గిరిజనుల జీవన విధానాన్ని కూడా చూడవచ్చు. వారి సంప్రదాయాలు, జీవనశైలి ఆసక్తికరంగా ఉంటాయి. ఇక్కడ పద్మాపురం బొటానికల్ గార్డెన్, అనంతపద్మనాభ స్వామి ఆలయం, నాగసముద్రం సరస్సు వంటి ప్రదేశాలు కూడా ఉన్నాయి. కొండపై ట్రెక్కింగ్ చేయడం ద్వారా ప్రకృతి అందాలను దగ్గరగా ఆస్వాదించవచ్చు.

వాటర్ గేమ్స్, రిసార్ట్స్

హైదరాబాద్ చుట్టుపక్కల అనేక వాటర్ పార్కులు, రిసార్ట్స్ కూడా ఉన్నాయి. వేసవిలో ఇవి ప్రత్యేక ఆఫర్లతో సందర్శకులను ఆకర్షిస్తాయి. కుటుంబంతో లేదా స్నేహితులతో వెళ్లి ఒకరోజు సరదాగా గడపడానికి ఇవి మంచి ఎంపికలు. మీ బడ్జెట్‌కు సరిపోయే ప్రదేశాన్ని ఎంచుకుని కూల్‌గా ట్రిప్ ప్లాన్ చేసుకోవచ్చు.

నిజాంపేట ఆరోగ్య ఉపకేంద్రంలో టీబీ పరీక్షలు

మెదక్,ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):

నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మంగళవారం డాక్టర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో టీబీ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా గ్రామస్తులకు టీబీ పై అవగాహన కల్పించామన్నారు. 60 సంవత్సరాల పైబడి వారికి టిబి వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు.అలాగే ఈ ఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మధ్యాహ్నం పూట ఎండకు బయటకు వెళ్ళవద్దన్నారు. ఎండ దెబ్బ ద్వారా గుండెపోటు వచ్చే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ రామారావు, సిహెచ్ఓ కొండయ్య,టీబీ నోడల్ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎంలు అనురాధ,బాలమణి,ఆశలు అనిత,లక్ష్మి,బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య
- అంతర్జాతీయ
- మదర్ ఎర్త్ డే సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ

సంగారెడ్డి, ఏప్రిల్ 21:వుదయం:

అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే పక్షాన్ని పురస్కరించుకుని, “99 రోజుల ప్రజా పాలన” కార్యక్రమంలో భాగంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను మంగళవారం కలెక్ట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. “భూమిని కాపాడుకుందాం”, “ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం”, “పచ్చదనం పెంచుదాం” వంటి నినాదాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. అలాగే, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల పెంపకం చేపట్టడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

పాఠశాలలు, కళాశాలలు, యువత పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే భూమి సంరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణ హిత చర్యలను నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, NGC జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి, SGF సెక్రటరీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

- తెలంగాణ రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలీకెరీ

మెదక్, ఏప్రిల్ 21(వుదయం):

జనగణన-2027 కార్యక్రమాన్ని సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలీకెరీ సూచించారు.మంగళవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆధ్వర్యంలో జనగణన సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనగణన-2027లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (డిజిటల్ విధానం), స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అంశాలపై సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వారికి జనగణనకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొదటి దశలో మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన చేపడతారని, రెండో దశలో ఫిబ్రవరి 2027లో వ్యక్తిగత వివరాల సేకరణ జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా సేకరించి నమోదు చేయాలని, సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం దృష్ట్యా సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి బాటిళ్లు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెల 26న స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పూర్తి చేసుకోవాలని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ఇందులో పాల్గొనాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవడం బాధ్యతల నిర్వహణలో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రైనర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

హట్టహాసంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి,వుదయం :

చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొనగా, పట్టణం అంతటా ఫ్లెక్సీలు, బ్యానర్లు అలంకరించాయి. కార్యకర్తలు, అభిమానుల సందడి మధ్య మండలాల వారీగా వచ్చిన పార్టీ నాయకులు క్రేన్లతో గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా 13వ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే స్వయంగా శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సేవా కార్యక్రమాలను చేపట్టారు.ప్రత్యక్షంగా మరియు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతన్న

- ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన
- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మి పతి గౌడ్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి):

నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జలాల్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరైన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతు పంటలు పండించడం, పశుపోషణ, నీటి యాజమాన్యం, సాంకేతికతను వినియోగించుకొని, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి, రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలనీ తెలిపారు. ఇది మన అందరి ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిదనీ,రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని, పంటల బీమా చేయించి, నష్టాలను అధిగమించవచ్చని, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయని తెలిపారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు. మహిళలకు ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని, నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకుంటే నష్ట పరిహారం పొందే వెసులుబాటు ఉంటుందని చెప్పారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాజేష్ ఏ.ఈ.ఓ, అనిల్ కుమార్ ఏ.ఈ.ఓ,బాల దినకర్ ఎం.ఏ.ఓ, పంచాయతీ కార్యదర్శి కీర్తి, మహాలింగప్ప గ్రామ సర్పంచ్, మధుసూదను గ్రామ ఉప సర్పంచ్, నందీశ్వర్ హెడ్ కానిస్టేబుల్ , జయప్రకాశ్ కానిస్టేబుల్, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

- కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ ,ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):

మానూర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..

ప్రపంచ దేశాలు గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యులకు సైతం సమాన హక్కులు, గౌరవం లభిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యతోనే సమాజంలో గొప్ప మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, అది రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు

గురుకులాల్లో సదుపాయాలపై శ్రద్ధ తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

అచ్చంపేట,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా కొనసాగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మంగళవారం అచ్చంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాఠశాల ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, వంటశాలలు, నిల్వ గదులు, తరగతి గదులు, వసతి గృహాల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రత కీలకమని, ప్రతి విభాగంలో శుభ్రతను నిరంతరం పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా వంటశాలలో ఆహారం తయారీ సమయంలో నాణ్యత ప్రమాణాలు, శుభ్రతపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, సరైన డైట్ ప్లాన్‌ను అమలు చేయాలని, ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. నిల్వ గదుల్లో ధాన్యాలు, ఇతర ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయాలని, గడువు ముగిసిన పదార్థాలు వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారిస్తూ, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంక్షేమ వారోత్సవాల భాగంగా నేడు నిర్వహిస్తున్న క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను అడిగి తెలుసుకుని, మెరుగైన ఫలితాలు సాధించిన వారిని అభినందిస్తూ, ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, తహసీల్దార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనగణన సమర్థవంతంగా నిర్వహించాలి

- జనగణనలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదు,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు జనగణను సమర్థవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అచ్చంపేట మండల కేంద్రంలోని ఎం, ఎస్, ఎన్ హైస్కూలో జరుగుతున్న జనగణన శిక్షణ తరగతులను వివరాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., గతంలో కాగితంపై జనగణన వివరాల రాసేవారని, ప్రస్తుతం 2027 జనగణన కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్లో డిజిటల్ సర్వే జరుగుతుందని, ఇండ్లు, జనగణన జాగ్రత్తగా చేయాలన్నారు. డిజిటల్ సర్వే చేసేటప్పుడు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు యాప్లో పొరపాటున తప్పులు నమోదు చేసిన సరిచేసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయికి వెళ్లే ముందు తమకు అందజేసిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాప్ ఆధారంగా హద్దులను ముందస్తుగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. ప్రతి ప్రశ్నకు సమాధానం నమోదు చేసి సర్వేను పకడ్బందీగా చేయాలని తెలిపారు. శిక్షణ సందర్భంగా ఏవైనా అనుమానా ఉంటే క్లియర్ చేసుకోవాలని చెప్పారు.

ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, జిల్లా అభివృద్ధికి తోడ్పడే జనగణన పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపినారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, తాహసిల్దార్ సైదులు, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు

మన్ననూరు పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన సేవలు అందించాలి,
- ప్రజల ఆరోగ్య సంరక్షణకు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వేదికలు కావాలి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

అచ్చంపేట, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):

నియోజకవర్గం పరిధిలోని మన్ననూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా ఆసుపత్రి పనితీరు, వైద్య సేవల అందుబాటు, రోగులకు అందుతున్న సదుపాయాలపై సమగ్రంగా పరిశీలన జరిపారు. మొదటగా ఆసుపత్రిలో డాక్టర్, ఇతర వైద్య సిబ్బంది ప్రతిరోజూ విధులకు హాజరవుతున్నారా అనే విషయాన్ని తెలుసుకోవడానికి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన, విధి నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల నాణ్యతపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చారో, డాక్టర్ పరీక్షలు ఎలా చేస్తున్నారో, చికిత్స పట్ల సంతృప్తి ఉందో లేదో ప్రశ్నించి వివరాలు సేకరించారు.పి హెచ్ సి లో రోజువారీ అవుట్ పేషెంట్ల (ఓపీ) సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అలాగే రోగులకు

ఇచ్చే చికిత్స, మందుల వివరాలను కూడా సక్రమంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.తదుపరి ఆసుపత్రిలోని ల్యాబొరేటరీ, మెడికల్ స్టోర్, లేబర్ రూమ్ వంటి విభాగాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఔషధాల నిల్వ, పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు. లేబర్ రూమ్‌లో సదుపాయాలు ఎలా ఉన్నాయో పరిశీలించి, గత నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ........ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. అలాగే రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించి, వారికి సమయానుకూలంగా చికిత్స అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, వైద్యులు ఇతర అధికారులు, గ్రామ సర్పంచ్ ఇస్లావత్ మంజుల రాజారాం తదితరులు ఉన్నారు.

గ్రామ సర్పంచ్ పై పోలీసులకు ఫిర్యాదు

- మురుగు కాల్వ నిర్మాణం ప్రజలకు ఇబ్బంది మొరపెట్టుకున్న పట్టించుకోని గ్రామ సర్పంచ్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన పి. నర్సింలు

తాండూర్ వుదయం ఏప్రిల్ 22:-

తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామానికి పి నరసింహులు గ్రామ సర్పంచ్ చరణ్ స్వామి పై కరన్ కోట్ పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై వినోద్ రాథోడ్ తెలిపిన వివరాలు తొమ్మిదో వార్డులు మురుగు కాలువ నిర్మాణములు గొడవ ఏర్పడడంతో అదే గ్రామానికి చెందిన నర్సింలు గ్రామ సర్పంచ్ చరణ్ స్వామి పై ఫిర్యాదు చేశారు మురుగు కాల్వ నిర్మాణంలో మాకు ఇబ్బంది ఏర్పడుతుందని మురుగునీరు మా కాలనీలోనే నిలుస్తాయని ఇక్కడ కాకుండా మరి ఎక్కడైనా వేయించాలని వారు సర్పంచ్ ను కోరగా నేను ఇక్కడే మురుగు కాలువ చేపడతాను మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వినోద్ రాథోడ్ తెలిపారు ఇరు



వర్గాలను కూర్చోబెట్టి ఇద్దరి వాదనలు విని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు గ్రామ ప్రజల సౌకర్యార్థం కోసమే మురుగు కాలువ నిర్మాణం చేపడుతున్నామని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తీర్మానం మేరకు మురుగు కాల్వ నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ చరణ్ స్వామి తెలిపారు రాజకీయంగా నన్ను ఎదగకుండా చేయడానికి గ్రామ అభివృద్ధి చేయకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు.

ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం

రెండింట్లో లివర్ ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?

దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ సమస్య ఉన్నట్లు అంచనా. బయటకు సన్నగా కనిపించినప్పటికీ, అంతర్గతంగా అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోవడం దీనికి ప్రధాన కారణం. అధిక కార్బోహైడ్రేట్లు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి.. ఇవన్నీ లివర్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ పరిస్థితిలో సరైన ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమవుతాయి. లివర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారాల్లో ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం రెండూ శక్తివంతమైన పానీయాలు అని చెప్పవచ్చు. వీటి పోషక విలువలు, ప్రయోజనాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంలో రెండూ కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.ఉసిరి రసం..ఉసిరి రసం లివర్ చిన్నగా కనిపించే ఒక సూపర్ ఫుడ్ శరీరంలో కేవలం రెండు వారాల్లో మార్పులు తీసుకురాగలదా? అవును, అది చియా గింజల వల్ల సాధ్యమే. పోషక విలువలతో నిండిన ఈ గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలి లేకుండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా

వారాల పాటు ఈ గింజలను తినండి..

గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలి లేకుండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక గోధుమ గడ్డి రసాన్ని గ్రీన్ బ్లడ్ అని పిలుస్తారు. ఇందులో సుమారు 70 శాతం క్లోరోఫిల్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని ఆల్కలైన్ స్థితిలో ఉంచడంలో సహాయపడుతుంది. పరిశీలనల ప్రకారం, దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే లివర్ ఎంజైమ్‌ల స్థాయిలను సమతుల్యం చేయవచ్చు. ఇవి లివర్ ఇన్‌ఫ్లమేషన్ (వాపు)కు సూచికలు.గోధుమ గడ్డి రసం..ఉసిరి రసం వల్ల లిపిడ్ నియంత్రణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి లివర్ కణాల నష్టాన్ని తగ్గిస్తుంది. అందుబాటులో సులభంగా లభించటం వల్ల దీన్ని దీర్ఘకాలిక అలవాటుగా మార్చుకోవచ్చు. గోధుమ గడ్డి రసం కణ స్థాయిలో డిటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. క్లోరోఫిల్ అధికంగా ఉండటం వల్ల శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహకరిస్తుంది. అలాగే లివర్ ఎంజైమ్‌లను నియంత్రించి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ ను పెంచి ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. దీనిలోని బయో ఫ్లేవనాయిడ్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.ఏది ఉత్తమం..ఈ రెండింటిలో ఏది మంచిదంటే, ఉసిరి రసం ఫ్యాటీ లివర్ నియంత్రణలో ఎక్కువగా ప్రభావవంతమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా లివర్‌లో కొవ్వు తగ్గించడంలో ఇది కొంత మెరుగైన ఫలితాలు ఇస్తుంది. అయితే మరింత సమగ్ర ప్రయోజనం కోసం, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఉదయం ఖాళీ కడుపుతో 15 మి.లీ ఉసిరి రసం, 15 మి.లీ గోధుమ గడ్డి రసం కలిపి గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకునే ముందు, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. నియమిత ఆహారం, వ్యాయామం, సమతుల జీవనశైలి కలిపి లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

చక్కని ఆరోగ్యం

గ్లోకోమా లక్షణాలు ఇవే..

ముందుగా స్పందించకపోతే శాశ్వత అంధత్వం వచ్చే అవకాశం..



గ్లోకోమా ప్రపంచవ్యాప్తంగా శాశ్వత అంధత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా నిలుస్తోంది. ప్రపంచంలో 80 మిలియన్లకు పైగా ప్రజలను ఇది ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో గ్లోకోమా రోగులలో దాదాపు 90 శాతం మందికి ఇది ఉన్నట్లు కూడా తెలియకపోవడం ఆందోళనకర విషయంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దృష్టి లోపాలలో దాదాపు 80 శాతం వరకు సరైన సమయంలో గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. కానీ లక్షణాలు ఎక్కువగా కనిపించకపోవడం వల్ల చాలామంది తీవ్రమైన దృష్టి నష్టం జరిగిన తర్వాతే వైద్యులను సంప్రదిస్తున్నారు. గ్లోకోమా ఒకే ఒక్క వ్యాధి కాదు. ఇది కళ్లలోని ఆప్టిక్ నర్వ్‌ను (కంటి నుండి మెదడుకు సమాచారాన్ని పంపించే నాడి) ప్రభావితం చేసే వ్యాధుల సమూహం. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం లేదా నాడికి సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల ఈ నాడి క్రమంగా దెబ్బతింటుంది. వయస్సు పెరగడం ఒక ముఖ్యమైన ప్రమాద కారకం అయినప్పటికీ, శిశువులు, పిల్లలు, యువతలో కూడా ఈ వ్యాధి కనిపించే అవకాశం ఉంది. మసక దృష్టి..గ్లోకోమా ప్రారంభ దశలో కనిపించే ముఖ్య హెచ్చరికలలో ఒకటి మసక దృష్టి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల స్పష్టంగా కనిపించకుండా ఉండటం జరుగుతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా కళ్లద్దాలు మార్చుకున్నా మసక దృష్టి తగ్గకపోతే, వెంటనే కంటి నిపుణుడిని సంప్రదించడం అవసరం. ఇంకో ముఖ్య లక్షణం కాంతుల చుట్టూ వలయాలు కనిపించడం. ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్ల చుట్టూ హాలోస్ కనిపించడం గ్లోకోమాకు సంకేతంగా భావించాలి. ఇది కంటి ఒత్తిడిలో మార్పులను సూచిస్తుంది, డ్రైవింగ్ వంటి పనుల్లో ఇబ్బందులను కలిగిస్తుంది. తలనొప్పులు కూడా గ్లోకోమాతో సంబంధం ఉండే అవకాశాలు ఉంటాయి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల తరచుగా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి కొన్నిసార్లు స్వల్పంగా ఉండొచ్చు, కానీ కాలక్రమేణా తీవ్రంగా మారుతుంది. టన్నెల్ విజన్ మార్పు..తలనొప్పితో పాటు దృష్టి మార్పులు లేదా కంటి అసౌకర్యం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని రకాల గ్లోకోమాలో, ముఖ్యంగా యాంగిల్-క్లోజర్ గ్లోకోమాలో, కంటి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఇది గుచ్చినట్లుగా లేదా మంటగా అనిపిస్తుంది. ఇలాంటి తీవ్రమైన నొప్పి ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం అత్యవసరం. వ్యాధి ముందుకు సాగుతున్న కొద్దీ పక్కదృష్టి తగ్గిపోవడం కూడా గమనిస్తారు. దీనిని టన్నెల్ విజన్ అని పిలుస్తారు. దృష్టి పరిధి క్రమంగా కుచించుకుపోతూ చివరికి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.వైద్య పరీక్షలు చేయించుకోవాలి..40 సంవత్సరాల పైబడిన వారు, దయాబెటిస్ ఉన్నవారు, అధిక మైయోపియా ఉన్నవారు లేదా కుటుంబంలో గ్లోకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి ఒత్తిడి కొలత, ఆప్టిక్ నర్వ్ పరీక్షలు వంటి సమగ్ర పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. త్వరగా గుర్తించడం ద్వారా చూపును కాపాడుకోవడం సాధ్యమవుతుంది. భారతదేశంలో అంధత్వాన్ని తగ్గించడానికి సమగ్ర చర్యలు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం, కంటి వైద్య శిబిరాలు, మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ముఖ్యం. అలాగే కటారాక్ట్, గ్లోకోమా, దయాబెటిక్ రెటినోపతి వంటి వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. తక్కువ ఖర్చుతో చికిత్సలు, కళ్లద్దాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల కంటి ఆరోగ్యాన్ని రక్షించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

వేసవి తాపానికి నిమ్మ రసాలు

వేసవి తాపం నుంచి ఉపశమనం పొందాలంటే రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు తప్పనిసరిగా చేసుకోవాలి. అలాంటివాటిలో నిమ్మకాయ ఒకటి. ఇందులో సహజంగా ఉండే సి విటమిన్ శరీరాన్ని సంరక్షించడంలో మేలు చేస్తుంది. నిమ్మకాయతో చేసే వివిధ రకాల జ్యూసులు ఇలా తయారుచేసుకోవచ్చు.పెప్పర్ లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను చొప్పున ఉప్పు, మిరియాల పొడి, చాట్ మసాలా వేసి బాగా కలపాలి. ఇందులో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉండడమే కాకుండా వేసవి తాపం నుండి ఉపశమనం ఇస్తుంది.పుదీనా లెమన్ వాటర్ : ముందుగా పది నుంచి పన్నెండు పుదీనా ఆకులు, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూను ఉప్పు మిక్సీజార్‌లో వేసి రుబ్బుకోవాలి. లేదా దంచుకోవచ్చు. ఒక గ్లాసు మంచినీళ్లు తీసుకొని అందులో ఈ పేస్టు, రెండు టీస్పూన్ల నిమ్మరసం, పావు టీస్పూను జీలకర్ర పొడి కలిపాలి. రెండు ఐస్‌క్యూబ్స్ వేస్తే చల్లగా తాగేయొచ్చు.జీరా లెమన్ వాటర్ : ఒక గ్లాసు నీటిలో రెండు టీస్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పంచదార, పావు టీస్పూన్ చొప్పున ఉప్పు, జీలకర్ర పొడి వేసి బాగా కలపాలి. ఈ నీళ్లల్లో రెండు ఐస్‌క్యూబ్స్ వేసి తీసుకుంటే చల్లగా ఉంటుంది.

రోజూ 2 లేదా 3 కప్పుల కాఫీ తాగితే డిప్రెషన్ తగ్గుతుంది..

ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు.

ఇటీవల జరిగిన ఒక భారీ స్థాయి అధ్యయనం ప్రకారం, రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం ఆందోళన (ఆంక్షైటీ), డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. కి చెందిన పరిశోధకులు 4.61 లక్షలకుపైగా ఆరోగ్యవంతుల డేటాను విశ్లేషించారు. వీరిని సగటున 13.4 సంవత్సరాల పాటు పరిశీలించారు. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ఇందులో కాఫీ వినియోగం, మానసిక ఆరోగ్యానికి మధ్య జీ-ఆకార సంబంధం ఉందని తేలింది. అంటే మితమైన మోతాదులో కాఫీ తాగినవారికి అత్యధిక ప్రయోజనం కనిపించినట్లు స్పష్టమైంది.తగ్గిన ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం..రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగినవారిలో ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ తాగిన వారిలో కూడా రిస్క్ తక్కువగా ఉంది. అయితే మూడు కప్పుల కంటే ఎక్కువ తాగడం వల్ల ఇతర అదనపు ప్రయోజనం ఏమీ కనిపించలేదు. అలాగే డీకాఫ్ కాఫీ (కెఫీన్ లేకుండా) తీసుకున్నవారిలో ఈ రక్షణాత్మక ప్రభావం కనిపించలేదు. దీంతో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. పరిశోధకుల ప్రకారం కెఫీన్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంపై ప్రభావం, న్యూరోట్రాన్స్‌మిటర్లపై ప్రభావం వంటి అంశాలు మూడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది. భారంగా మారుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు..అయితే ఈ అధ్యయనం కారణ-ఫలిత సంబంధాన్ని పూర్తిగా నిరూపించలేదని కూడా వారు స్పష్టం చేశారు. మెదడు పనితీరును నేరుగా కొలవలేదు. గత దశాబ్దంలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెద్ద భారం అవుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి నివారణ చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.

అధికంగా చెమట పట్టడం

చెమట పట్టడం శరీరం సహజంగా ఉష్ణోగ్రతను నియంత్రించుకునే విధానం. చర్మంలో ఉన్న స్వేద గ్రంథులు చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఇవి శరీరం మొత్తం ఉన్నప్పటికీ నుదురు, చంకలు, అరచేతులు, పాదాలు వంటి భాగాల్లో ఎక్కువగా ఉంటాయి. చెమటలో నీరు మాత్రమే కాకుండా ఉప్పు కూడా ఉంటుంది. చెమట ఆవిరైపోతే చర్మం చల్లబడుతుంది, దీంతో శరీర ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉంటుంది. అయితే చెమట కేవలం చల్లబరచడం మాత్రమే కాదు, అది ఆరోగ్యం గురించి కూడా ముఖ్యమైన సంకేతాలు ఇస్తుంది. చెమటను ఒక సైలెంట్ బయోమార్కర్ గా పరిగణిస్తారు. హార్మోన్ అసమతుల్యతల నుంచి మెటబాలిక్, న్యూరాలజికల్ సమస్యల వరకు అనేక గోప్యమైన ఆరోగ్య సమస్యలను ఇది తెలియజేస్తుంది. మొత్తం శరీరానికి చెమట పడితే..మొత్తం శరీరానికి అధికంగా చెమట పట్టడం (హైపర్‌హైడ్రోసిస్) ఒక హెచ్చరిక సంకేతంగా భావించాలి. చల్లని గదిలో లేదా విశ్రాంతి సమయంలో కూడా చెమట ఎక్కువగా పడితే, అది హైపర్‌థైరాయిడిజం, డయాబెటిస్, ఇన్ఫెక్షన్లు, మెనోపాజ్ లేదా లింఫోమా వంటి వ్యాధుల సూచన అయ్యే చాన్స్ ఉంటుంది. ఇలాంటి చెమట రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తే వైద్యుడిని సంప్రదించడం అవసరం. చేతులు, పాదాలు లేదా ముఖం వంటి నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే చెమట రావడం ఫోకల్ హైపర్‌హైడ్రోసిస్ గా పిలుస్తారు. ఇది సాధారణంగా ప్రమాదకరం కాకపోయినా, మానసిక ఒత్తిడి, ఆందోళనతో సంబంధం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరిలో హార్మోన్ మార్పులు లేదా కొన్ని మందులు తీసుకోవడం వల్ల కూడా ఇది పెరుగుతుంది. రాత్రిపూట చెమటలు (నైట్ స్వెట్స్) ఒక ముఖ్యమైన సంకేతం. చల్లని వాతావరణంలో కూడా చెమటతో మెళకువ రావడం ట్యూబర్‌క్యులోసిస్ వంటి ఇన్ఫెక్షన్లు, థైరాయిడ్ సమస్యలు, మెనోపాజ్, లింఫోమా వంటి వ్యాధులను సూచించే అవకాశాలు ఉంటాయి. ఇది బరువు తగ్గడం, అలసట, జ్వరం వంటి లక్షణాలతో ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు.తక్కువ చెమట పడితే..కొంతమందికి చెమట తక్కువగా పడుతుంది (అన్హైడ్రోసిస్). ఇది నరాల దెబ్బతినడం, చర్మ వ్యాధులు లేదా జన్యుపరమైన సమస్యల వల్ల అయ్యే అవకాశాలు ఉంటాయి. చెమట తక్కువగా పడితే శరీరం చల్లబడలేక హీట్ ఎగ్జాస్షన్, హీట్ స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. చెమట చాలా ఉప్పుగా ఉండటం లేదా చర్మంపై తెల్లటి మచ్చలు ఏర్పడటం అధిక ఎలక్ట్రోలైట్ నష్టాన్ని సూచిస్తుంది. ఎక్కువ సేపు చెమట పట్టే వారు సోడియం లోపం (హైపోనాట్రేమియా) ప్రమాదంలో ఉంటారు. చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం (పాల్పిటేషన్స్), ముఖం ఎర్రబడటం వంటి లక్షణాలు హార్మోన్ లేదా రక్తనాళ సమస్యలను సూచిస్తాయి. ఫియోక్రోమోసైటోమా వంటి అరుదైన ట్యూమర్లు లేదా హైపర్‌థైరాయిడిజం ఈ లక్షణాలకు కారణం అవుతాయి. ఇవి సాధారణంగా అధిక రక్తపోటు, తలనొప్పి, బరువు తగ్గడం వంటి లక్షణాలతో కూడి ఉంటాయి. చెమట వాసనలో మార్పులు కూడా అనారోగ్య సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అసాధారణమైన, గట్టిగా ఉండే వాసన మెటబాలిక్ లేదా హార్మోనల్ మార్పులను సూచిస్తుంది. డయాబెటిస్ లేదా కిడ్నీ వ్యాధుల్లో లోహం లేదా అమోనియా వాసనలా అనిపిస్తుంది. కొన్ని మందులు లేదా ఇన్ఫెక్షన్లు కూడా చెమట వాసనను మారుస్తాయి. చెమటను నిర్లక్ష్యం చేయకుండా, దాని విధానంలో మార్పులను గమనించడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

వీటి విషయంలో ఈ అపోహలు వద్దంటున్నారు!

కొవ్వులు బరువు పెరిగేలా చేస్తాయా? ఇలా చాలామందిలో నెలకొన్న సందేహాలపై నిపుణులేమంటున్నారో తెలుసుకుందాం రండి..

మామిడి పండు తింటే మొటిమలొస్తాయి..

మామిడి పండ్లు వేడి చేస్తాయని, వాటిని తినడం వల్ల శరీరంలో వేడి పెరిగి.. ఫలితంగా మొటిమలొస్తాయని చాలామంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదంటున్నారు నిపుణులు. ఇంకా చెప్పాలంటే వీటిలో పుష్కలంగా ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు.. వంటివన్నీ చర్మ ఆరోగ్యానికి మరింతగా దోహదం చేస్తాయంటున్నారు. అయితే ఇప్పటికే మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలతో బాధపడే వారు వీటిని మరీ ఎక్కువగా తీసుకోకుండా మితంగా తినడం ఉత్తమం అని చెబుతున్నారు. మామిడి పండ్లలో క్యాలరీలు, చక్కెరలు అధిక మొత్తంలో ఉండే మాట వాస్తవమే.. అలాగని దాని అర్థం బరువు పెరుగుతామని పొటాషియం, కాపర్, బయోయాక్టివ్ సమ్మేళనాలు.. వంటివన్నీ శరీరానికి తగిన మోతాదులో వీటి నుంచే అందుతాయట! కాబట్టి వీటిని పక్కన పెట్టి మామిడి పండ్లు తినాలన్న కోరికను చంపుకోకుండా.. మితంగా ఈ పండ్ల రుచిని ఆస్వాదించమంటున్నారు. చాలామందికి ఉండే సందేహం ఇది. అయితే ఇందులోని పోషకాలు సాధారణ వ్యక్తులకు ఎంత అవసరమో.. గర్భిణులకూ అంతే అవసరం! అయితే ఇప్పటికే అధిక బరువు, జెస్టేషనల్ డయా బీటీస్‌తో బాధపడే గర్భిణులు వీటిని అమితంగా కాకుండా మితంగా.. అది కూడా పగటి పూట.. వ్యక్తిగత వైద్యుల సలహా మేరకు తీసుకోవడం మంచిది అంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడం, దాన్ని శక్తిగా మార్చడంలో జీర్ణ వ్యవస్థ ఎంత బిజీగా ఉంటే శరీరంలో అంత వేడి జనిస్తుందంటున్నారు నిపుణులు. అంటే వేళాపాళా లేకుండా ఎప్పుడూ ఏదో ఒకటి నమలడం, అమితంగా ఆహారం తీసుకోకూడదని దీన్ని బట్టి అర్థమవుతుంది. అంతేతప్ప మామిడి పండ్లు తినడానికి, శారీరక వేడికి సంబంధమే లేదంటున్నారు. అయితే వీటిని ఎక్కువగా తీసుకోకుండా ఉండడం ఉత్తమం అంటున్నారు. ఇంకా ఈ విషయంలో సందేహంగా ఉంటే.. మామిడి పండ్లను కాసేపు చల్లటి నీటిలో నానబెట్టి.. ఆపై తీసుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు. మామిడి పండ్లను పూర్తిగా పండిన తర్వాతే ఫ్రిజ్‌లో పెట్టమంటున్నారు నిపుణులు. అప్పుడే అవి మరింత రుచిగా ఉంటాయంటున్నారు. అలాగే ఈ పండ్లకు ఎంత గాలి తగిలితే అవి అంత తాజాగా, రుచిగా ఉంటాయట! కాబట్టి వీటిని ప్లాస్టిక్ కవర్లు, బ్యాగుల్లో అస్సలు నిల్వ చేయకూడదని, తద్వారా అవి త్వరగా పాడైపోతాయని చెబుతున్నారు.

బ్యాంక్‌లకు లాభాల పంట..

న్యూఢిల్లీ: ప్రయివేటు రంగంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్‌లు మెరుగైన ఆర్థిక ఫలితాలను ప్రకటించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2025-26 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో మొండి బాకీలకు కేటాయింపులు తగ్గించుకోవడం ద్వారా అధిక లాభాలను నమోదు చేశాయి. దిగ్గజ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గడిచిన క్యూ4లో 9 శాతం వృద్ధితో రూ.19,221 కోట్ల నికర లాభాలు సాధించింది. నికర వడ్డీ ఆదాయం రూ.33,082 కోట్లుగా నమోదయ్యింది. మొండి బాకీల కోసం చేసే కేటాయింపులు 18 శాతం తగ్గడం మెరుగైన ఫలితాలకు దోహదం చేశాయి. ఈ సందర్భంగా ఇన్వెస్టర్లకు ప్రతి షేర్‌పై రూ.13 తుది డివిడెండ్ ను సిఫార్సు చేయగా ఈ ఏడాదికి మొత్తం డివిడెండ్ రూ.15.50కి చేరింది.

ిఫండ్‌లు ప్రారంభించిన ట్రంప్ సర్కార్

మెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు ంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యం సుంకాల తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. మెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ ్‌మ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం యం 8 గంటల నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు

ియమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది పెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది.గతేడాది ట్రంప్ ధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి సిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల ం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ ుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ?16,500కే మాతా వైష్ణోదేవి, మథుర, హరిద్వార్, రిషికేశ్ సందర్శనఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరిం చిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడా నికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. క్లెయిమ్ ఆమోదం పొందిన తర్వాత సుమారు 60 నుంచి 90 రోజుల్లో డబ్బు తిరిగి రానుంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణ యించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను విని యోగదారులకు పంచాల్సిన అవసరం లేదు. అయితే, ఫెడ్ఎక్స్ వంటి కొన్ని సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు ఈ ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని వెల్లడించడం గమనార్హం.

యుద్ధ - వాణిజ్య చర్చల పైనే దృష్టి

కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఫలితాలూ కీలకం

ఇరాన్‌తో సంప్రదింపులకు తమ ప్రతినిధులు సోమ వారం పాకిస్థాన్‌లో ఉంటారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. వాణిజ్య ఒప్పందం కోసం 3 రోజుల చర్చలకు అదేరోజున భారత ప్రతినిధులు అమెరికాలో ఉంటారు. ఈ రెండు సమావేశాల నుంచి వెలువడే సంకేతాలు భారత ఈక్విటీ మార్కెట్ల కు దారిచూపుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్-అమెరికాల మధ్య తాత్కాలిక కాల్పుల విర మణ ఒప్పందం 22న ముగియనుంది. దేశీయంగా చూస్తే కార్పొరేట్ సంస్థల మార్చి త్రైమాసిక ఫలితా లనూ మదుపర్లు గమనిస్తారు. ముడి చమురు ధరలు, విదేశీ మదుపర్ల ధోరణీ కీలకమే. నిఫ్టీ-50 సూచీకి 24,000-23,800 పాయింట్ల వద్ద మద్దతు లభించొచ్చు. నిరోధం 24,700-24,800 పాయిం ట్ల వద్ద ఎదురు కావొచ్చని అంచనా. 23,800 కింద కు వస్తే మాత్రం 23,550-23,500 దిశగా సూచీ డీలాపడొచ్చన్నది సాంకేతిక నిపుణుల అంచనా. శనివారం వెలువడిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐ సీఐ బ్యాంక్ ఫలితాల ప్రభావమూ ఉండొచ్చు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..వాహన షేర్లు రాణించొచ్చు. ముడిచమురు ధర అంతర్జాతీ యంగా తగ్గడం కలిసి రావచ్చు. ప్రయాణికుల వాహన తయారీ సంస్థల కంటే ద్విచక్ర, వాణిజ్య వాహన కంపెనీలపై విశ్లేషకులు అధిక విశ్వాసంతో ఉన్నారు.స్వల్పకాలంలో ఐటీ కంపెనీల షేర్లపై విశ్లేష కులు సానుకూలంగానే ఉన్నారు. కంపెనీల భవిష్యత్తు ఆదాయ అంచనాల ప్రభావం కొంత ఉండొచ్చు. హెచ్‌సీఎల్ టెక్, టాటా ఎలెక్సీ (మంగళ



వారం), టెక్ మహీంద్రా (బుధ), ఇన్ఫోసిస్ (గురు) ఫలితాల సందర్భంగా యాజమాన్య వ్యాఖ్యలను గమనించాలి. ఆరు వారాల నష్టాల అనంతరం ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీల షేర్లు వరుసగా మూడో వారమూ లాభాలు కొనసాగించొచ్చు. ఈ రంగ సూచీ రాబోయే వారా ల్లో 50,600-51,000 పాయింట్ల స్థాయిని పరీక్షిం చొచ్చు. టెలికాం షేర్లు స్వల్పకాలంలో సానుకూలం గా ఉండొచ్చు.. టారిఫ్‌పెంపు, ప్రీమియమైజేషన్ కార ణంగా సగటున ఒక్కో వినియోగదారుపై సగటు ఆదాయం రాణిస్తుండడం ఇందుకు నేపథ్యం. వచ్చే 4-5 ఏళ్ల పాటు ఏటా ఆర్పు 10% పెరగొచ్చనేది అంచనా. చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్లు పెరగొచ్చు. ఇటీవల ముడిచమురు ధరలు తగ్గుతుం డడం వల్ల, ఈ కంపెనీలపై ఒత్తిడి తగ్గనుంది. చెన్నై పెట్రోలియం కార్ప్ శుక్రవారం ఫలితాలను వెల్లడించ నుంది.హర్మూజ్ జల సంధిలో రవాణా ప్రారంభ మైతే, యంత్రపరికరాల కంపెనీల అధిక వ్యయాలు తగ్గే అవకాశం ఉంది. మార్చి త్రైమాసిక ఫలితాల నుంచీ ఈ రంగ షేర్లు సంకేతాలు అందుకోవచ్చు. సిమెంటు షేర్లు రాణించొచ్చు. ఏప్రిల్-జూన్‌లో గిరాకీ స్థిరంగా ఉంటుందన్న అంచనాలు ఇందుకు నేపథ్యం. అయితే 2026-27 మొత్తం మీద కంపెనీల నిర్వహణ మార్జిన్లు 150-200 బేసిస్ పాయింట్లు తగ్గొచ్చన్న అంచనాలున్నాయి. ఇంధన ధరలు పెరగడం దీనికి కారణం.లోహ కంపెనీల షేర్లు, ముఖ్యంగా గనుల కార్యకలాపాల్లో ఉన్న సంస్థలు సానుకూలంగా కదలాడొచ్చు. హర్మూజ్ పరిణామాలను సమీక్షించాల్సి ఉంది. సమీప కాలంలో ఈ రంగ సూచీ 13,500-14,000ను పరీక్షించొచ్చని అంచనా.ఔషధ కంపెనీల షేర్లు ఒక శ్రేణిలో చలించొచ్చు. త్రైమాసిక ఫలితాలు స్తబ్దుగా వెలువడవచ్చన్న అంచనాలున్నాయి. పశ్చిమాసి యాలో ఉద్రిక్తతలు పెరిగి రక్షణాత్మక రంగమైన ఫార్మాపై మదుపర్ల దృష్టి పడొచ్చుహెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ ఫలితాల ఆధారంగా నిఫ్టీ బ్యాంక్ కదలాడొచ్చు.

వినియోగదారులక ఎయిర్‌టెల్ షాక్..

ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టె వినియోగదారులకు షాకిచ్చింది. 8 రోజుల వ్యాలిడిటీ కలిగిన పాపులర్

ప్రీపెయిడ్ ప్లాన్ ధరను పెంచేసింది రూ.859 ప్రీపెయిడ్ ప్లాన్ ధరను రూ.899కు పెంచింది. వినియోగ రులకు ఎటువంటి ముందస్తు సమా చారం లేకుండా ఈ ధరలను సవరి ంచింది. దీంతో ఈ ప్లాన్‌ను రెగ్యులర్ రీఛార్జి చేసుకునే వినియోగదారుల రూ.40 అదనపు భారం పడనుంది సవరించిన ప్లాన్‌లో ఎటువంటి అ పు ప్రయోజనాలు కల్పించకపోవడ గమనార్హం. 84 రోజుల వ్యాలిడిటీ కలిగిన రూ.899 ప్లాన్ కింద రోజు 1.5 జీబీ హైస్పీడ్ డేటా, అపరిమిత కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లు, ఎయిర్ టెల్ ఫ్రీ హలోట్యూన్ బెనిఫిట్స్‌ను అందిస్తోంది. అదే సమయంలో ప్రత్యర్థి కంపెనీ అయిన రిలయన్స్ జియో రూ.899కే 2జీబీ డేటా, 84 రోజుల వ్యాలిడిటీ ప్లాన్‌ను అందిస్తో ది. దీనికితోడు 20జీబీ అదనంగా ఇస్తోంది. మరోవైపు రోజుకు 1.5 జీ డేటాతో 77 రోజుల వ్యాలిడిటీ కలి రూ.799 ప్లాన్‌ను కూడా ఎయిర్‌టె తొలగించింది. అయితే, ఇందుకుగ కారణాలను మాత్రం ఎయిర్‌టెల్ వె డించలేదు. టెలికాం ఆపరేటర్ల వృ ని సూచించే యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం పెంచడమే లక్ష్యం గా ఈ ధరలు పెంచినట్లు తెలుస్తోం ఏడు రోజుల వేరియబుల్ రేట్ రివ రెపో వేలం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలో నుంచి రూ.2,00,031 కోట్ల నిధులను ఆర్‌బీఐ ఉపసంహ ించింది.

రూ.34,200 కోట్ల ఎల్‌పీజీ దిగుమతి తగ్గించొచ్చు

గ్గు గ్యాసిఫికేషన్ ద్వారా ఉత్పత్తి స్తున్న డైమిథైల్ ఈథర్ (డీఎంఈ) వంటగ్యాస్ (ఎల్‌పీజీ)లో 20% పడం ద్వారా.. ఏటా దాదాపు 6.3 లియన్ టన్నుల ఎల్‌పీజీ దిగుమతు

ు తగ్గించొచ్చని తాజా నివేదిక టి వెల్లడించింది. దీని వల్ల ఏటా 04 బిలియన్ డాలర్ల (దాదాపు .34,200 కోట్లు) విదేశీ మారకపు ్యం ఆదా అవుతుందని అంచనా ంది. పశ్చిమాసియాలో యుద్ధం ణంగా మన దేశానికి ఎల్‌పీజీ సర ాల్లో ఇబ్బందులు ఎదురవుతున్న థ్యంలో, ఈ నివేదిక ప్రాధాన్యత సంతరించుకుంది. 'కోల్ గ్యాసిఫికే షన్ ఫర్ ఎనర్జీ అండ్ కెమికల్ సెక్యూ రిటీ' పేరిటఈవై-పార్థెనాన్, న్యూఎరా క్లీన్‌టెక్ సొల్యూషన్ ఈ నివేదికను వెలువరించాయి. బొగ్గుగ్యాసిఫికేషన్, సహజవాయువు నుంచి హైడ్రోజన్ ను విడదీసే, బయోమాస్ గ్యాసిఫికేషన్ ప్రక్రియల్లో స్వచ్ఛఇంధనమైన డీఎంఈ ని ఉత్పత్తి చేస్తారు. దిగుమతి చేసుకునే ఎల్‌పీజీకి ఇది ప్రత్యామ్నాయంగా పని చేస్తుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఇప్పటికే ఎల్‌పీ జీలో 20% వర కు డీఎంఈ కలపడా నికి అనుమతి ఇస్తూ ప్రమాణాలను నోటిఫై చేసింది. సంప్రదాయ హైడ్రో కార్బన్ ఇంధనాలతో పోలిస్తే డీఎంఈ మండటం వల్ల వెలువడే ఉద్గారాలు చాలా తక్కువగా ఉంటాయి.

హైదరాబాద్‌లో యమహా 'మెగా మైలేజ్ ఛాలెంజ్'

హైదరాబాద్‌లో 'మెగా మైలేజ్ ఛాలెంజ్'ను నిర్వహిం చింది. స్మార్ట్ మోటార్ జనరేటర్ వ్యవస్థతో కూడిన హైబ్రిడ్ టెక్నాలజీ అందించే ఆకట్టుకునే ఇంధన సామర్థ్యం మరియు దాని ప్రయోజనాలపై వినియోగ దారుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అగ్రశ్రేణి యమహా బ్లూ స్క్వేర్ డీలర్షిప్ ల సహకారంతో నిర్వహించిన ఈ ఛాలెంజ్‌లో, యమహా కస్టమర్లు మరియు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొంటారని కంపెనీ వెల్లడించింది. స్మార్ట్ మోటార్ జనరేటర్ మరియు స్టాప్ స్టార్ట్ సిస్టమ్ ఇంధన సామర్థ్యాన్ని గరిష్ఠం చేయడంతో పాటు, ఉద్గా రాలను కూడా తగ్గిస్తాయి. ఈ వ్యవస్థలు నిశ్శబ్దమైన స్టార్ట్‌లను, ఉత్తేజకరమైన త్వరణం కోసం ఎలక్ట్రిక్-సహాయక టార్క్‌ను, మరియు నిశ్చలంగా ఉన్నప్పుడు ఇంజిన్ షట్‌డౌన్‌ను నిర్ధారిస్తూ, అంతిమంగా ఇంధనాన్ని ఆదా చేస్తాయి. ఈ హైబ్రిడ్ ఆవిష్కరణ, రైడర్‌లు ఖర్చు ఆదాతో మరియు తగ్గిన పర్యావరణ పాదముద్రతో సుదీర్ఘ ప్రయాణాలను ఆస్వాదించ

దానికి వీలు కల్పిస్తుంది. అందువల్ల, అధిక పనితీరు మరియు సామర్థ్యాన్ని కోరుకునే పర్యావరణ స్పృహ ఉన్న రైడర్‌లకు ఇది ఒక ఆదర్శవంతమైన ఎంపిక.ఈ ఛాలెంజ్‌ను ప్రారంభించేందుకు, యమహా మోటార్‌సైకిళ్లు మరియు స్కూటర్లకు ఇంధనం నింపి, హైదరాబాద్‌లోని నరేన్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలుదేరి తిరిగి అదే ప్రదేశానికి వచ్చేలా ఒక ప్రత్యేక మార్గంలో (మోటార్‌సైకిళ్లకు 65 కిలోమీటర్లు మరియు స్కూటర్లకు 35 కిలోమీటర్లు) పంపించారు. ఈ మార్గంలో నగర రోడ్లు, పట్టణ ట్రాఫిక్ మరియు విశాల మైన బహిరంగ ప్రదేశాలతో సహా వివిధ రకాల రైడింగ్ పరిస్థితులు ఉన్నాయి. ఇది పాల్గొనేవారికి బైక్ యొక్క సస్పెన్షన్, విన్యాస సామర్థ్యం, బ్రేకింగ్, యాక్సిలరేషన్ మరియు ప్రారంభ పికప్‌ను ప్రత్యక్షంగా అంచనా వేసే అవ కాశాన్ని కల్పించింది. రైడ్ పూర్తి చేసి వేదికకు తిరిగి వచ్చిన తర్వాత, బైక్‌లలో వాటి అసలు స్థాయికి ఇంధనం నింపి, మైలేజీని లెక్కించడానికి ఇంధన వినియోగాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, మెరుగైన మైలేజీని నిర్ధారించడానికి సమర్థవంతమైన రైడింగ్ పద్ధతులు మరియు నిర్వహణ పద్ధతులపై యమహా నిపుణులు తమ అంతర్దృష్టులను కూడా పంచుకున్నారు.

భారత్ సహా మరో దేశం నుంచి సిటిజన్‌షిప్ ఆఫర్: రషీద్ ఖాన్



భారత్‌తో పాటు తనకు మరో దేశం నుంచి పౌరసత్వం ఇస్తామని ఆఫర్లు వచ్చాయని ఆఫ్ఘనిస్తాన్ స్టార్ క్రికెటర్ రషీద్ ఖా వెల్లడించాడు. అయితే, తాను మాత్రం ఆఫ్ఘాన్ తరఫునే అంతర్జాతీయ క్రికెట్ ఆడతానని మరోసారి స్పష్టం చేశాడు. 202 ఐపీఎల్ సీజన్ సమయంలో ఓ ఉన్నతస్థాయి వ్యక్తి తనకు ఇలాంటి ప్రతిపాదన తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నాడు. ''నాక రెండు దేశాల నుంచి సిటిజన్‌షిప్ ఇస్తామని ఆఫర్లు వచ్చాయి. భారత్‌తోపాటు ఆస్ట్రేలియా నుంచి అందాయి. ఆ సమయంలో నేను ఒకటే చెప్పా. నా దేశం తరఫున క్రికెట్ ఆడకపోతే.. మరే ఇతర దేశం కోసం కూడా ఆడనని అన్నాను. భారత క్రికెట్ బోర్డుకు చెందిన ఉన్న తాధికారి ఒకరు ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నప్పుడు కలిశారు. నన్ను కలవాలని ఆయన అడిగారు. తర్వాత వెళ్లి కలిశా. మేమిద్దరం మాట్లాడుకోవడం మొదలుపెట్టాం. 'ఇప్పుడు ఆఫ్గాన్‌లో పరిస్థితులు బాగా లేవు. భారత్‌కు వచ్చి ఉండండి. మీకు అవసరమైన డాక్యుమెంట్లు ఇస్తాం.

తుది జట్టులో మార్పులు చేయాలి: అశ్విన్



ఐపీఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో గెలిచి తర్వాత వరుస రాజయాలు చవిచూస్తున్న ముంబయి ఇండియన్స్ ఇవాళ జరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఇప్పటివరకు ఐదు ్యాచ్‌లు ఆడి నాలుగింట ఓడిన ముంబయికి గుజరాత్‌పై ళ్లీ విజయాల బాట పట్టాలనే పట్టుదలతో ఉంది. ఈ థ్యంలో ముంబయి ఇండియన్స్‌కు మాజీ స్పిన్నర్ రవి ంద్రన్ అశ్విన్ పలు సూచనలు చేశాడు. గుజరాత్‌తో జరగ నున్న మ్యాచ్ కోసం హార్దిక్ సేన తుది జట్టులో మార్పులు చేయాలన్నాడు. స్పిన్నర్లు మిచెల్ శాంట్నర్, ఘజన్‌ఫర్‌లిద్దరినీ ఈ మ్యాచ్‌లో ఆడిం చాలన్నాడు. ''ముంబయి జట్టులో భారత స్పిన్నర్లు పెద్దగా లేరు. అందుకే విదేశీ స్పిన్నర్లు మిచెల్ శాంట్నర్, ఘజన్‌ఫర్‌లతో బరిలోకి దిగాలి. మయాంక్ రావత్ గత మ్యాచ్‌లో ఆడాడు. కానీ, ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. దీన్ని బట్టి ఆ కుర్రాడిపై కెప్టెన్‌కు నమ్మకలేదని అర్థమవు తోంది. బుమ్రాకు కొంత మద్దతు ఇచ్చేందుకు అశ్వని కుమార్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి'' అని అశ్విన్ సూచించాడు. గుజరాత్ టైటాన్స్ ప్లేయింగ్ ఎలెవన్‌లో కూడా మార్పులు చేయాల్సిన అవసరముందని యాష్ అభిప్రాయప డ్డాడు. గ్లెన్ ఫిలిప్స్‌ను తప్పించి జేసన్ హోల్డర్‌కు అవకాశమివ్వాలన్నాడు. ఒకవేళ టైటాన్స్ నల్లమట్టి పిచ్‌ను ఎంచుకుంటే రషీద్ ఖాన్‌కు తోడుగా రెండో స్పిన్నర్‌గా సాయి కిశోర్ లేదా మానవ్ సుతార్‌కు ఛాన్స్ ఇవ్వాలన్నాడు. ఈ ఇద్దరు ఎడమ చేతివాటం స్పిన్నర్లకు బ్యాట్‌తో రాణించే సత్తా ఉండటం జట్టుకు కలిసొస్తుందన్నాడు. ఈ సీజన్‌లో గుజరాత్ ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది.

అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తయారైంది ముంబయి ఇండియన్స్ పరిస్థితి. స్టార్లతో నిండిపోయిన ముంబయి ఐపీఎల్ 2026 సీజన్‌లో విజయాల కోసం ఆత్రుతగా ఎదురు చూడాల్సి వస్తోంది. ఇక కెప్టెన్ హార్దిక్ పాండ్య నాయకత్వ పటిమపైనా ఇప్పటికే విమర్శలు వస్తున్నాయి. జట్టును సరిగ్గా నడిపిం చడం లేదని.. కనీసం సీనియర్లకు గౌరవం ఇవ్వ డంలేదంటూ ఫ్యాన్స్ ఫైర్ అయిపోయారు. వెంటనే వైదొలగి రోహిత్ లేదా బుమ్రాకు కెప్టెన్సీ అప్పగించాలంటూ కామెంట్లు పెట్టారు. ఈ క్రమంలో ఇవాళ గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ ఇటు ముంబయికి ఎంత ముఖ్యమో.. అటు హార్దిక్‌కూ అంతే కీలకం. జస్‌ప్రీత్ బుమ్రా, బౌల్ట్, శార్దూల్ వంటి ఆటగాళ్లు వికెట్లు తీసేందుకు ఇబ్బంది పడుతున్నారు. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ బ్యాటింగ్‌లో ప్రభావం చూపించడం లేదు. ఇక రోహిత్ గాయం కారణంగా గత మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇవాళ గుజరాత్ తోనూ ఆడతాడో లేదో కూడా తెలియదు. ఇలాంటి సమయంలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ముందుండి జట్టును నడిపించాలి. కానీ, అతడూ తేలిపోయి నిరాశపరిచాడు. హార్దిక్ 4 మ్యాచుల్లో కేవలం 81 పరుగులే చేశాడు. అతడి

తీవ్ర ఒత్తిడిలో హార్దిక్ పాండ్య.. ఈ మ్యాచ్‌లో ఓడితే..

స్ట్రైక్‌రేట్ కూడా 158 మాత్రమే. ఇక బౌలింగ్‌లో అతడు తీసింది కేవలం రెండే వికెట్లు. 12 ఓవర్లు వేసిన పాండ్య 134 పరుగులు ఇచ్చాడు. అంటే బౌలింగ్‌లో ఇచ్చిన పరుగులను కూడా బ్యాటర్‌గా రాబట్టలేకపోవడం గమనార్హం. ఎవరైనా ఫీల్డర్ తన బౌలింగ్‌లో బంతిని వదిలితే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తుంటాడు హార్దిక్ పాండ్య. ఇది టీమ్‌ఇం డియా తరఫున ఆడుతు న్నప్పుడూ చూశాం. కానీ, తన దగ్గరకు ఆ పరిస్థితి వచ్చినప్పుడు మాత్రం భిన్నంగా ప్రవర్తి స్తుంటాడని అభిమానులు చెబుతుంటారు. వికెట్లు తీయలేకపోతోన్న బుమ్రా విషయంలోనూ కాస్త కఠినంగా వ్యవహరిం చడం ఫ్యాన్స్‌కు నచ్చడం లేదు. వరుసగా ఓటములు ఎదురైనప్పుడు సంయమనం పాటించడం కెప్టెన్‌కు ఉండాల్సిన లక్షణం. ఈ సీజన్‌లో ఏడు మ్యాచులు ఆడి కేవలం ఒక్క దాంట్లోనే గెలిచిన అజింక్య రహానే ఎప్పుడు కూడా తన సహచరుల విషయంలో అను చితంగా ప్రవర్తించిన దాఖలాలు లేవు. పాండ్య మాత్రం కాస్త లౌక్యం ప్రదర్శించాల్సిన అవసర ఉందనేది క్రికెట్ విశ్లేషకుల సూచన. ఇక ప్లేయర్‌గానూ మెరుగైన ఆటతీరు ప్రదర్శిం చకపోతే సారథ్య బాధ్యతల నుంచీ తప్పించే ప్రమాదం లేకపోలేదు. ప్రస్తుతం ముంబయి (2 పాయింట్లు) పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది.

డ్రెస్సింగ్ రూమ్‌లో చాలామంది ఏడ్చేశారు: వరుణ్ చక్రవర్తి

ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ జయాల్లో బోణీ కొట్టింది. వారు ఆడిన ఏడో మ్యాచ్‌లో వడంతో ఆ జట్టు సభ్యుల్లో భావోద్వేగం బయటకొ ంది. డ్రెస్సింగ్ రూమ్‌లో దాదాపు ప్రతిఒక్కరూ ళ్లు పెట్టుకున్నారని కేకేఆర్ బౌలర్ వరుణ్ చక్రవర్తి డించాడు. రాజస్థాన్ నిర్దేశించిన 156 పరు గుల ్య ఛేదనలో కోల్‌కతా నాలుగు వికెట్ల తేడాతో యం సాధించింది. మూడు వికె ట్లు తీసిన వరుణ్ వర్తి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఈ న్‌లో కేకేఆర్‌కిదే తొలి గెలుపు కావడం గమనార్హం. మ్యాచ్ లో విజయం సాధించడం చాలా ందంగా ఉంది. మరో కీలక విషయం.. మా స్సింగ్‌రూమ్‌లో ఎన్నో కన్నీళ్లను చూశా. మేం పదేళ్ల ్వాత 2024లో మూడోసారి ఛాంపియన్‌గా నిలిచాం. ీ, అప్పుడు కూడా ఇలాంటి దృశ్యాలను చూడలేదు. ంతా మా కోచింగ్ బృందానికి క్రెడిట్ దక్కుతుంది. ుట మాపై వస్తోన్న కామెంట్లు, విమర్శలను మావద్దకు ుకురాకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. చాలామంది ిలెస్‌గా మాపై నిందారోపణలు చేశారు. ఇలాంటప్పుడు

గాయాలతో ప్రారంభించాం. దాని ప్రభావం మా ప్రదర్శనపై పడింది. అభిషేక్ నాయర్ నేతృత్వంలోని కోచింగ్ బృందం నిరంతరం మమ్మల్ని ప్రోత్సహించింది. ఇప్పుడు విజయంతో మా అడుగు మొదలుపెట్టాం. తప్పకుండా మున్ముందూ ఇదే కొనసాగుతుందని భావిస్తున్నా'' అని వరుణ్ చక్రవర్తి వెల్లడించాడు. సీజన్ ప్రారంభానికి ముందే

ఓపెనింగ్ మార్పు చివరి క్షణంలో జరగలేదు: రిషభ్ పంత్

పంజాబ్ కింగ్స్ నిర్దేశించిన 255 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 200 పరుగు లకే పరిమితమైంది. ఓపెనింగ్‌లో మరో ప్రయోగం చేసిన లఖ్‌నవూకు పెద్దగా ప్రయోజనం ఒనగూరలేదు. దూకుడుగా ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టినా, దాన్ని కొనసాగిం చడంలో మాత్రం ఇబ్బందిపడిన లఖ్‌నవూ చివరికి ఓటమి పాలైంది. అయితే, ఈ పరాజయానికి ఏదో ఒక కారణం చెప్పడం కష్టమని కెప్టెన్ రిషభ్ పంత్ వెల్లడించాడు. అలాగే ఓపెనింగ్ జోడీ మార్పు పైనా స్పందించాడు. బౌలర్లు, బ్యాటర్లు రాణించినప్పటికీ.. ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశాడు. ఎడమ మోచేయి బాగానే ఉంది. అయితే, మళ్లీ మరో టాటూ వచ్చింది. కుడి చేతికి ఈ మ్యాచ్‌లో గాయమైంది. ఫర్వాలేదు అదేమంత పెద్దది కాదు. పంజాబ్ చేతిలో ఓటమికి ఇది కారణమని చెప్పడం చాలా కష్టం. మా బౌలర్లు చాలా కష్టపడ్డారు. అయితే కొన్నింట్లో మెరుగుకావాల్సిన అవసరమూ ఉంది. కొన్ని సానుకూలాం శాలు ఉన్నాయి. బ్యాటింగ్‌లోనూ మెరుపులు మెరిపించాం. భారీ లక్ష్యాన్ని ఛేదించడం సులువైన విషయం కాదు. ఆ ప్రయత్నం మాత్రం చేయగలిగాం'' అని పంత్ తెలిపాడు. ఆయుష్ బదోనిని ఈసారి ఓపెనర్‌గా పంపించాం. దీని

డెసిషన్ కాదు. అతడితో ఓపెనింగ్ చేయించాలని ముందే నిర్ణయించాం. టాప్ ఆర్డర్‌లో మరింత ఫ్రీడమ్ ఇవ్వాలనే ఉద్దేశమే అందుక్కారణం. ప్రత్యర్థి జట్టు మెరుగ్గా ఆడిన పుడు మనం ఎంత చేసినా ఫలితం సానుకూలంగా రాదు. పంజాబ్ కింగ్స్ అదే చేసి చూపించింది. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకుసాగేందుకు ప్రయత్నిస్తాం''

35 మందికి అవకాశం.. ఒకేసారి రెండు టీ20 టీమ్‌లు

టీమ్ ఇండియా లో చోటు కోస తీవ్ర పోటీ. ఇక ఐపీఎల్ వచ్చాక దేశవా క్రికెటర్లు తమ సత్తా ఏంటో చాటుకుంటున్నారు. ఇప్పుడున్న టాప్ ప్లేయర్లే కాకుండా.. మేం కూడా సిద్ధమని కుర్రాళ్లు ముందుకొ చ్చారు. మరి ఇలాంటి సమయంలో బీసీసీఐ మేనేజ్‌మెంట్ ముందున్న అతిపెద్ద సవా వారందరికీ అవకాశం కల్పించడం. అలా చేయాలంటే ఎవరిని పక్కనపెట్టాలో కూ అర్థంకాని పరిస్థితి. ఈ క్రమంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణ యం తీసుకున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకుముందు మాజీ క్రికెటర్లు కొందరు ఇదే సూచన చేయడం గమనా ర్హం. భారత జట్టులోకి రావడానికి ఉన్న డిమాండ్.. అందుబాటులో ఉన్న ప్లేయర్ల సంఖ్య ఆధారంగా కనీసం 30 నుంచి 35 మందితో బీసీసీఐ ఓ జాబితాను సిద్ధం చేయనుంది. ఒకేసారి రెండు జట్లు బరిలోకి దిగేలా ప్రణాళిక లను రచిస్తోంది. అంతర్జాతీయం

గా ఉన్న సిరీస్‌ల దృష్ట్యా దీనిని వర్కౌట్ చేసేందుకు కార్యాచరణను మొదలుపెట్ నట్లు తెలుస్తోంది. అందుకు ఆసియా గేమ్స్, వెస్టిండీస్ సిరీస్ వేదికయ్యే అవకాశ ఉంది. శ్రేయస్ అయ్యర్‌కు ఓ జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధమవుతోంది. రెండో జట్టుకు కెప్టెన్‌గా సూర్య లేదా మరెవరైనా ఉండొచ్చు. ఆసియా గేమ్స్, విండీస్‌తో సిరీస్ దాదాపు ఒకే సమయంలో రాబోతున్నాయి. అందుకే రెండు టీమ్‌లను బరిలోకి దింపేందుకు సిద్ధమవుతున్నాం. దానికోసం

వుదయం సినిమా

'CASTE' మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్

వరుణ్ సందేశ్, గగన్, సత్యం రాజేష్, రవి ప్రధాన పాత్రల్లో ఎకె జంపన్న రచన & దర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్న చిత్రం 'CASTE'.ఈ సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఈ చిత్రంలో నాగబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన పాత్రని రంగరాజన్ గా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్.ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు. ఈ చిత్రంలో కశికా కపూర్, దివి హీరోయిన్స్ గా నటిస్తున్నారు.తారాగణం: వరుణ్ సందేశ్, గగన్, సత్యం రాజేష్, రవి, కశికా కపూర్, దివి, నాగబాబు, పృథ్వి తదితరులు దర్శకత్వం: ఎకె జంపన్న
నిర్మాత: తోట లక్ష్మీ కోటేశ్వర రావు
బ్యానర్: గోల్డెన్ ప్రొడక్షన్స్
మ్యూజిక్: అనూప్ రూబెన్స్.

'ఎన్టీఆర్‌నీల్' ప్రపంచ వ్యాప్తంగా జూన్ 11,2027న గ్రాండ్ రిలీజ్

వుదయం సినిమా

ప్రపంచవ్యాప్తంగా భారీ క్రేజ్ ఉన్న మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, కెజియఫ్ సిరీస్, సలార్ లాంటి సెన్సేషనల్ హిట్స్ ఇచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో భారీ యాక్షన్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రాన్ని తాత్కాలికంగా ఎన్టీఆర్ నీల్ మూవీ అని పిలుస్తున్నారు. ఈ సినిమాపై ఇటు ఫ్యాన్స్, అటు ఇండస్ట్రీ వర్గాల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక ఎగ్జయిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఫస్ట్ గ్లింప్స్, సినిమా రిలీజ్ డేట్ గురించి వివరాలను తెలియజేశారు. 'ఎన్టీఆర్‌నీల్' ఫస్ట్ గ్లింప్స్‌ను మే 20, 2026న, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.ఎన్టీఆర్‌నీల్ సినిమా జూన్ 11, 2027న శుక్రవారం థియేటర్లలోకి రానుంది. దీంతో ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూడాల్సిన డేట్‌గా ఇది మారింది. ఈ డబుల్ సర్‌ప్రైజ్‌తో, మే 20న 'ఎన్టీఆర్‌నీల్' ప్రపంచాన్ని చూడాలని ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తి పెరిగింది. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఎన్టీఆర్ నీడలాంటి ఓ లుక్‌లో కనిపిస్తున్నారు.దీంతో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి.భువన్ గౌడ సినిమాటోగ్రఫీ బాధ్యతలను నిర్వహిస్తుంటే రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. చలపతి ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

నటీనటులు:
మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

సాంకేతిక వర్గం:
రచన, దర్శకత్వం: హరీశాంత్ నీల్
నిర్మాతలు: కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు
సంగీతం: రవి బస్రూర్
సినిమాటోగ్రఫీ: భువన్ గౌడ
ప్రొడక్షన్ డిజైన్: చలపతి

రామ్ చరణ్, బుచ్చి బాబు సానా 'పెద్ది' 6 రోజుల్లో పూర్తి కానున్న షూటింగ్

వుదయం సినిమా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ప్రమోషనల్ కంటెంట్ తో మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేస్తోంది.విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా సంచలనం సృష్టించాయి.రెండు గ్లింప్స్‌లలో రామ్ చరణ్ డిఫరెంట్ అవతార్స్ లో కనిపించి మెస్మరైజ్ చేశారు. ముఖ్యంగా రామ్ చరణ్ బర్త్ స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి అద్భుతమైన తారాగణం కీలక పాత్రలలో నటిస్తున్నారు.ఈ చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీని, ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని అందించగా, నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.
తారాగణం: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ
సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: బుచ్చి బాబు సన
సమర్పకులు: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్
బ్యానర్: వృద్ధి సినిమాస్
నిర్మాత: వెంకట సతీష్ కిలారు
సహ నిర్మాత: ఇషాన్ సక్సేనా
సంగీతం: ఏఆర్ రెహమాన్
DOP: ఆర్ రత్నవేలు
ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా
ఎడిటర్: నవీన్ నూలి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్

మే 1న 'రాక్షసపురం' చిత్రాన్ని విడుదల చేస్తాం

ప్రముఖ నిర్మాత కె.ఎస్. రామారావు

వుదయం సినిమా కన్నడ చిత్ర పరిశ్రమలో ఘనవిజయం సాధించిన 'రాక్షసపుర' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ క్రియేటివ్ కమర్షియల్స్ అధినేత కె.ఎస్. రామారావు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. డాక్టర్ రవి దర్శకత్వంలో రాజ్ బి శెట్టి హీరోగా రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగులో 'రాక్షసపురం' పేరుతో మే 1న విడుదల చేయబోతున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ''ఇది ఒక అద్భుతమైన మర్డర్ మిస్టరీ థ్రిల్లర్. కన్నడ వెర్షన్ చూసిన తర్వాత సినిమాలోని మేకింగ్, ప్రొడక్షన్ వాల్యూస్, సస్పెన్స్ ఎలిమెంట్స్ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అందుకే తెలుగు ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నా. సినిమాలో రాజ్ బి శెట్టి లీడ్ స్పెక్టర్ పాత్రలో అద్భుతంగా నటించారు.'' అని తెలిపారు.మే డే హాలిడే: కార్మికుల దినోత్సవం (మే 1) సెలవు కావడం వల్ల ప్రేక్షకులకు అందుబాటులో ఉంటుందని ఈ తేదీని ఎంచుకున్నట్లు కె.ఎస్. రామారావు తెలిపారు. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ కష్టకాలంలో ఉందని, ఐపీఎల్ ప్రభావం, ఓటీటీల పోటీ వల్ల థియేటర్లకు ప్రేక్షకులు రావడం తగ్గుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, 'రాక్షసపురం' లాంటి మంచి కంటెంట్ ఉన్న సినిమాలు ప్రేక్షకులను కచ్చితంగా థియేటర్లకు రప్పిస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మరో ప్రముఖ నిర్మాత తుమ్మల రామసత్యనారాయణ కూడా పాల్గొన్నారు.కేఎస్ రామారావు గారి టేస్ట్, అనుభవం ఈ సినిమా విజయానికి తోడ్పడుతుందని ఆయన ఆకాంక్షించారు.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'రాక్షసపురం' మే 1న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

'పరమపద సోపానం' విజయం సాధించాలని కోరుకుంటున్నాను

ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు

వుదయం సినిమా అర్జున్ అంబటి హీరోగా 'గణపర్తి శ్వేత' సమర్పణలో 'స్వయంభూ క్రియేషన్స్' బ్యానర్‌పై గణపర్తి నారాయణరావు నిర్మించిన చిత్రం 'పరమపద సోపానం'. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందిస్తూ నాగ శివ దర్శకత్వం వహించారు. తేలప్రోలు ప్రసన్న మరో నిర్మాత కాగా... అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 24న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ రిలీజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, వీర శంకర్, సముద్ర తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో.. ప్రముఖ దర్శకులు భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.."ప్రసన్న ఈ 'పరమపద సోపానం' చిత్రం గురించి నాకు చెప్పారు. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో జాయిన్ అవుతానని ప్రసన్న నా దగ్గరకు వచ్చాడు. ఓ మూవీకి కూడా పని చేశాడు. దర్శకుడిగా కంటే ప్రొడక్షన్ సైడ్ వెళ్తే, ప్రొడక్షన్ మేనేజర్‌గా వెళ్తే బాగుంటుందని సలహా ఇచ్చాను. ఇప్పుడు మంచి స్థాయిలోకి వచ్చాడు. ప్రముఖ దర్శకులు సముద్ర మాట్లాడుతూ .. 'అచ్చ తెలుగులో 'పరమపద సోపానం' అని టైటిల్ పెట్టారు. ప్రసన్నతో నాకెన్నో ఏళ్ల నుంచి బంధం ఉంది. నాగ శివ తీసిన ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. అర్జున్ లుక్స్, యాక్టింగ్ అద్భుతంగా ఉంటుంది. అర్జున్ పెద్ద హీరో అవుతాడు. జెన్నిఫర్‌కి తెలుగులో మంచి భవిష్యత్తు ఉండాలి. దేవ్ గారు మంచి సంగీతాన్ని అందించారు. ఈ సినిమా జనాలు ఆదరించి పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.నిర్మాత గణపర్తి నారాయణరావు మాట్లాడుతూ .. 'శివ మా అబ్బాయి. హైదరాబాద్‌కి వచ్చి సెటిల్ అయ్యాడు.సినిమానే జీవితంగా మార్చుకున్నాడు. మా సినిమాకి సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. డీఓపీ ఈశ్వర్ మాట్లాడుతూ .. ''పరమపద సోపానం' అద్భుతమైన థ్రిల్లర్. అర్జున్‌లో అందరూ ఓ కొత్త యాంగిల్ చూస్తారు. జెన్నిఫర్ చక్కగా నటించింది. మా మ్యూజిక్, విజువల్స్ కొత్తగా ఉంటాయి. ఇప్పటి వరకు సినిమా చూసిన వాళ్లంతా పాజిటివ్ రివ్యూ ఇచ్చారు. ఏప్రిల్ 24న మా చిత్రాన్ని అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

థాయ్‌లాండ్‌లో 'ఈఎన్ఈ రిపీట్'

వుదయం సినిమా

'ఈ నగరానికి ఏమైంది' భారీ విజయం సాధించింది, ముఖ్యంగా యువతలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. స్నేహం, సరదా కథనంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. కల్ట్ స్టేటస్ పొందిన ఈ సినిమా రీరిలీజ్ సమయంలో కూడా అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన అందుకుంది. ఈ సక్సెస్‌ని కొనసాగిస్తూ మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ 'ఈఎన్ఈ రిపీట్' ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోంది. విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను మళ్లీ కలిసి నటిస్తూ, మొదటి భాగంలో కనిపించిన కెమిస్ట్రీని తిరిగి తెరపైకి తీసుకురానున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహిస్తూ తన యూనిక్ క్విర్కీ స్టైల్‌ను కొనసాగిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, రూట్ నోడ్ సినిమా బ్యానర్‌పై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు.
"టీమ్ కన్యారాసి" గ్యాంగ్‌కు చెందిన ఆ నలుగురు అబ్బాయిలు, వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ ఫ్రేమ్ రెట్రో వైబ్, మోడరన్ బ్రో ట్రిప్ స్ఫూర్తితో అందంగా కనిపిస్తోంది.

మొదటి భాగంలో ఉన్న కేర్‌ఫ్రీ స్పిరిట్, ఫన్‌ను మళ్లీ తెరపైకి తీసుకురానున్నారు. ఒరిజినల్ టీమ్ తిరిగి కలవడంతో నాస్టాల్జియా కూడా యాడ్ అవుతోంది.
రవితేజ గిరిజాల ఎడిటింగ్, సౌమిత్రి ఎన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.
'ఈఎన్ఈ రిపీట్' గురించి మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.
తారాగణం: విశ్వక్ సేన్, శ్రీనాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను
సాంకేతిక సిబ్బంది:
రచన & దర్శకత్వం: తరుణ్ భాస్కర్
నిర్మాతలు: సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి
ప్రొడక్షన్ హౌస్‌లు: ఎస్ ఒరిజినల్స్ , రూట్ నోడ్ సినిమా
సంగీతం: వివేక్ సాగర్
DOP: AJ ఆరోన్
కోడైరెక్టర్: ఉపేంద్ర వర్మ
ఎడిటర్: రవితేజ గిరిజాల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సౌమిత్రి ఎన్
లైన్ ప్రొడ్యూసర్: శ్రీను ఈర్ల

"గేదెల రాజు" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

వుదయం సినిమా రఘుకుంచే టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం 'గేదెలరాజు'. కాకినాడ తాలుకా సినిమా ట్యాగ్‌లైన్. రఘుకుంచే తో పాటు రామచంద్రం పుణ్యమూర్తుల, వికాస్, టీనా శ్వావ్య, మౌనిక, రవి చిన్నిబిల్లి తదితరులు నటించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మోటూరి మానీస్ పతాకంపై రఘు కుంచె సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. మాణిక్ రవికుమార్ మోటూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ మధ్యే జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ చైతన్య మోటూరి.
"మాస్ లీనియర్ స్క్రీన్ ప్లేతో సాగే మర్డర్ మిస్టరీ స్టోరీ ఇది. వర్తమానంలో గతంలో జరిగినవి చూపిస్తూ మర్డర్ మిస్టరీ కథను ఆసక్తికరంగా తెరకెక్కించాను. ఇందులో రెండు బ్యూటిఫుల్ లవ్ స్టోరీస్ కూడా చూపిస్తున్నాం. మొత్తం ఐదు కథలు గేదెలరాజు చుట్టూ జరుగుతుంటాయి. చూస్తే ఒకటే నిజం, చూడకపోతే వంద అనుమానాలు అనే క్యాప్షన్ కూడా మా మూవీకి పర్ఫెక్ట్‌గా పెట్టాం. మా సినిమా చూసిన ఎవరూ కూడా కథలోని ట్విస్ట్‌ను కనిపెట్టలేకపోయారు. మేము ఎక్కడా సినిమాటిక్ లిబర్టీ తీసుకోకుండా పూర్తిగా నేచురల్ గా వెళ్లాం. ప్రతి పాత్ర మీరు ఎక్కడో చూసినట్లు, విన్నట్లు ఉంటుంది. గేదెలరాజు వేసుకుని డ్రెస్సులు కూడా సెకండ్ హ్యాండ్ మార్కెట్ లో కొన్నవే. ఇంత నేచురల్ గా తెరకెక్కించాం కాబట్టే సినిమా ఆడియెన్స్‌కు నచ్చుతుందనే నమ్మకం పెట్టుకున్నాం.

"సూర్య బి పాజిటివ్" చిత్ర టీజర్ లాంచ్

వుదయం సినిమా కాళీ క్రాఫ్ట్స్, నిర్మలం డ్రామాస్ బ్యానర్స్ పై సుబ్బా మాధవరపు రచనా దర్శకత్వంలో అరుణ్ కుమార్ పర్వతనేని డిఓపిగా గ్యాని సంగీతాన్ని అందించిన చిత్రం సూర్య బి పాజిటివ్. చరణ్ పీసర్ల హీరోగా, యానీ డయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్స్ గా రోహిత్ సత్యన్, సుజాత దీక్షిత్, చంద్ర గౌతమ్, సత్య, సురభి లలిత, గీతన్ సాయి తేజ తదితరులు కీలకపాత్రను పోషించిన ఈ చిత్రానికి మురళీకృష్ణ మన్యం ఎడిటర్ గా పని చేయగా రాంబాబు గోసాల లిరిక్స్ అందించారు. లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ... "దర్శకులు ఎప్పటికప్పుడు టచ్ లో ఉంటూ నాకు ఇన్పుట్స్ ఇవ్వడంతో పాటలు చాలా బాగా వచ్చాయి. పాటలు త్వరలో రాబోతున్నాయి, సినిమాను కూడా మంచి హిట్ చేస్తారని కోరుకుంటున్నాను" అన్నారు. హీరో అవ్వడం అంత సులువు కాదు, ప్రేక్షకులు వారిని హీరోల చూసుకోవాలి. వారికి ఉన్న కష్టాలు మర్చిపోయి సినిమాలో హీరో గెలిచినప్పుడు తామే గెలిచినట్లు ఫీల్ అవ్వాలి. తెరపై చరణ్ గెలుపును చూసి ప్రేక్షకులు గెలిచినట్లు ఫీల్ అవ్వాలని కోరుకుంటున్నాను. . అమెరికా నుండి వచ్చి ఆరు నెలల్లో సినిమా పూర్తి చేసుకుని వెళ్లారు అంటే నేను నమ్మలేకపోతున్నాను. రోహిత్ సత్య గారి పాత్ర చాలా బాగా అనిపించింది. సినిమా ప్రేక్షకుల ముందుకు వెళ్లేందుకు సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి థాంక్స్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు :
చరణ్ పీసర్ల, యానీ డయానా, దివ్య విశ్వకర్మ, రోహిత్ సత్యన్, సుజాత దీక్షిత్, చంద్ర గౌతమ్, సత్య, సురభి లలిత, గీతన్ సాయి తేజ తదితరులు.

సాంకేతిక బృందం :
రచన, దర్శకత్వం : సుబ్బా మాధవరపు
స్క్రీన్ ప్లే, డైలాగ్స్ : బ్రిజేష్ తంగి, చరణ్ పీసర్ల
డిఓపి : అరుణ్ కుమార్ పర్వతనేని
ఎడిటర్ : మురళీకృష్ణ మన్యం
మ్యూజిక్ డైరెక్టర్ : గ్యాని
లిరిసిస్ట్ : రాంబాబు గోసాల
టీజర్ ఎడిటర్ : రిషికేశ్వర్ యోగి
లైన్ ప్రొడ్యూసర్ : ఎం సందీప్ వర్మ

మే 1న 'ఓ తండ్రి కథ' మూవీ

వుదయం సినిమా తండ్రి అంటే నిస్వార్థ ప్రేమకు ప్రతిరూపం... కుటుంబానికి అచంచలమైన ఆధారం... పిల్లల భవిష్యత్తు కోసం తన భావాలను దాచుకుని అహర్నిశలు శ్రమించే త్యాగమూర్తి. అలాంటి తండ్రి గొప్పతనాన్ని హృదయాన్ని తాకేలా ఆవిష్కరించిన భావోద్వేగ చిత్రం 'ఓ తండ్రి కథ'. కుటుంబ విలువలు,**దర్శకుడు** "తండ్రి విలువను చూపించే ఇలాంటి సినిమాలు తీయడం నిజంగా సాహసం. ఈ సినిమాలో అశోక్ రెడ్డి గారు తండ్రి పాత్రలో జీవించారు.

నిర్మాత అశోక్ రెడ్డి లెంకల మాట్లాడుతూ...
"ఈ సినిమాను ఎంతో మనసుపెట్టి రూపొందించాం. తండ్రి కష్టం, త్యాగం, బాధ్యతలను ప్రతిబింబించే ఈ కథ యువతకు కూడా దగ్గరవుతుంది.
ప్రధాన నటీనటులు: అశోక్ రెడ్డి లెంకల,విజయలక్ష్మీ , వైఎస్‌కె, నిహారిక చౌదరి, వరేణ్య అగ్రా
బ్యానర్: LV క్రియేషన్స్ ఎంటర్టైన్మెంట్
నిర్మాత: అశోక్ రెడ్డి లెంకల
దర్శకుడు: నంది వెంకట్ రెడ్డి
సంగీతం: డ్రమ్స్ రాము
ఎడిటర్ : శ్రీశైలం

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.